



మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162


GSTIN 37AMRPM5719R1ZX








ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 284 | శుక్రవారం 10 -10 -2025 | పేజీలు : 12 | వెల-3


# పదిహేనేళ్ల పరుగు

'నారా చంద్రబాబు నాయుడు' అనే ఆయన ఒకప్పుడు సామాన్యుడు! కానీ... ఆయనది అసామాన్య ప్రస్థానం! 'ఒక్క చాన్స్' అని ప్రజలను వేడుకుని గద్దెనెక్కుతున్న రోజుల్లో... ఆయన 'వన్స్‌మోర్' అంటూ మళ్లీమళ్లీ సీఎం అయ్యారు. ముఖ్యమంత్రిగా 15 సంవత్సరాల మార్కు దాటిన అసాధారణ నేతగా సరికొత్త రికార్డు సృష్టించారు. చంద్రబాబు సీఎంగా బాధ్యతలు చేపట్టడం ఇది నాలుగోసారి! ఎన్టీఆర్‌తో విభేదించి 1995 సెప్టెంబరు 1న చంద్రబాబు తొలిసారి సీఎం అయ్యారు. ఇప్పటిదాకా ఆయన పదవీకాలాన్ని లెక్కిస్తే.. నేటితో సీఎంగా ఆయన 15 సంవత్సరాలు పూర్తి చేసుకుంటారు.

వివరాలు 2లో

సీఎంగా చంద్రబాబు
అరుదైన రికార్డు
ప్రజా జీవితంలో 15 ఏళ్లు
సీఎం హోదాలోనే
దక్షిణాదిలో కరుణానిధి,
రంగస్వామికే ఈ ఘనత
నేటితో ఆ మైలురాయి
దాటుతున్న చంద్రబాబు
ఉమ్మడి ఏపీకి అత్యధిక
కాలం సీఎంగా ఉన్న ఘనత
నవ్యాంధ్రకు రెండోసారి
సీఎంగా బాధ్యతలు




## భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

పలువురు అధికారులకు పోస్టింగులు..
సెకండరీ హెల్త్ డైరెక్టర్‌గా చక్రధరరావు
వ్యవసాయ డైరెక్టర్‌గాజిలానీ.. సమాచార శాఖకు కె.ఎస్.విశ్వనాథన్
డిల్లీరావుకు పౌరసరఫరాల ఎండీ బాధ్యతలు.. ఒకే రోజు 29 మందికి స్థానచలనం, పోస్టింగులు.. ఏడు జిల్లాలకు కొత్త జేసీలు - ప్రసన్న వెంకటేశ్, ఎస్.భరణికి అదనపు బాధ్యతలు

2లో

## పెండింగ్ ప్రోత్సాహకాలు వెంటనే చెల్లిస్తాం...

# ఐటీ కంపెనీలకు లోకేశ్ భరోసా

ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు పెండింగ్
ప్రోత్సాహకాలు వెంటనే చెల్లించాలని నిర్ణయం
రాబోయే ఐదేళ్లలో ఐటీ రంగంలో 5 లక్షల
ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ప్రణాళిక
రానున్న రెండు నెలల్లో వాట్సాప్ ద్వారా వెయ్యి
ప్రభుత్వ సేవలు అందుబాటులోకి
రేపటి కేబినెట్ భేటీలో క్వాంటమ్ కంప్యూటింగ్
పాలసీ ప్రవేశపెట్టనున్న ప్రభుత్వం
గూగుల్, టీసీఎస్ వంటి సంస్థల కార్యకలాపాలు
వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం



ఆంధ్రప్రదేశ్‌లో రాబోయే ఐదేళ్లలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 5 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఉండవల్లిలోని తన నివాసంలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ శాఖ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు

## అధికారంలో ఉన్నా, లేకున్నా స్టీల్ ప్లాంట్ కోసం పోరాడతాం: జగన్



విశాఖ ఉక్కు కార్మికులతో
మాజీ సీఎం జగన్ భేటీ
ప్రైవేటీకరణను అడ్డుకుంటామని
స్పష్టమైన హామీ
తమ పోరాటానికి
మద్దతివ్వాలని జగన్‌ను కోరిన
కార్మిక సంఘాలు

2లో

## ఐరాస భద్రతామండలిలో భారత్ స్థానం పొందాలి:



ఐరాస భద్రతా మండలిలో
భారత్‌కు శాశ్వత సభ్యత్వంపై
యూకే మద్దతు
భారత్‌కు దాని సరైన స్థానం
దక్కాలని వ్యాఖ్యానించిన
ప్రధాని కీర్ స్టార్మర్

2లో



వైసీపీలా పరిశ్రమలను భయపెట్టం..
రాష్ట్రానికి పెట్టుబడులు రావాలి
3 రోజుల్లో సముద్రంలోకి వెళ్తా..
పారిశ్రామిక వ్యర్థ జలాలను పరిశీలిస్తా
నక్కపల్లి, కాకినాడ సెజ్‌లు, దివీస్,
అరబిందో, డెక్కన్.. వైఎస్ హయాంలోనివే
వాటి కాలుష్యంపై ఆడిట్ చేయిస్తా..
ఉప్పాడలో రక్షణ గోడ నిర్మాణం
రూ.323 కోట్లు ఇచ్చేందుకు
కేంద్ర ప్రభుత్వం సానుకూలం
ఉప్పాడ మత్స్యకారుల సభలో
డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

-మిగతా 2లో

# వంద రోజుల్లో పరిష్కరిస్తా

ఉప్పాడ మత్స్యకారుల సమస్యలన్నీ అర్థం చేసుకున్నానని, వాటిని పరిష్కరించడానికి వంద రోజులు గడువు కావాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. వారిలో ఒకడిగా భావించి సమస్య పరిష్కరిస్తానని, న్యాయం చేయలేకపోతే రాజకీయాలు వదిలి వెళ్లిపోతానని ప్రకటించారు. గత వైసీపీ ప్రభుత్వం మాదిరిగా పరిశ్రమలను కూటమి సర్కారు భయపెట్టదని స్పష్టం చేశారు. పారిశ్రామికవేత్తలను బెదిరించడం వైసీపీ చేసే పని అని మండిపడ్డారు. రాష్ట్రానికి పెట్టుబడులు రావాలని, లేదంటే అభివృద్ధి ముందుకు వెళ్లదని అన్నారు. కాకినాడ జిల్లాలో తన సొంత నియోజకవర్గం పిఠాపురం పరిధిలోని ఉప్పాడలో గురువారం

## మధ్యంతర ఉత్తర్వులు వెబ్‌సైట్‌లో పెట్టండి

మోహన్‌బాబు యూనివర్సిటీ పిటిషన్‌పై ఉన్నత విద్యా కమిషన్‌కు హైకోర్టు ఆదేశం




మోహన్‌బాబు యూనివర్సిటీ (ఎంబీయూ) గుర్తింపు రద్దుతో పాటు ఇతర సిఫారసుల అమలు నిలుపుదలకు తామిచ్చిన మధ్యంతర ఉత్తర్వులను అధికారిక వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని ఏపీ ఉన్నత విద్య నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ (ఏపీహెచ్ఈఆర్ఎంసీ)ను




అధికార కాంగ్రెస్‌లో
రాజకీయ సందడి
జడ్పీ పీఠాలపై నేతల నజర్
వారసులను రాజకీయాల్లోకి
తెచ్చేందుకు కసరత్తు
జడ్పీ చైర్మన్ పదవిని
రాజకీయ భవిష్యత్తుకు
పునాదిగా భావిస్తున్న నేతలు
రిజర్వేషన్ కలిసిరాని చోట
వైస్‌చైర్మన్ పదవిపై కన్ను
జడ్పీటీసీ స్థానం నుంచి
పోటీకి ప్రణాళిక
జిల్లా చైర్మన్ పదవి దక్కితే
ఎమ్మెల్యే టికెట్ రేసులోకి
రావచ్చనే ఆలోచన

2లో

కాంగ్రెస్ పార్టీ కీలక నేతలు తమ వారసులను రాజకీయాల్లోకి తెచ్చేందుకు ఆరాట పడుతున్నారు. గత లోక్‌సభ ఎన్నికల్లో స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి.. తన కుమార్తె కావ్యను ఎంపీ బరిలో దించి గెలిపించుకున్నారు. కడియం శ్రీహరిని చాలామంది నేతలు స్ఫూర్తిగా తీసుకుని దీపం ఉండగానే ఇల్లు చక్క పెట్టుకునేలో పనిలో పడ్డారు. తమ వారసులను రాజకీయ అరంగేట్రం చేసేందుకు స్థానిక ఎన్నికలను టార్గెట్‌గా చేసుకున్నారు. తమ వారసుల రాజకీయ భవిష్యత్తు ద ృష్ట్యా జడ్పీ చైర్మన్ లాంటి కీలకమైన పదవిపై ద ృష్టి సారించారు. ప్రధానంగా ఎస్సీ మహిళకు రిజర్వు అయిన హనుమకొండ జడ్పీ చైర్‌పర్సన్ స్థానంపై కాంగ్రెస్ సీనియర్ నేత దొమ్మాటి సాంబయ్య.. తన కూతురు దొమ్మాటి మౌనికను బరిలో దించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. టీపీసీసీకి చేరిన జాబితాలో మౌనిక పేరును జిల్లా పార్టీ నేతలు ప్రతిపాదించినట్లుగా సమాచారం. పరకాల జడ్పీటీసీ స్థానం జనరల్‌గా ఉండటంతో ఇక్కడి నుంచి తన కూతురిని బరిలో దించేందుకు దొమ్మాటి రంగంలోకి దిగారు. సొంత మండలం కావటంతో పాటు దొమ్మాటికి గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్, లోక్‌సభ ఎన్నికల్లో వరంగల్ ఎంపీ టికెట్ చేజారాయి. దీంతో పార్టీలో మౌనిక విషయంలో ఎలాంటి విభేదాలు లేకుండా జడ్పీ చైర్‌పర్సన్‌గా అంగీకారం తెలిపినట్లుగా

# పదిహేనేళ్ల పరుగు

ఎలాంటి రాజకీయ కుటుంబ నేపథ్యం లేదు! తిరుపతికి కాస్తంత దూరంలో సరైన రోడ్డు కూడా లేని ఓ కుగ్రామంలో నడక మొదలు పెట్టారు. విద్యార్థి నేతగా ప్రస్థానం ప్రారంభించారు. ముఖ్యమంత్రి అయ్యారు. ఆయనే... చంద్రబాబు నాయుడు! తన ప్రజా రాజకీయ జీవితంలో ఆయన మరో మైలురాయి దాటనున్నారు. శుక్రవారంతో (అక్టోబరు 10) ముఖ్యమంత్రి పదవిలో ఆయన 15 ఏళ్ల కాలాన్ని పూర్తి చేసుకోనున్నారు. దేశంలో సుదీరెకాలం ముఖ్యమంత్రులుగా చేసిన వారి జాబితా పెద్దదే ఉంటుంది. కానీ, దక్షిణ భారతంలో అలాంటి ఘనత కొందరికే దక్కింది. కరుణానిధి 18 ఏళ్ల 362 రోజులపాటు సీఎంగా పదవిలో ఉన్నారు. పుదుచ్చేరి సీఎంగా ఎన్.రంగస్వామి 16 ఏళ్లకుపైగా ఆ పదవిలో ఉన్నారు. వారిద్దరి తర్వాత ఇప్పుడు దక్షిణాదిలో చంద్రబాబు మాత్రమే '15 ఏళ్ల రికార్డు'ను అధిగమించారు. ఎంజీ రామచంద్రన్, ఈకే నయనార్, జయలలిత, రామక ృష? హెగ్డే వంటి నాయకులు కూడా తమ జీవిత కాలంలో 15 ఏళ్లపాటు సీఎంగా కొనసాగలేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు అత్యధిక కాలం సీఎంగా పని చేసిన రికార్డు కూడా చంద్రబాబు ఖాతాలోనే ఉంది. ఆయన ఉమ్మడి ఏపీకి 8 ఏళ్ల 255 రోజులు సీఎంగా చేశారు. నవ్యాంధ్ర సీఎంగా ఆయన పదవీకాలం నేటికి ఆరేళ్లా 110 రోజులు! వెరసి... 15 ఏళ్లపాటు సీఎంగా ఉన్న అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. **సంస్కరణలకు ఆద్యుడు..** 'ప్రజలకు సుపరిపాలన అందించడం అంటే జనాకర్షక పథకాలు అందించినంత తేలిక కాదు. అది అత్యంత క్లిష్టమైన కర్తవ్యం' అన్న సింగపూర్ వ్యవస్థాపక ప్రధాని లీక్వాన్‌యూ మాటలంటే చంద్రబాబుకు అత్యంత ఇష్టం. లీక్వాన్ యూ సింగపూర్ ప్రధాని అయ్యే నాటికి అది ఓ సంక్షుభిత దేశంగా ఉంది. దేశాన్ని ఏ విధంగా అభివ ృద్ధి చేయాలో ప్రజల ముందు ఆయన ఓ విజన్ ఉంచారు. దాన్ని తు.చ. తప్పకుండా అమలు చేశారు. దాని ఫలితమే నేటి సింగపూర్. లీక్వాన్ యూలోని ఈ విజనే చంద్రబాబును ఆకర్షించింది. విజన్-2020.. విజన్ -2047 అలా రూపుదిద్దుకున్నవే. చంద్రబాబు సీఎంగా తీసుకునే నిర?యాలకు తొలుత తీవ్ర వ్యతిరేకత వస్తుంది. వాటి ఫలాలు మాత్రం భవిష్యత్తు తరాలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని మళ్లీమళ్లీ రుజువవుతోంది. ఇబ్బడి ముబ్బడిగా ఇంజనీరింగ్ కాలేజీలు మంజూరు చేస్తున్నారని నాడు గగ్గోలు పెట్టారు. నేడు తెలుగునాట ఇంటికో ఇంజనీరు ఉన్నాడంటే అది బాబు చలువే అంటారు. హైదరాబాద్ నేడు ఐటీ హబ్‌గా లక్షల మందికి ఉపాధి చూపుతోందంటే... మాదాపూర్ కొండల్లో హైటెక్ సిటీకి చంద్రబాబు వేసిన పునాదే కారణం. 1999లో విద్యుత్తు సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. దీనిపై తీవ్రస్థాయిలో వ్యతిరేకత వచ్చింది. దీనివల్ల రాజకీయంగా టీడీపీ నష్టపోయింది. కానీ... నాటి విద్యుత్తు సంస్కరణల ఫలితంగా కోతలు, ఓల్టేజీ సమస్యలు తెలియని రోజులు వచ్చాయి. నదుల అనుసంధానాన్ని చేపట్టి... గోదావరి నీటిని క ృష్ణా? జలాలతో కలిపారు. 'అమరావతి' పేరుతో ఒక బ ృహత్ నగరాన్నే నిర్మిస్తున్నారు. ఇలాంటి పెద్ద కలలు కనడం... వాటిని సాకారం చేసేందుకు నిరంతరం క ృషి చేయడం... సంపద స ృష్టించడం... సంక్షేమం అమలు చేయడం! సీఎంగా చంద్రబాబు అనుసరిస్తున్న మార్గమిదే!

**సంక్షోభాలే సోపానాలు..** సంక్షోభాలను ఎదుర్కోవడం... సంస్కరణలతో ముందుకు సాగడం! సీఎంగా చంద్రబాబు పంథా ఇదే! టీడీపీలో నెలకొన్న సంక్షోభాన్ని నిలువరించి పార్టీని.. పార్టీ క్యాడర్‌ను నిలబెట్టుకునేందుకు అనివార్య పరిస్థితుల్లో ఎన్టీఆర్‌తో విభేదించి 1995 సెప్టెంబరు1న చంద్రబాబు తొలిసారి సీఎంగా పదవీబాధ్యతలు చేపట్టారు. పెనుసంక్షోభం నుంచి పార్టీని నిలబెట్టారు. ఆ తర్వాత 2004 ఎన్నికల్లో ఓటమి తర్వాత సుదీరెకాలం అధికారానికి టీడీపీ దూరంగా ఉండిపోయింది. పదేళ్లపాటు అధికారంలో లేకున్నా... పార్టీని పదిలంగా కాపాడుకుంటూ వచ్చారు. 2014లో విభజిత నవ్యాంధ్రలో గెలిచి మళ్లీ ముఖ్యమంత్రి అయ్యారు. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక... గతంలో ఎన్నడూ చూడని నిర్బంధాన్ని టీడీపీ నాయకత్వం చూసింది. ఏకంగా చంద్రబాబును అరెస్టు చేసి జైలుకు పంపారు. అలాంటి సంక్షోభాన్ని సైతం అధిగమించి 2024లో భారీ మెజార్టీతో కూటమితో కలిసి టీడీపీ తిరిగి అధికారంలోకి వచ్చింది.

# భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

రాష్ట్ర ప్రభుత్వం భారీ ఎత్తున అఖిల భారత సర్వీసు అధికారుల బదిలీలు చేపట్టింది. కొన్ని కీలక శాఖలకు విభాగాధిపతు(హెచ్‌వోడీ)లను, ఏడు జిల్లాలకు కొత్త జాయింట్ కలెక్టర్లను నియమించింది. మొత్తం 29 మందిని బదిలీ చేయగా ఇద్దరు అధికారులకు అదనపు బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేశ్‌కుమార్ మీనా గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. పోస్టింగ్ కోసం ఎదురుచూస్తున్న కేవీఎన్ చక్రధర్‌బాబును సెకండరీ హెల్త్ డైరెక్టర్‌గా నియమించింది. మంజీర్ జిలానీని మార్క్‌ఫెడ్ నుంచి బదిలీ చేసి వ్యవసాయ శాఖ డైరెక్టర్‌గా నియమించింది. ఆయనకు ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్, మార్క్‌ఫెడ్‌ల ఎండీగా అదనపు బాధ్యతలు అప్పగించింది. వ్యవసాయ శాఖలో ఉన్న ఎస్.ఢిల్లీరావును బదిలీ చేసి పౌరసరఫరాల సంస్థ వైస్‌చైర్మన్-ఎండీగా నియమించింది. కొంత మంది జూనియర్ ఐఏఎస్‌లను సచివాలయంలో డిప్యూటీ సెక్రటరీ స్థానాల్లో ప్రభుత్వం నియమించింది. సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ సెక్రటరీగా సి.విష? చరణ్, మెడికల్ అండ్ హెల్త్-ఎస్ .ఎస్.శోభిక, గ ృహనిర్మాణం డిప్యూటీ సెక్రటరీగా బీఎస్‌వీ త్రివినాగ్‌కు పోస్టింగ్‌లు లభించాయి. సాంఘిక సంక్షేమ కార్యదర్శిగా ఉన్న ప్రసన్న వెంకటేశ్‌కు లిడ్‌క్యాప్ వైస్‌చైర్మన్-ఎండీగా అదనపు బాధ్యతలు అప్పగించారు. శాప్ ఎండీ ఎస్.భరణి యువజన సర్వీసుల శాఖ ఎండీగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తారు.

## పెండింగ్ ప్రోత్సాహకాలు వెంటనే చెల్లిస్తాం... ఐటీ కంపెనీలకు లోకేశ్ భరోసా

ముందుకొచ్చిన సంస్థలకు పూర్తి భరోసా కల్పిస్తామని, ఐటీ, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలకు చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న ప్రోత్సాహకాలను త్వరలోనే చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... స్టార్టప్ ల వ ృద్ధిలో దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాట్సాప్ గవర్నెన్స్ ను మరింత సమర్థంగా తీర్చిదిద్దాలని, మరో రెండు నెలల్లో వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా వెయ్యి సేవలను అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు నిర్దేశించారు. క్వాంటమ్ కంప్యూటింగ్ పాలసీపైనా సమావేశంలో చర్చించారు. రేపటి కేబినెట్ సమావేశంలో క్వాంటమ్ కంప్యూటింగ్ పాలసీని ప్రవేశపెట్టనున్నారు. ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్, ఇన్నోవేషన్ సొసైటీ, స్పేస్ అప్లికేషన్స్ సెంటర్ పైనా సమావేశంలో చర్చించారు. రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణకు ఆయా పరిశ్రమలతో నిత్యం సంప్రదింపులు జరపాలని ఈడీబీ సమావేశంలో మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఇప్పటివరకు వచ్చిన పెట్టుబడులు, ఆయా పెట్టుబడుల ప్రస్తుత స్థితిపై సమావేశంలో చర్చించారు. రాష్ట్రంలో గూగుల్, సత్యా, టీసీఎస్, ఏఎన్‌ఎస్‌ఆర్ వంటి కంపెనీలు త్వరితగతిన తమ కార్యకలాపాలు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. క్లస్టర్ వారీగా పరిశ్రమల స్థాపనపై అధికారులు ద ృష్టి సారించాలన్నారు. వచ్చే ఐదేళ్లలో ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 5 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే లక్ష్యం అని, ఇందుకు టాప్-100 డెవలపర్స్, ఐటీ కంపెనీలతో సంప్రదింపులు జరపాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సమావేశంలో ఐటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ డిపార్ట్ మెంట్ సెక్రటరీ కాటంనేని భాస్కర్, స్పెషల్ సెక్రటరీ బి.సుందర్, ఏపీటీఎస్ ఎండీ సూర్యతేజ, ఎస్పీ మల్లికా గార్గ్, ఏపీఎస్‌ఎఫ్‌ఎల్ ఎండీ గీతాంజలి శర్మ, ఆర్టీఐహెచ్ సీఈవో పి.ధాత్రి రెడ్డి, ఆర్టీజీఎస్ అడిషనల్ సీఈవో సౌర్యమాన్ పటేల్, ఈడీబీ సీఈవో శశికాంత్ వర్మ, ఏపీఐఐసీ ఎండీ అభిషిక్త్ కిశోర్, జీఎం విజయ్ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వంద రోజుల్లో పరిష్కరిస్తా

ఆయన మత్స్యకారులతో నిర్వహించిన బహిరంగ సభలో ప్రసంగించారు. సముద్రంలో కలుస్తున్న పారిశ్రామిక వ్యర్థ జలాల ప్రాంతాలను మరో మూడు రోజుల్లో బోటులో వెళ్లి పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో నక్కపల్లి, కాకినాడ సెజ్‌లు, దివీస్, అరబిందో తదితర పరిశ్రమలు వైఎస్ హయాంలో వచ్చినవేనని.. కూటమి పార్టీలు ప్రారంభించినవి కాదని.. వీటి ద్వారా వెదజల్లే జల, వాయు కాలుష్యంపై ఆడిట్ చేయిస్తానని తెలిపారు. అంతకుముందు ఉదయం కాకినాడ కలెక్టరేట్‌లో పలువురు మత్స్యకార ప్రతినిధులతో ఆయన ప్రత్యేకంగా భేటీ అయ్యారు. వారితో చర్చించి సమస్యలు తెలుసుకున్నారు. సాయంత్రం బహిరంగ సభలో ప్రసంగించారు. ఆ సందర్భంగా ఇంకా ఏమన్నారంటే..

**తాగునీటిని బాటిళ్లలో తాగాల్సిన పరిస్థితి** పరిశ్రమల నుంచి విడుదలయ్యే రసాయన, జల, శబ్ద, వాయి కాలుష్యంవల్ల చాలా ఇబ్బందులు ఉన్నాయి. మత్స్యకారులు, ఎన్‌జీవో ప్రతినిధులు ఇదే విషయాన్ని నాకు వివరించారు. తామంతా పరిశ్రమలకు వ్యతిరేకం కాదని, కానీ అవి తమ ఉపాధి, జీవనోపాధిని దెబ్బతీయకూడదని చెప్పారు. ఇది చాలామంది ఆలోచనాధోరణి. గోదావరి జిల్లాలు, నెల్లూరు తదితర ప్రాంతాల్లో ఆక్వాకల్చర్ వల్ల ప్రభుత్వానికి రూ.1.30 లక్షల కోట్ల ఆదాయం వస్తోంది. ప్రత్యక్షంగా 3.72 లక్షల మందికి, పరోక్షంగా 15 లక్షల మందికి ఉపాధి లభిస్తోంది. ఇది ఒకవైపు అభివ ృద్ధి.. అదే సమయంలో ఆయా ప్రాంతాల్లో తాగునీరు కలుషితమైంది. రక్షిత తాగునీటిని బాటిళ్లల్లో తాగాల్సిన పరిస్థితి.

**సంఘాల నేతలతో చర్చించా** ఉప్పాడ కొత్తపల్లి మండలంలో మత్స్యకారులు నాలుగు రోజులు ధర్నాలు, ఆందోళనలు చేసిన విషయం నా ద ృష్టికి వచ్చింది. సమస్య పరిష్కారానికి కలెక్టరేట్‌లో మత్స్యకార సంఘాల నేతలతో చర్చించా. నక్కపల్లి సెజ్, దివీస్, అరబిందో, డెక్కన్ తదితర పరిశ్రమల నుంచి సముద్రంలో కలుస్తున్న కాలుష్యం వల్ల వేట దొరకడం లేదని వారు చెప్పారు. అంతర్వేది, మచిలీపట్నం నిజాంపట్నం తదితర ప్రాంతాలకు వేటకు వెళ్తే ఇబ్బంది పెడుతున్నారని చెప్పారు. వీటన్నిటినీ పరిష్కరించడానికి వంద రోజులు గడువు ఇవ్వండి. సముద్రంలో ఎంతశాతం కాలుష్యం కలుస్తోందో ఆడిట్ చేయకుంటే తెలియదు కదా! వ్యర్థాలు ఎక్కడ వదులుతున్నారు.. అవి సముద్రంలో ఎక్కడ కలుస్తున్నాయో మూడ్రోజుల్లో బోటులో వెళ్లి పరిశీలిస్తా. ఇతర ప్రాంతాల్లో వేట విషయంలో మంత్రి కొల్లు రవీంద్ర, రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ ఆధ్వర్యంలో సమావేశాలు జరిగాయి. ఇతర ప్రాంతాలవారు అక్కడకు వెళ్లి వేట సాగించే విషయంలో సానుకూలంగా ఉన్నారు. కానీ రింగు వలలు వినియోగించకూడదని చెబుతున్నారు.

**పదవీకాలం పూర్తయ్యేలోగా రక్షణ గోడ**

ఏదో ఒక మాట చెప్పేసి మీతో చప్పట్లు కొట్టించుకుని వెళ్లిపోవచ్చు. కానీ నేనలా అనుకోవడం లేదు. నిజం కురచ, అబద్ధం పొడవు. మీకు బాసటగా నిలబడతా. ఉప్పాడ రక్షణ గోడను నా పదవీకాలం పూర్తయ్యేలోగా పూర్తి చేస్తా. అవసరమైతే అమిత్‌షా, మోదీతో మాట్లాడతా. పారిశ్రామిక కాలుష్యం, ఇతర విషయాల్లో పరిశ్రమలు, మత్స్య శాఖలతోపాటు సంబంధిత మంత్రులందరితో మాట్లాడాలి. పీసీబీతో పరిశీలన జరిపాలి.

ఇవన్నీ జరిగితేనే పూర్తి స్థాయి పరిష్కారం లభిస్తుంది. మీరు తిడితే పడతాను. మీ ఇంట్లో కుటుంబ సభ్యుడిని, నన్ను కాకపోతే ఎవరినంటారు? మిమ్మల్ని ఎగదోసి పబ్బం గడుపుకొనే నాయకులను నమ్మొద్దు. వారు పరిశ్రమలతో ఎంతో కొంత మాట్లాడుకుని పక్కకు తప్పుకొంటారు. నాపై నమ్మకం ఉంచండి. డిప్యూటీ సీఎంగా, పిఠాపురం ఎమ్మెల్యేగా కాదు. మీలో ఒకడిగా ఉన్నాను. తిట్లు, దెబ్బలు తినడానికి సిద్ధంగా ఉన్నా. ఎక్కడికీ పారిపోను. నియోజకవర్గంలో చేపట్టే కాలుష్య నియంత్రణ మోడల్‌ను భవిష్యత్‌లో రాష్ట్రమంతా అమలు చేస్తాం.

## అధికారంలో ఉన్నా, లేకున్నా స్టీల్ ప్లాంట్ కోసం పోరాడతాం: జగన్

విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణ విషయంలో తమ పార్టీ వైఖరిలో ఎలాంటి మార్పు ఉండబోదని, అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా కార్మికుల పక్షానే నిలబడతామని వైసీపీ అధినేత జగన్ స్పష్టం చేశారు. కర్మాగారం ప్రైవేటీకరణ కాకుండా అడ్డుకోవడమే తమ ఏకైక లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. గురువారం నర్సీపట్నం, విశాఖపట్నం పర్యటనలో భాగంగా తనను కలిసిన ఉక్కు పరిశ్రమ ఉద్యోగులకు జగన్ ఈ మేరకు హామీ ఇచ్చారు. పర్యటన సందర్భంగా స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు జగన్‌ను కలిసి, తమ ఆందోళనలను వివరిస్తూ ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఎన్నికలకు ముందు ఉక్కు కర్మాగారాన్ని కాపాడతామని వాగ్దానం చేసిన తెలుగుదేశం పార్టీ నేత ృత్వంలోని కూటమి, అధికారంలోకి వచ్చిన తర్వాత తమను పూర్తిగా విస్మరించిందని, ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదని కార్మికులు ఆయన వద్ద ఆవేదన వ్యక్తం చేసినట్లు వైసీపీ వర్గాలు వెల్లడించాయి. కర్మాగారం మనుగడ కోసం తాము చేస్తున్న పోరాటానికి సంపూర? మద్దతు ఇవ్వాలని వారు జగన్‌ను అభ్యర్థించారు.కార్మికుల విజ్ఞప్తిపై జగన్ సానుకూలంగా స్పందించారు. "అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా, స్టీల్ ప్లాంట్‌ను కాపాడాలనే మా వైఖరిలో మార్పు లేదు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను అడ్డుకోవడమే మనందరి ఉమ్మడి లక్ష్యం. మీ పోరాటంలో వైసీపీ ఎల్లప్పుడూ మీకు అండగా నిలుస్తుంది" అని ఆయన కార్మికులకు భరోసా ఇచ్చారు. ఈ పోరాటంలో తాను వ్యక్తిగతంగా కూడా అండగా ఉంటానని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కార్మికులు ప్రభుత్వం ముందు మూడు కీలక డిమాండ్లను ఉంచారు. కేంద్ర ప్రభుత్వంపై రాజకీయంగా ఒత్తిడి తీసుకొచ్చి, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై కేంద్ర కేబినెట్ తీసుకున్న నిర?యాన్ని తక్షణమే వెనక్కి తీసుకునేలా చేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా, విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్రత్యేకంగా క్యాప్టివ్ గనులను కేటాయించాలని, తద్వారా ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించాలని కోరారు. కర్మాగారాన్ని స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (%ూూ×ూ%)లో విలీనం చేసి ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని వారు విజ్ఞప్తి చేశారు. గతంలో ఉద్యోగాల నుంచి తొలగించిన కార్మికులందరినీ బేషరతుగా తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కూడా వారు తమ డిమాండ్లలో పేర్కొన్నారు. తమ న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు తమ ఆందోళనను మరింత ఉద్ధ ృతం చేస్తామని కార్మిక సంఘాల నాయకులు ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# వస్తున్నారదిగో వారసులు...

ప్రచారం జరుగుతోంది. సీఎం రేవంత్‌రెడ్డి కూడా గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారనే వార్తలు వినిపిస్తున్నాయి. హనుమకొండ జిల్లా పరిధిలోని ఎమ్మెల్యేలతో సీఎం సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి సైతం చర్చలు జరిపారని విశ్వసనీయ సమాచారం. ఇక ములుగు జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పదవి ఎస్టీ మహిళకు రిజర్వు అయింది. తొలుత మంత్రి సీతక్క.. తన కుమారుడు సూర్యను రాజకీయాల్లోకి తీసుకవచ్చేందుకు జడ్పీ ఎన్నికలను అవకాశంగా తీసుకుంటారని ప్రచారం జరిగింది. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో సూర్యకు పినపాక అసెంబ్లీ టికెట్ ఇవ్వాలని సీతక్క పట్టుపట్టారు. అయితే రాజకీయ సమీకరణలో సూర్యకు టికెట్ దక్కకుండా పోయింది. జడ్పీ చైర్‌పర్సన్ స్థానం ఎస్టీ మహిళకు రిజర్వు కావటంతో సూర్య సతీమణి కుసుమను బరిలోకి దించుతారనే ప్రచారం జరుగుతోంది. ములుగు జడ్పీటీసీ స్థానం ఎస్టీ జనరల్‌గా రిజర్వు కావటంతో కుసుమను బరిలో దించి జడ్పీ చైర్‌పర్సన్ చేస్తారనే వార్తలు వినిపిస్తున్నాయి. ఎస్టీ మహిళల్లో ఈ స్థాయిలో పదవిని చేపట్టే నాయకురాలు లేర ని, కాంగ్రెస్ కేడర్ కూడా కుసుమ వైపు మొగ్గు చూపుతున్నారనే చర్చనడుస్తోంది. ఇదిలావుండగా ములుగు జడ్పీ స్థానం నుంచి సీతక్క మేనకోడలు భవాని పేరు కూడా వినిపిస్తోంది. ప్రతి ఎన్నికల్లో సీతక్కకు సహాయంగా భవాని పని చేస్తుందని, కుసుమ పోటీకి ఏమైనా సాంకేతిక సమస్యలు వస్తే భవానిని బరిలో దించే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. అలాగే మహబూబాబాద్ జడ్పీ చైర్మన్ స్థానం జనరల్‌కు కేటాయించారు. అయితే సీఎం సలహాదారుడు, మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్‌రెడ్డి.. తన కుమారుడు వేం క ృష?భార్గవ్‌రెడ్డిని బరిలో దించుతారనే ప్రచారం జరిగింది. అయితే తన సొంత మండలం కేసముద్రం జడ్పీటీసీ ఎస్టీ జనరల్‌కు రిజర్వుడు కావటంతో పోటీకి విముఖత చూపుతున్నారని తెలుస్తోంది. మహబూబాబాద్‌లో 18 జడ్పీటీసీలు ఉండగా, ములుగు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని గంగారం జడ్పీటీసీ మాత్రమే జనరల్‌కు కేటాయించారు. దీంతో మహబూబాబాద్ అసెంబ్లీ స్థానం నుంచి కాకుండా గంగారం నుంచి పోటీ చేయటంపై పెద్దగా ఆసక్తి చూపటం లేదని సమాచారం. నామినేషన్లకు సమయం ఉండటంతో నరేందర్‌రెడ్డి తీసుకునే నిర?యంపై కేడర్‌లో ఉత్కంఠ నెలకొంది. అయితే వచ్చే ఏడాది అసెంబ్లీ నియోజక వర్గాల పునర్విభజనలో కేసముద్రం లేదా నెక్కొండ కేంద్రంగా కొత్త అసెంబ్లీ నియోజకవర్గం ఏర్పడుతుందని, అక్కడి నుంచి వేం తన వారసుడిని బరిలో దించుతారనే ప్రచారం జరుగుతోంది. ఇక జనగామ జడ్పీచైర్మన్ స్థానం ఎస్సీకి రిజర్వు చేశారు. రాజకీయ అరంగేట్రం కోసం ఎదురుచూస్తున్న జనగామ మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి కుమారుడు ప్రశాంత్‌రెడ్డి రిజర్వేషన్ కలిసిరాలేదు. దీంతో జడ్పీ వైస్‌చైర్మన్ పదవిని దక్కించుకుని క్రియాశీలక రాజకీయాల్లో ఉండాలనే ఆలోచనలో ఉన్నట్లుగా ప్రచారం జరుగుతోంది. దీంతో బచ్చన్నపేట జడ్పీటీసీ స్థానం నుంచి బరిలో దిగేందుకు ప్రయత్నాలు చేస్తున్నారనే వార్తలు వినిపిస్తున్నాయి. కొమ్మూరి వారసుడిగా ప్రశాంత్‌రెడ్డి పరిషత్తు ఎన్నికల బరిలో దిగుతారని కేడర్‌లో ప్రచారం జరుగుతోంది. వరంగల్ జడ్పీ చైర్మన్ ఎస్టీ జనరల్‌కు రిజర్వుడు అయింది. ఇక్కడ వారసుల ద ృష్టి పెద్దగా లేదు. అయితే నర్సంపేట జడ్పీటీసీ ఎస్టీ మహిళకు, ఖానాపూర్ జడ్పీటీసీ ఎస్టీ జనరల్‌కు రిజర్వు అయ్యాయి. జడ్పీ చైర్మన్ కావాలంటే ఈ రెండు చోట్ల నుంచి జడ్పీటీసీగా ఎంపిక కావాల్సి ఉంది. ఈ రెండు జడ్పీటీసీ స్థానాలు నర్సంపేట నియోజకవర్గంలో ఉన్నాయి. ఇక్కడి నుంచి ఎవరు పోటీ చేస్తారనేది క్యాడర్‌లో కూడా స్పష్టత లేదు. కాగా, పర్వతగిరికి చెందిన మాజీ జడ్పీటీసీ ఒకరు ఇక్కడి నుంచి కాంగ్రెస్ తరపున పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నారనే ప్రచారం జరుగుతోంది.ఇక బీఆర్‌ఎసలో కూడా వారసుల సందడి కనిపిస్తోంది. ప్రధానంగా పదేళ్లుగా రాజకీయాల్లో ఉన్నప్పటికీ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉంటున్న మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూధనాచారి కుమారుడు సిరికొండ ప్రశాంత్ ఈసారి బరిలో దిగుతారనే ప్రచారం జరుగుతోంది. భూపాలపల్లి జడ్పీ చైర్మన్ బీసీ జనరల్ కావటంతో భూపాలపల్లి జడ్పీటీసీగా పోటీ చేస్తారని సిరికొండ వర్గీయులు పేర్కొంటున్నారు.మొత్తంగా నేతలు తమ రాజకీయ వారసులను పరిషత్తు ఎన్నికల బరిలో దించేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారనే చర్చ నడుస్తోంది. ఇప్పటికే కొందరికి అధిష'నం ఆశీస్సులు లభించగా, మరికొందరు పదవి కోసం లాబీయింగ్ చేస్తున్నారు. దీంతో ఓరుగల్లు స్థానిక సంస్థల ఎన్నికల రసవత్తరంగా మారుతున్నాయి. అలాగే భూపాలపల్లి జడ్పీ చైర్మన్ సీటుపై మాజీ మావోయిస్టు నేత గాజర్ల అశోక్ అలియాస్ ఐతూ ద ృష్టి పెట్టారనే వార్తలు గుప్పుమంటున్నాయి. చిట్యాల జడ్పీటీసీ స్థానం నుంచి పోటీకి సిద్ధమవుతున్నారని తెలుస్తోంది. అలాగే జనగామ జడ్పీ చైర్మన్ సీటు స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి గత ఎన్నికల్లో ఓడిపోయిన శనిగపురం ఇందిర పేరు వినిపిస్తోంది. అలాగే మహబూబాబాద్ జడ్పీ చైర్మన్ పదవి నుంచి వేం నరేందర్‌రెడ్డి కుమారుడు తప్పుకుంటే మరో నాయకుడు వెన్నం శ్రీకాంత్‌రెడ్డికి దక్కే అవకాశం ఉందని తెలుస్తోంది.

**టార్గెట్ అసెంబ్లీనే...** స్థానిక సంస్థల ఎన్నికల బరిలో తమ వారసులను బరిలో దించుతున్న నేతల అసలు టార్గెట్ అసెంబ్లీ ఎన్నికలే అనే ప్రచారం ఉంది. 2028లో అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన జరగనుంది. కొత్తగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో మూడు, నాలుగు స్థానాలు పెరిగే అవకాశాలు ఉన్నాయి. కొత్త అసెంబ్లీ స్థానాలతో పాటు పాత అసెంబ్లీ స్థానాల రిజర్వేషన్ల మార్పు, సరిహద్దుల మార్పులు జరుగున్నాయి. అంతేకాకుండా మహిళలకు 33శాతం రిజర్వేషన్లు అమలు కానుంది. ఈ నేపథ్యంలో నియోజకవర్గాల పునర్విభజన పూర్తయ్యే వరకే క్రియాశీలక రాజకీయాల్లో ఉంటే.. ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు టికెట్ అడిగే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. తమతో పాటు వారసులకు కూడా అద ృష్టం ఉంటే పోటీ చేసే అవకాశం దొరుకుతుందనే లెక్కల్లో నేతలు ఉన్నారు.

# ఐరాస భద్రతామండలిలో భారత్ స్థానం పొందాలి

ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత సభ్యత్వం దక్కాలన్న వాదనకు బ్రిటన్ నుంచి బలమైన మద్దతు లభించింది. ప్రపంచ వేదికపై భారత్ తన 'సరైన స్థానాన్ని' పొందాలని యూకే ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ గురువారం స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఢిల్లీలోని రాజ్‌భవన్‌లో సమావేశమైన అనంతరం ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.భారత్ సాధిస్తున్న అదుతేమైన అభివ ృద్ధిని, అంతర్జాతీయ వ్యవహారాల్లో కీలక పాత్ర పోషించగల సామర్థ్యాన్ని స్టార్మర్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. "భద్రతా మండలిలో భారత్ తన హక్కుగా పొందాల్సిన స్థానాన్ని దక్కించుకోవడాన్ని మేము చూడాలనుకుంటున్నాం" అని ఆయన అన్నారు. భారత్ శాశ్వత సభ్యత్వానికి ఇప్పటికే అమెరికా, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, రష్యా వంటి దేశాలు మద్దతు తెలుపగా, ఇప్పుడు యూకే కూడా అదే బాటలో నిలవడం ప్రాధాన్యం సంతరించుకుంది.తన భారత పర్యటన ఉద్దేశాన్ని వివరిస్తూ, గత దశాబ్ద కాలంలోనే అతిపెద్ద వాణిజ్య ప్రతినిధి బ ృందంతో తాను ఇక్కడికి వచ్చినట్లు స్టార్మర్ తెలిపారు. ఇరు దేశాల మధ్య వాణిజ్య భాగస్వామ్యాన్ని రెట్టింపు చేయడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. సాంకేతికత, ఆవిష్కరణల రంగాల్లో భారత్, యూకేలు ప్రపంచ నాయకులుగా కలిసి నిలుస్తున్నాయని చెప్పారు. ఈ పర్యటనలో భాగంగా యూకేలో బాలీవుడ్ చిత్రాల నిర్మాణానికి సంబంధించి ఒక ఒప్పందం కుదిరిందని కూడా ఆయన ప్రకటించారు. ఇదే సమయంలో, గాజాలో శాంతి ఒప్పందం మొదటి దశకు చేరుకోవడం పట్ల స్టార్మర్ హర్షం వ్యక్తం చేశారు. ఇది ఎంతో ఉపశమనం కలిగించే క్షణమని, ఈ శాంతి ప్రణాళిక పూర్తిస్థాయిలో అమలు కావడానికి యూకే మద్దతుగా నిలుస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

## మధ్యంతర ఉత్తర్వులు వెబ్‌సైట్‌లో పెట్టండి

హైకోర్టు ఆదేశించింది. ఈ వ్యవహారంలో ఎంబీయూ వేసిన అనుబంధ పిటిషన్‌ను పరిష్కరించింది. ప్రధాన వ్యాజ్యంపై విచారణను ఈనెల 14కు వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ కె.శ్రీనివాసరెడ్డి గురువారం ఉత్తర్వులిచ్చారు. తిరుపతి జిల్లా రంగంపేటలోని తమ యూనివర్సిటీ గుర్తింపు రద్దుతో పాటు ఇతర చర్యల విషయంలో ఉన్నత విద్యా కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి సెప్టెంబరు 17న ఇచ్చిన ప్రొసీడింగ్స్‌ను రద్దు చేయాలని కోరుతూ గతంలో మోహన్‌బాబు వర్సిటీ రిజిస్ట్రార్ పిటిషన్ వేశారు. విచారణ జరిపిన హైకోర్టు.. కమిషన్ ఉత్తర్వులలోని పలు భాగాలపై స్టే విధిస్తూ సెప్టెంబరు 26న మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. విద్యార్థుల నుంచి అదనంగా వసూలు చేసిన రూ.26.17 కోట్లను 15 రోజుల్లో తిరిగి చెల్లించాలని, ఎంబీయూ గుర్తింపు రద్దు చేయాలని, పరిపాలన బాధ్యతలు ఎస్‌వీయూకు అప్పగించాలని చేసిన సిఫారసుల అమలును నిలుపుదల చేసింది. అయితే మధ్యంతర ఉత్తర్వులు జారీ తర్వాత కూడా ఆ ప్రొసీడింగ్స్‌ను ఏపీహెచ్‌ఈఆర్‌ఎంసీ అధికారిక వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఎంబీయూ అనుబంధ పిటిషన్ వేసింది. ఇది గురువారం విచారణకు రాగా యూనివర్సిటీ తరఫున న్యాయవాది ఓ.మనోహర్‌రెడ్డి వాదనలు వినిపించారు. కోర్టు మధ్యంతర ఉత్తర్వుల అనంతరం కూడా ఆ ప్రొసీడింగ్స్‌ను ఏపీహెచ్‌ఈఆర్‌ఎంసీ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసిందన్నారు. ఈ విషయాన్ని అన్ని పత్రికలు ప్రముఖంగా ప్రచురించాయని చెప్పారు. కమిషన్ చర్యలతో యూనివర్సిటీ పరపతి దెబ్బతిందన్నారు. ప్రొసీడింగ్స్‌ను వెబ్‌సైట్ నుంచి తొలగించాలన్న తమ అభ్యర్థనను కమిషన్ పట్టించుకోలేదన్నారు. మధ్యంతర ఉత్తర్వులను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ దశలో న్యాయమూర్తి జోక్యం చేసుకుంటూ తాము స్టే ఉత్తర్వులు ఇచ్చిన తరువాత ప్రొసీడింగ్స్‌ను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయడం ఏమిటని కమిషన్ తరఫు న్యాయవాదిని ప్రశ్నించారు. ఏపీహెచ్‌ఈఆర్‌ఎంసీ తరఫున సీనియర్ న్యాయవాది పి.వీరారెడ్డి బదులిస్తూ.. కమిషన్ అన్ని ప్రొసీడింగ్స్‌ను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని హైకోర్టు డివిజన్ బెంచ్ ఉత్తర్వులు ఇచ్చిందన్నారు.

## విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డికి హైకోర్టులో ఎదురుదెబ్బ

మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి కుమార్తె నేహారెడ్డితో పాటు ఆమెకు చెందిన అవ్యాన్ రియల్టర్స్ ఎల్‌ఎల్‌పీ సంస్థకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. విశాఖపట్నం జిల్లా భీమునిపట్నంలో సముద్ర తీర ప్రాంత నిబంధనలను (సీఆర్‌జెడ్) పూర్తిగా ఉల్లంఘించి నిర్మించిన భారీ కాంక్రీట్ గోడ కూల్చివేతకు అయిన ఖర్చును ఆ సంస్థ నుంచే వసూలు చేయాలని న్యాయస్థానం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ కూల్చివేతకు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ)కి అయిన రూ. 48.21 లక్షల మొత్తాన్ని తదుపరి విచారణలోగా డిపాజిట్ చేయాలని నేహారెడ్డిని ఆదేశించింది. గురువారం ఈ కేసుకు సంబంధించి దాఖలైన పిటిషన్‌పై ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్‌తో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. విశాఖకు చెందిన జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ ఈ అక్రమ నిర్మాణంపై ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు.

# నందికొమ్ముల మధ్య నుంచి శివలింగాన్ని దర్శించడం వెనుక రహస్యం....?

**మంత్రాలయం అక్టోబరు9 (నందిదినపత్రిక ప్రతినిధి)** శివాలయంలోకి అడుగు పెట్టగానే పరమేశ్వరునికంటే ముందుగా నందినే దర్శించు కుంటాం. కొందరు నంది రెండు కొమ్ముల మధ్య నుంచీ పరమేశ్వరుని చూస్తే, మరికొందరు ఆయన చెవిలో తమతమ అభీష్టాలని చెప్పుకొంటారు. నంది పరమేశ్వరునికి ద్వార పాలకుడు కాబట్టే ఆయనకి అంత ప్రాముఖ్యత. పరమేశ్వరుడికి అనుంగు భక్తుడు నందీశ్వరుడు. అందుకనే ఆలయకారకుడు నందిని తన వాహనంగా చేసుకున్నాడు. ప్రతి శివాలయంలోనూ శివ లింగానికి ఎదురుగా నంది విగ్రహముంటుంది.ఆలయం లోని మూలవిరాట్టు దర్శనం చేసుకొనే సమయంలో మనస్సుని భగవంతునిపై కేంద్రీకరించాలి. అందుకే గరాలేయంలో చాలా చిన్న అఖండదీపారాధన మాత్రమే వాడతారు. మరే ఇతర దేవాలయాలలోనూ లేని విధంగా శివాలయంలో మాత్రమే నంది కొమ్ముల మధ్య నుంచి శివలింగాన్ని చూస్తారు. సాధారణంగా శివాలయానికి వెళ్ళినప్పుడు మనం ఆలయానికి ప్రదక్షిణ చేసి పరివార(ఇతర) దేవతల దర్శనం చేసి పరమశివున్ని దర్శించుకుంటాము. కొందరు భక్తులు నందీశ్వరునికి నమస్కరించి వెళ్ళిపోతారు. కానీ అది అసంపూర?ం దర్శనం అని శాస్త్రాలుచెబుతున్నాయి.

పరమశివుడు ఏశివుని ఆలయంలో అయిన శివలింగ రూపంలో ఉంటాడు. అంటే ఇతర దేవతలలాగ కరచర నాదులు (విగ్రహ రూపం) లేకుండా లింగాకారంగా ఉండే సాకార స్వరూపం. విగ్రహ రూపంలో ఉండే భగవంతుని స్వరూపంను మనస్సు వెంటనే గ్రహించగలదు కానీ, లింగ రూపంలో ఉన్న పరమశివుడిని చూస్తూ స్వామినిజ రూపాన్ని దర్శించడానికి ద ృష్టినిమనస్సు పై కేంద్రీక ృతం చేయాలి.

అందుకే ఎప్పుడూ పరమ శివుడి ముందు ఉండే నంది శ ృంగము (కొమ్ముల) నుంచి శివలింగాన్ని చూస్తూ ద ృష్టిని మనస్సు పై కేంద్రీకరించి దర్శనం చేసుకోవాలి. నంది యొక్క ప ృష్ఠ భాగంను నిమురుచూ, శ ృంగముల మధ్య నుంచి స్వామిని దర్శించుకోవడం వలన నంది యొక్క అనుగ్రహం కూడా కలిగి మంచి ఫలితాలు కలుగుతాయి. అంతే కాకుండా నంది చెవులలో కోరికలు చెప్పే విధానంలో కూడా ఒక పద్ధతి ఉంది.కుడిచేతిని నందీశ్వరుని చెవికి అడ్డంగా పెట్టి, నెమ్మదిగా గోత్రము, పేరు, కోరిక చెప్పడం మంచిది. తర్వాత పరమ శివాలయంలో ఇచ్చిన పుష్పాన్ని నందివద్ద పెట్టాలి. గురు, శిష్యుల మధ్య ఎవరూ వెళ్లకూడదు. అందుకనే నంది విగ్రహం పైన కొమ్ముల మధ్య నుంచి శివదర్శనం చేసుకోవాల్సివుంటుంది. శంభుడు త్రినేత్రుడు. ఆయన త్రినేత్రం తెరిస్తే సకలా చరాచర జగత్తు తల్లడిల్లుతుంది అందుకనే నేరుగా శివుని ముందుకువెళ్ళ కూడదని పెద్దలు చెబుతారు. దీంతో ముందుగా ఆయన వాహనమైన నంది కొమ్ములపై వేళ్లను ఆనించి దర్శనం చేసుకున్న తర్వాత మందిరం లోపలికి



వెళ్లాలి. దీన్నే శ ృంగ దర్శనం అంటారు. రాశి చక్రంలోని మిథునరాశి గౌరీశంకర స్వరూపం. వ ృషభ రాశి నందిశ్వరరూపం. రాశి చక్రం ఉదయించే సమయంలో వ ృషభరాశి, మిథున రాశి కిందుగా, అస్తమించే సమయంలో మిథునరాశి, వ ృషభరాశి కింద గాను ఉంటుంది. ఆకారణం వలనే శివుడు వ ృషభవాహనుడు, వ ృషభధ్వజుడు అయ్యాడు. వ ృషభం (నందీశ్వరుడు) యొక్క వ ృషభ బాగాన్ని స్ప ృషిస్తూ శివుని దర్శించటం వల్ల విధివిహితం. శివుని ఆలయంలో నందికొమ్ముల మధ్య నుంచి శివున్ని దర్శించిన వారికీ కైలాసప్రాప్తి కలుగుతుందని శివపురాణలు పేర్కొంటున్నాయి.

## నంద్యాల 4 వ వార్డు లో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన మంత్రి ఫరూక్



**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 09 . (నంది పత్రిక ):**నంద్యాల పట్టణంలోని 4వ వార్డు నందు 4 వ వార్డు టిడిపి ఇంచార్జ్ షేక్ మజీద్ ఏర్పాటుచేసిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ హాజరై తన చేతులా మీదుగా పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం లాగా ఎవరి ఫోటో వేయకుండా కేవలం ఆంధ్రప్రదేశ్ అధికారిక ముద్రణ మాత్రమే వేసి స్మార్ట్ కార్డును పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ స్మార్ట్ కార్డ్ వల్ల రేషన్ సమాచారం మన మొబైల్ లోనే చూసుకోవచ్చు నెలనెలా రేషన్ పంపిణీ ఏ విధంగా తీసుకున్నామో ఎప్పటికప్పుడు మనం తెలుసుకోవచ్చు అని ప్రజలకు తెలియజేయడం జరిగిందని ప్రజలు ఈ సదావకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నంద్యాల మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ రంగ ప్రసాద్ , సుబ్బ లక్ష్మయ్య , పబ్బతి వేణు , పల్లె వెంకటసుబ్బయ్య , బింగుమల్లె శ్యాంసుందర్ గుప్తా , రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు ఉస్మాన్ , సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ లక్ష్మీ వరప్రసాదరావు , సచివాలయ సిబ్బంది , అధికారులు పాల్గొన్నారు



# పంటల నమోదుకు గడువు ఈనెల 25 వరకు పొడిగింపు

### రైతులు తప్పనిసరిగా నమోదు చేసుకోవా

### మండల వ్యవసాయాధికారి ఇ. సుధాకర్

**శిరివెళ్ళ(నంది పత్రిక)** రైతుల సౌకర్యార్థం ప్రభుత్వం పంట సాగు నమోదుకు గడువును ఈనెల 25 వరకు పొడిగించింది అని శిరివెళ్ళ మండల వ్యవసాయాధికారి ఇ. సుధాకర్ ప్రకటించారు. ఇప్పటివరకు మండల వ్యాప్తంగా 80 శాతం పంట నమోదు పూర్తయిందని , మిగిలిన రైతులు తమ రైతు సేవా కేంద్రాలను సంప్రదించి గడువులోగా తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

**పంట నమోదు వల్ల లాభాలు** ప్రభుత్వం అందించే రాయితీలు.. పంట భీమా సౌకర్యం.. ప్రభుత్వ పంట కొనుగోళ్లలో అర్హత..భవిష్యత్‌లో వ్యవసాయ సబ్సిడీలు పొందే అవకాశం..



**కౌలు రైతులకు సూచన** కౌలు రైతులు తప్పనిసరిగా కౌలుదారు కార్డులు తీసుకోవాలని ఏఓ సుధాకర్ సూచించారు. సంబంధిత వీఆర్వో లేదా రైతు సేవా కేంద్రాన్ని సంప్రదిస్తే కౌలుదారు కార్డులు వెంటనే మంజూరు చేయబడతాయని తెలిపారు.

**ఖరీఫ్ సీజన్ భూముల నమోదు** ప్రస్తుతం సాగు చేయని భూములు , పంటలకు అనువుకాని భూములు కూడా ప్రత్యేకంగా నమోదు చేయబడుతున్నాయని మండల వ్యవసాయాధికారి సుధాకర్ వివరించారు. ఈ వివరాలు ఇవ్వడం ద్వారా ప్రభుత్వానికి భూముల వినియోగంపై ఖచ్చితమైన సమాచారం అందుతుందని తెలిపారు.

**మండల వ్యవసాయాధికారి ఇ. సుధాకర్ వ్యాఖ్యలు**ప్రభుత్వం రైతు సంక్షేమమే లక్ష్యంగా పలు పథకాలు అమలు చేస్తోంది. ఏ.ఓ సుధాకర్‌ప్రతి రైతు పంట నమోదు చేయించుకోవడం ద్వారా భీమా , రాయితీలతో పాటు భవిష్యత్ పథకాలకు అర్హత పొందుతారు.ఏ.ఓ సుధాకర్.

## అర్బన్ పబ్లిక్ హెల్త్ సెంటర్ లో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్



**బేతంచెర్ల అక్టోబర్ 9 ( నంది పత్రిక ).** సూపర్ జి ఎస్ టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా బేతంచెర్ల పరిధి లోని అర్బన్ పబ్లిక్ హెల్త్ సెంటర్ నందు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో కమిషనర్ డి హరి ప్రసాద్ మరియు డాక్టర్లు ఆశా వర్కర్లు నగర పంచాయతీ కార్యాలయ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది..

# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్" అవగాహన కార్యక్రమం






**కర్నూలు నంది పత్రిక.....** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల నందు మందులు మరియు వైద్య పరికరాలపై తగ్గిన ఆంధ్రప్రదేశ్ "సూపర్ %+ూ% సూపర్ సేవింగ్స్" పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ రోజు ఆసుపత్రి అడిషనల్ డిఎంఈ సూపరిండెండెంట్, డాక్టర్ కే వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు అవగాహన ర్యాలీ మరియు ధన్వంతరి కానారేన్స్ హాల్‌లో సమావేశం నిర్వహించారు.ఆసుపత్రి ఇంచార్జి ఎస్ఆర్ఎంఓ డాక్టర్ వెంకటరమణ మరియు అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యశాల సిబ్బంది, వైద్య విద్యార్థులు, నర్సింగ్ సిబ్బంది, ఆఫీస్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు. ఈ అవగాహన ర్యాలీ ద్వారా ప్రజలకు తక్కువ జీఎస్టీతో అందుబాటులో ఉన్న మందులు, వైద్య పరికరాలు మరియు ఆరోగ్య సేవలపై పూర్తి అవగాహన కల్పించబడింది. ఆసుపత్రి ఇంచార్జి ఎస్ఆర్ఎంఓ డాక్టర్ వెంకటరమణ ప్రభుత్వం ఆరోగ్య రంగంలో ప్రజలపై ఆర్థిక భారం తగ్గించేందుకు, తక్కువ జీఎస్టీ విధానాన్ని ప్రవేశపెట్టడం ప్రజలకు ఎంతో మేలు చేస్తుంది అని తెలిపారు. వైద్య అవసరాలకు ఉపయోగించే ఆక్సిజన్ ధర సర్జికల్ పరికరాలు, డయాగ్నొస్టిక్ టూల్స్, ఆర్థోపెడిక్ పరికరాలు వంటి వాటిపై పన్ను తగ్గడం ద్వారా వ్యక్తిగత ఆరోగ్య మరియు జీవిత బీమా పాలసీలపై జీఎస్టీ తగ్గడంతో రోగులకు వైద్య ఖర్చులు తగ్గుతాయి. ఈ జీఎస్టీ ద్వారా భారీ ఊరట లభిస్తుందని అన్నారు.

**అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం** మందులు మరియు వైద్య పరికరాలపై తగ్గిన ఆంధ్రప్రదేశ్ "సూపర్ %+ూ% సూపర్ సేవింగ్స్" పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం సూపర్ జీఎస్టీ ద్వారా వైద్య పరికరాలు మరియు మందులు కొనడానికి ప్రజలకు భారం తగ్గడానికి ముఖ్య ఆరోగ్య బీమాపై ఆదా : వ్యక్తిగత ఆరోగ్య బీమా పాలసీలకు జీఎస్టీ నుండి పూర్తి మినహాయింపు లభించడంతో, బీమా ప్రీమియంలు గణనీయంగా తగ్గుతాయి. ఇది చాలా కుటుంబాలకు పెద్ద ఆర్థిక భారాన్ని తగ్గిస్తుంది అని అన్నారు.మందుల ధరలు తగ్గుదలతో అత్యవసర మరియు ప్రాణాధార మందులపై జీఎస్టీని తగ్గించడం వల్ల రోగుల వైద్య ఖర్చులు గణనీయంగా తగ్గుతాయి అని అన్నారు. వైద్య పరికరాల ధరలు తగ్గుదలతో వైద్య పరికరాలు మరియు రోగ నిర్ధారణ కిట్లపై పన్ను తగ్గించడం వల్ల ఆసుపత్రులు మరియు రోగులకు ప్రయోజనం చేకూరుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమానికి డిప్యూటీ సిఎస్ఆర్ఎంఓ, డా.పద్మజ, అసోసియేట్ ప్రొఫెసర్, డా.శివ బాల, అసిస్టెంట్ ప్రొఫెసర్, డా.కిరణ్ కుమార్, మెడికల్ స్టోర్ ఆఫీసర్, డా.శారద, నర్సింగ్ సూపరిండెండెంట్, సావిత్రిబాయి, ఆసుపత్రి సిబ్బంది మరియు నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏపీఎస్ఆర్టీసీ అర్థం తెలుసా.?






**మంత్రాలయం అక్టోబరు09 (నందిదినపత్రిక ప్రతినిధి)** నేడు ఏపీఎస్ఆర్టీసీ నిర్వచనం మారింది. 'ఏ' అనగా ఆడపడుచులు, 'పి' అనగా పైసా ఖర్చులేకుండా, 'ఎస్' అంటే సంతోషంగా, 'ఆర్' అనగా తిరిగే ప్రయాణ సౌకర్యం.'సి' అంటే సీఎం కల్పించారని నిర్వచనం.

# నంద్యాల జిల్లా ఎస్సీ సెల్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం




**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 09 . (నంది పత్రిక ):**వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి అధ్యక్షతన, నంద్యాల జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు తిరుపతి ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా ఎస్సీ సెల్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమంలో నంద్యాల జిల్లా వైఎస్సార్ సీపీ పరిశీలకురాలు ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి, మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, నందికొట్కూరు వైసీపీ ఇంచార్జి డాక్టర్ దార సుధీర్ కుమార్, హాజరయ్యారు. ముఖ్య అతిథిగా ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు సుధాకర్ బాబు పాల్గొన్నారు. ముందుగా డా. అంబేద్కర్, జగ్జీవన్ రామ్, డా. వైఎస్సార్ చిత్ర పటాలకు పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు.ఈ సందరరేగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ కల్పలత రెడ్డి, డా. సుధీర్ కుమార్, రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు సుధాకర్ బాబు, ఉపాధ్యక్షుడు కనక రాజు, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు మాట్లాడుతూ... రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో బలమైన సామాజిక వర్గంగా ఉన్న ఎస్సీ వర్గాన్ని అభివ ృద్ధి చేసేందుకు, రాజకీయంగా సముచిత స్థానాన్ని కల్పించిన వైఎస్సార్ సీపీ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని బలపరిచేందుకు, మరో సారి జగన్ మోహన్ రెడ్డి ని సీఎం గా చేసుకొనేందుకు ప్రతి ఒక్క ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారు సైనికుల్లా పనిచేసి విజయానికి క ృషి చేయాలని కోరారు. ఎన్నికల్లో చంద్ర బాబు నాయుడు కూటమి నేతల మోసపు హామీలను, బూటకపు వాగ్దానాలను నమ్మి అధికారం కట్టబెట్టామని తెలిపారు. రాష్ట్రంలో డా.అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అమలు చేయటం లేదని, రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలపై, దళితులపై దౌర్జన్యాలు, అక్రమ కేసులు నమోదు చేశారని విమర్శించారు. చంద్రబాబు నాయుడు దళిత వ్యతిరేకి అని, దళితులుగా ఎవరైనా పుట్టాలని కోరుకుంటారా అని దళితులను అవమానకరంగా వ్యాఖ్యలు చేయడం దళితులు గ్రహించాలని కోరారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి నా ఎస్సీ, నా ఎస్టీ4, నా బీసీ, నా మైనార్టీ ప్రజలు అంటూ తన స్వంత కుటుంబంలా చూశారని తెలిపారు. అధికారంలో ఉన్న కాలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ ల ఆర్థికాభివ ృద్ధికి నవరత్నాలు అనే గొప్ప సంక్షేమ పథకాలు అమలు చేశారని పెద్దపీట వేశారని పేర్కొన్నారు. మహానేత డాక్టర్ వైయస్ఆర్ రైతులకు, అణగారిన వర్గాలకు విద్య అందించాలని ఉన్నత చదువులు చదివేందుకు ఫీజ్ రీయింబర్స్ మెంట్, పేదలకు కార్పోరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించేందుకు ఆరోగ్య శ్రీ సేవలు అందించారని చెప్పారు. తండ్రికి తగ్గట్టుగా తనయుడు జగన్మోహన్ రెడ్డి మరో పదడుగులు ముందుకు వేస్తూ పేదలకు దళితులకు, బడుగు బలహీన వర్గాలకు చేరువగా రాజ్యాధికారం చేశారని గుర్తుకు చేశారు. రాష్ట్రం లోని ఎస్సీలు అందరూ ఐక్యంగా ముందుకు వచ్చి జగనన్న దళిత ఫోర్స్ లో చేరాలని, ఆత్మవిశ్వాసంతో ముందుకు వచ్చి పోరాడాలని పిలుపు నిచ్చారు. వైఎస్సార్ సీపీ పార్టీ విజయానికి బలమైన సైనికుల్లా పనిచేసి సీఎం గా జగన్ మోహన్ రెడ్డిని అధికారంలోకి వచ్చేందుకు క ృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కనక లావణ్య, నంద్యాల ఎస్సీ సెల్ అధ్యక్షుడు నాగేశ్వర రావు, నందికొట్కూరు ఎస్సీ సెల్ అధ్యక్షుడు పుల్లయ్య, బనగానపల్లె ఎస్సీ సెల్ అధ్యక్షుడు సత్యం, శ్రీశైలం అధ్యక్షుడు జయపాల్, డోన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, పాణ్యం హేమలత, గోస్పాడు మండల అధ్యక్షుడు ఆర్థర్ సైమన్ ,నంద్యాల మండలధ్యక్షుడు శెట్టి ప్రభాకర్, వైస్ చైర్మన్ పామ్ షావలి, ఎస్సీ సెల్ నేతలు మద్దయ్య, యోబు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అనీల్ అమ ృత రాజ్, సునీత అమ ృత రాజ్, చాణక్య రాజు, కౌన్సిలర్ మేస చంద్ర శేఖర్, మండల %ాజ% సెల్ అధ్యక్షులు మరియు %ాజ% విభాగానికి సంబంధించిన ప్రజా ప్రతినిధులు మరియు %ాజ% విభాగానికి సంబంధించిన సీనియర్ నాయకులు హాజరయ్యారు.



## నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేసిన జనసేన పార్టీ సీనియర్ నాయకులు

### – పెసరాయి చాంద్ బాషా

**శిరివెళ్ళ: (నంది పత్రిక)** సిరివెళ్ల మండల కేంద్రంలో దేగలపేట ఒకటో వార్డులో ఐదవ నెంబర్ రేషన్ షాపు డీలర్ షేక్ జాని బాబు, సచివాలయం కార్యదర్శి ఉద్యోగి(మహిళా పోలీస్) ఎస్ షాహీన్ బి తో కలిసి జనసేన పార్టీ సీనియర్ నాయకులు పెసరాయి చాంద్ బాషా ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు.ఈ సందరరేగా జనసేన పార్టీ నాయకులు పెసరాయి చాంద్ బాషా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రజల సంక్షేమం కోసం ఎన్నో కొత్త పథకాలను తీసుకొచ్చి అమలు చేస్తున్నామని తెలిపారు. మెగా డీఎస్సీ, "దీపం" పథకం, "తల్లికి వందనం", "స్త్రీ శక్తి", "అన్నదాత సుఖీభవ" వంటి పథకాల ద్వారా మహిళలు, రైతులు, పేద కుటుంబాలందరికీ ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. ఈ స్మార్ట్ రేషన్ కార్డులలో సీఎం మంత్రి లాంటి నాయకుల ఫోటోలు లేకుండా ప్రభుత్వ రాజముద్రతో కార్డులు పంపిణీ చేయడం హర్షణీయం అని అన్నారు. ఇప్పుడు అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా మరింత పారదర్శకతతో, వేగవంతంగా సంక్షేమ పథకాల ప్రయోజనాలు లబ్ధిదారుల దాకా చేరుతాయని పేర్కొన్నారు. "ఆర్థికంగా ఎన్నో సవాళ్లు ఉన్నప్పటికీ, అభివ ృద్ధి %--% సంక్షేమమే కూటమి ప్రభుత్వం ధ్యేయమని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ క ృషి చేస్తున్నారని పేర్కొన్నారు.



## శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలకు మెంటర్ ఇన్స్టిట్యూట్‌గా గుర్తింపు




**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 09 . (నంది పత్రిక ):** నంద్యాల (స్వయంప్రతిపత్తి)లోని శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల, ప్రధాన్ మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా చొరవ కింద కర్నూలు జిల్లాలోని ఆరు పాఠశాలలకు మెంటర్ ఇన్స్టిట్యూట్‌గా గుర్తింపు పొందడం ద్వారా మరో మైలురాయిని సాధించింది. ఈ ప్రతిష్టాత్మక గుర్తింపు ఆవిష్కరణ, విద్యా నైపుణ్యం మరియు సమాజ అభివృద్ధిని పెంపొందించడంలో సంస్థ యొక్క నిరంతర నిబద్ధతను హైలైట్ చేస్తుంది. కళాశాల సంస్థ యొక్క ఇన్నోవేషన్ కౌన్సిల్ వారి స్థిరమైన ప్రయత్నాలు మరియు ఐఐసీ కార్యకలాపాలను విజయవంతంగా సమర్పించడం ద్వారా ఈ విజయంలో ముఖ్యమైన పాత్ర పోషించింది. శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు మరియు విద్యార్థులు వారి అమూల్యమైన మద్దతు మరియు సహకారానికి అన్ని ఐఐవి కోఆర్డినేటర్లు మరియు వాటాదారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. వి. సుబ్రమణ్యం మరియు డీన్ డాక్టర్ జి. సౌమ్య ఈ చొరవకు మార్గనిర్దేశం చేయడంలో మరియు మద్దతు ఇవ్వడంలో కీలక పాత్ర పోషించారు, ఈ సంస్థ ఆవిష్కరణ మరియు నాణ్యమైన విద్య వైపు పాఠశాలలను ప్రేరేపించడం మరియు మార్గనిర్దేశం చేయడం కొనసాగించేలా చూసుకున్నారు. ప్రధాన్ మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా చొరవ కింద లభించిన ఈ గుర్తింపు, జ్ఞానాన్ని పంచుకోవడం మరియు మార్గదర్శకత్వం ద్వారా విద్యా నైపుణ్యాన్ని ప్రోత్సహించడం మరియు సమాజ పురోగతికి అర్థవంతంగా దోహదపడాలనే శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల దార్శనికతను బలోపేతం చేస్తుంది.

## విద్యార్థులు మల్టీనేషనల్ కంపెనీలలో ఉద్యోగావకాశాలు పొందే అవకాశం




**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 09 . (నంది పత్రిక ):** రామకృష్ణ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి), నంద్యాల లో కన్సర్టాక్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో ఇంటర్న్‌షిప్-కమ్-ప్లేస్‌మెంట్ డ్రైవ్ కు ఎంపిక అయిన 21 మంది విద్యార్థులు శ్రీ రామకృష? డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి), నంద్యాలలో కన్సర్టాక్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో ఇంటర్న్‌షిప్-కమ్-ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కళాశాల గౌరవాధ్యక్షులు డా. జి. రామకృష? రెడ్డి, అకడమిక్ డీన్ ఏ.ఎస్. ప్రగతి రెడ్డి, ప్రిన్సిపల్ డా. కె.బి.వి. సుబ్బయ్య హాజరయ్యారు. కంపెనీ తరపున మేనేజర్ వై. సాయిబాబు, కంపెనీ ప్రతినిధులు శ్రీకాంత్, రామలక్ష్మి, వాణీప్రియ, సరిత పాల్గొన్నారు. ఈ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లో మొత్తం 124 మంది విద్యార్థులు పాల్గొనగా, మొదటి రౌండ్‌లో 40 మంది అర్హత సాధించి, చివరగా 21 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఎంపికైన వారికి వార్షిక వేతనం రూ.1.7 లక్షలు ం ఇన్సెంటివ్స్, అలాగే డిన్నర్ మరియు స్నాక్స్ సదుపాయం కూడా కల్పించబడింది. ఈ సందర్భంగా కళాశాల అధ్యక్షులు డా. జి. రామకృష? రెడ్డి మాట్లాడుతూ, "ఇటువంటి ప్లేస్‌మెంట్ డ్రైవ్‌లలో పాల్గొని విద్యార్థులు తమ ప్రతిభను చాటుకోవాలి. ఇవి విద్యార్థుల వ్యక్తిగత అభివృద్ధికి, కుటుంబ ఆర్థిక స్థితి మెరుగుపరచడానికి, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవడానికి దోహదపడతాయి" అని అన్నారు. అకడమిక్ డీన్ ఏ.ఎస్. ప్రగతి రెడ్డి మాట్లాడుతూ, "ఇలాంటి డ్రైవ్‌లలో పాల్గొనడం ద్వారా విద్యార్థులు స్టేజ్ ఫియర్‌ని తగ్గించుకోవచ్చు. ఈ అనుభవం భవిష్యత్ ఇంటర్వ్యూలలో వారికి ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది" అని పేర్కొన్నారు. ప్రిన్సిపల్ డా. కె.బి.వి. సుబ్బయ్య మాట్లాడుతూ, "ఈ ప్లేస్‌మెంట్ డ్రైవ్ ద్వారా విద్యార్థులు మల్టీనేషనల్ కంపెనీలలో ఉద్యోగావకాశాలు పొందే అవకాశం పెరుగుతుంది. మా కళాశాల విద్యార్థుల కెరీర్ అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తుంది" అని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్లేస్‌మెంట్ అధికారులు డా. యు.వి.ఎస్. కుమార్ మరియు కె.ఎస్. కుమార్ సమన్వయం చేశారు.




## ఆకాశానంటుతున్న వైద్య ఖర్చులు - సామాన్యులు బెంబేలు

తెలంగాణ రాష్ట్రంలో నివసించే ప్రతి కుటుంబం ఏటా సగటున సుమారు రూ. 4,825 కోట్లు కేవలం వైద్య చికిత్సల కోసమే వెచ్చిస్తున్నాయనే నివేదికలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ భారీ మొత్తం దాదాపుగా పూర్తిగా నేరుగా జేబు నుండి ఖర్చు రూపంలో, ముఖ్యంగా ఆసుపత్రుల్లో చికిత్స కోసం జరుగుతోంది. ఈ పరిస్థితి రాష్ట్రంలో ప్రజారోగ్య పరిరక్షణలో ప్రభుత్వ వైఫల్యాన్ని, మరియు ప్రజలు ప్రైవేట్ వైద్య రంగంపై అధికంగా ఆధారపడవలసిన దుస్థితిని స్పష్టంగా తెలియజేస్తోంది. ఈ మొత్తం వ్యయంలో గ్రామీణ ప్రాంతాల కుటుంబాల వాటా మరింత అధికంగా ఉంది. గ్రామాల్లో సరైన ప్రాథమిక ఆరోగ్య సేవలు అందుబాటులో లేకపోవడం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య నిపుణులు, అవసరమైన మందులు సక్రమంగా లభించకపోవడం వంటి అంశాలు, సామాన్య ప్రజలను పట్టణాల్లోని ఖరీదైన ప్రైవేట్ వైద్యశాలల వైపు పరుగులు తీయిస్తున్నాయి. ఈ ఆర్థిక భారం లక్షలాది కుటుంబాలను అప్పుల ఊబిలోకి నెట్టివేస్తూ, వారి ఆర్థిక స్థిరత్వాన్ని దెబ్బతీస్తోంది. ప్రైవేట్ వైద్యశాలల్లో చికిత్స ఖర్చు అపారంగా ఉండటం వల్ల సామాన్య కుటుంబాల జీవన ప్రమాణం తీవ్రంగా దిగజారుతోంది. ఈ సమస్య కేవలం ఆర్థిక భారం మాత్రమే కాదు. ఇది ఆరోగ్య రంగంలోని అసమానతలను కూడా బట్టబయలు చేస్తోంది. ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థపై సరైన పెట్టుబడులు లేకపోవడం, పేదలకు నాణ్యమైన వైద్యం అందుబాటులో లేకుండా పోవడం వంటి అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. అందరికీ ఆరోగ్యం అనే లక్ష్యం కేవలం నినాదంగా మిగిలిపోకుండా, ఆచరణలో నిజం కావాలంటే, ప్రజారోగ్య రంగాన్ని యుద్ధ ప్రాతిపదికన బలోపేతం చేయాలి. ఈ విపత్కర పరిస్థితిని తగ్గించేందుకు ప్రభుత్వం పలు కీలక చర్యలు తక్షణమే చేపట్టాలి. మండల, జిల్లా స్థాయిల్లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులను ఆధునీకరించి, వాటి సేవలను మెరుగుపరచాలి. వైద్య సిబ్బంది నియామకం, అత్యాధునిక సదుపాయాల కల్పన, మరియు మందుల సక్రమ పంపిణీ వంటి అంశాలపై పట్టు సాధించాలి. నాణ్యమైన వైద్యం అందరికీ సులభంగా, ఉచితంగా అందేలా చూడాలి. ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ వంటి ఆరోగ్య బీమా పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలి. ఈ పథకాల గురించి గ్రామీణ, పట్టణ పేద ప్రాంతాల ప్రజల్లో అవగాహన పెంపొందించాలి, తద్వారా వారు చికిత్స ఖర్చుల భారాన్ని తగ్గించుకోగలుగుతారు. రాష్ట్ర బడ్జెట్‌లో ఆరోగ్య రంగానికి మరింత నిధులు కేటాయించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆధునీకరించాలి. వీటిని ప్రజలకు తొలి వైద్య కేంద్రాలుగా మార్చాలి. ముఖ్యంగా, ప్రైవేట్ ఆసుపత్రుల్లో అధిక వసూలు చేసే ధోరణిపై నియంత్రణ విధించేందుకు కఠినమైన చట్టపరమైన వ్యవస్థను బలోపేతం చేయాలి. చివరగా, ప్రజలలో ఆరోగ్య జాగ్రత్తలు, వ్యాధుల నివారణ గురించి అవగాహన కల్పించేందుకు ఆరోగ్య శిబిరాలు, ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వైద్య ఖర్చులను ప్రాథమిక దశలోనే తగ్గించే ప్రయత్నం చేయాలి. ప్రస్తుతం తెలంగాణ కుటుంబాలు ఎదుర్కొంటున్న వైద్య ఖర్చుల భారం ఒక తీవ్రమైన సామాజిక సంక్షోభాన్ని సూచిస్తోంది. ఈ భారం కారణంగా దారితీస్తున్న అప్పులు, ఆర్థిక అస్థిరత ప్రజల జీవన ప్రమాణాన్ని పూర్తిగా దిగజార్చుతున్నాయి. ప్రజల ఆరోగ్య హక్కు నిజంగా వాస్తవరూపం దాల్చాలంటే, ప్రభుత్వం అందుబాటులో ఉండే, నాణ్యమైన ప్రజారోగ్య సేవలపై పూర్తి దృష్టి పెట్టాలి. అదే సుస్థిర సంక్షేమ పాలనకు నిజమైన ఉదాహరణగా నిలుస్తుంది. (సి.హెచ్.ప్రతాప్)

## శరీర నిర్మాణ శాస్త్రవేత్త, వైద్యుడు గాబ్రియల్ ఫెలోపియో సేవలు చిరస్మరణీయం

**ప్రజలందరు స్వచ్ఛంద్ర పై ,వాతావరణ కాలుష్యం పై, ఆరోగ్యం, పై అవగాహన కల్గి డండాలి**
**ప్రతిఒక్కరు మొక్కలు నాటి మహావృక్షాలుగా చేసి, ప్లాస్టిక్ ని వాడకుండా వాతావరణ కాలుష్యాన్ని నివారించాలిలి**
**కర్నూల్( డి ఎం హెచ్ ఓ ) జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి శాంతి కళ సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి**

**కర్నూలు నంది పత్రిక.....** ప్రపంచ ప్రసిద్ధిచెందిన శరీర నిర్మాణ శాస్త్రవేత్త, వైద్యుడు గాబ్రియల్ ఫెలోపియో వర్ధంతి సందర్భంగాకర్నూల్ పట్టణంలోని డిఎంహెచ్ఓ ఆఫీస్ నందు కర్నూల్ డీఎంహెచ్ఓ డాక్టర్ పి శాంతి కళ అధ్యక్షతన సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో ప్రపంచ ప్రసిద్ధిచెందిన శరీర నిర్మాణ శాస్త్రవేత్త, వైద్యుడు గాబ్రియల్ ఫెలోపియో వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు. వారిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ డాక్టర్ నాగప్రసాద్ ,ఎన్సీడీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మహేష్ మహేశ్వర ప్రసాద్, ఎస్ఓ హేమ సుందర్ ,డి డెమో ప్రకాష్ రాజ్, హెల్త్ ఎడ్యుకేటర్ పద్మావతి డి ఎం హెచ్ ఓ ఆఫీస్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ పి శాంతి కళ సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూమన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని డీఎంహెచ్ఓ డాక్టర్ పి శాంతి కళ సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు




ఫెలోపియస్ గా ప్రసిద్ధిచెందిన గాబ్రియల్ ఫెలోపియో1523 లో జన్మించారు. ప్రపంచ ప్రసిద్ధిచెందిన శరీర నిర్మాణ శాస్త్రవేత్త, వైద్యుడు. ఇతడు 16వ శతాబ్దపు ఇటలీ దేశానికి చెందిన వారు. ఫెలోపియన్ నాళాలు స్త్రీ జననేంద్రియ వ్యవస్థలో ఒక భాగము. ఈ నాళాలు అండాశయం నుండి గర్భకోశం వరకు వ్యాపించి ఉంటాయి. ఇటలీకి చెందిన వైద్య శాస్త్రవేత్త గాబ్రియల్ ఫెలోపియో పేరుమీద వీటికి నామకరణం జరిగింది. ఈయన 9 -10-1562 దివంగతులయ్యారు. ఇటువంటి మహానుభావులను ఎల్లవేళల స్మరించుకుంటూ దేశంలోని విద్యార్థులందరూ సమాజసేవ లో భాగస్వాములై దేశానికి సేవ చెయ్యాలని ,డీఎంహెచ్ఓ డాక్టర్ పి శాంతి కళ సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు .అలాగే ప్రజలందరు ఆరోగ్యం,కాలుష్యం పై అవగాహణ కలిగించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతను ప్రతి ఒక్కరు పాటించాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల దోమలు వృద్ధి చెందకుండా దోమకాటు నుంచి వచ్చేవిష జ్వరాల నుంచి కాపాడుకోవచ్చని తెలియజేశారు. వాతావరణ కాలుష్యాన్ని నివారించడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై గాలిలో ఆక్సిజన్ శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలి. వాతావరణ కాలుష్యానికి హానికరమైన ప్లాస్టిక్ నిరోధించాలి. ప్లాస్టిక్ ని వాడకుండా మన ఆరోగ్యాలు మనమే కాపాడుకోవాలి. విరివిగా మొక్కలు నాటి మహావృక్షాలుగా తయారు చేసి వాతావరణ కాలుష్యాన్ని నివారించి ఓజోన్ పరిరక్షణ - ఓజోన్ పొరను రక్షించుకోవాలని తెలిపారు. ,నీటిని వృధా చేయకుండ జల సంక్షోభాన్ని అరికట్టాలని, విద్యార్థులు అనవసరంగా స్మార్ట్ ఫోన్ ఎక్కువ వాడకుడదని తెలియజేశారు. ఆరోగ్యం పై జాగ్రత్తగా ఉండాలని వైద్యనిపుణులను సంప్రదించకుండా నొప్పులు మాత్రలు వాడరాదు. చేతులు శుభ్రంగా కడుక్కోవాలని , తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు ముక్కునోటికి చేతిరుమాలు అడ్డం పెట్టుకోవాలని,నీళ్ళు శరీరానికి తగ్గట్టుగా త్రాగాలని, ముఖ్యంగా పిల్లలు జంక్ ఫుడ్ తినరాదని, తగిన సమయం నిద్రపోవాలని, బహిరంగ ప్రదేశాలలో ఉమ్మి వేయకూడదని, జ్వరం వచ్చిందంటే ప్రభుత్వ వైద్యశాలలో వైద్యనిపుణులను సంప్రదించి చికిత్స చేయించుకోవాలని తెలిపారు.

## మండలంలో మోస్తారు వర్షం

### -భయాందోళనలో మొక్కజొన్న రైతన్నలు



**కొత్తపల్లి - నంది పత్రిక :** మండలంలోని నందికుంట, దుద్యాల, బావాపురం, ఎం.లింగాపురం, గోకవరం, శివపురం, ఎదురుపాడు, కొక్కెరంచ గ్రామాలతో పాటు కొత్తపల్లి మండల కేంద్రంలో గురువారం సాయంత్రం మోస్తారు వర్షం కురిసింది. దీంతో మొక్కజొన్న రైతన్నలు భయాందోళనకు గురి అవుతున్నారు. ఇప్పుడిప్పుడే మొక్కజొన్న పంటల కాలం పూర్తి అవ్వడంతో రైతన్నలు కోతలు మొదలు పెట్టారు. కోసుకున్న మొక్కజొన్న దాన్యాన్ని ఖాళీ ప్రదేశాల్లో అన్నదాతలు ఆరబోసుకున్నారు. వర్షం రావడంతో ఎక్కడ వర్షం పాలుఅవుతాయోనని ఆందోళన చెంది టార్పలిన్ పట్టలను కప్పుకొని దాన్యాన్ని కాపాడుకొనే ప్రయత్నం చేస్తున్నారు. ఏది ఏమైన ఈ అకాల వర్షంతో చేతికందే మొక్కజొన్న పంటకాస్తా వర్షం పాలు అవుతుందేమోనని కర్షకులు భయపడుతున్నారు.

## ప్రధాని బహిరంగ సభకు మెప్మా సభ్యులు తరలిరావాలి

### మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ జి.శ్రీనివాసులు





**కర్నూలు నంది పత్రిక...** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ నెల 16వ తేదీన నంద్యాల రోడ్డులోని రాగమయూరి గ్రౌండ్స్ వద్ద నిర్వహించనున్న బహిరంగ సభకు సంబంధించి తీసుకోవలసిన ఏర్పాట్లపై, మెప్మా ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో కర్నూలు నగర పాలక సంస్థ పరిధిలోని ఆర్‌పీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ మాట్లాడుతూ.. బహిరంగ సభకు మెప్మా గ్రూప్ మహిళలను విస్తృతంగా సమీకరించాలని ఆర్‌పీలను ఆదేశించారు. ప్రతి సమాఖ్య నుండి కనీసం 150 మంది సభ్యులను సమీకరించాలని సూచించారు. ఇందుకోసం ప్రతి సమాఖ్యకు 3 బస్సులు కేటాయించగా, ప్రతి బస్సులో ఒక ఆర్‌పి, ఒక జీఎస్‌డబ్ల్యూ సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకున్నారు. ప్రయాణికుల కోసం అవసరమైన ఆహారం, తాగునీరు తదితర అన్ని సౌకర్యాలు సమకూర్చినట్లు తెలిపారు. అలాగే ప్రతి ఆర్‌పి తమ పరిధిలోని గ్రూపులలో రోజుకు 10 గ్రూపుల చొప్పున సమావేశాలు ఏర్పాటు చేసి, కార్యక్రమ వివరాలు తెలియజేసి, సభకు అందరూ హాజరయ్యేలా కృషి చేయాలని సూచిం చారు. సభలో పాల్గొనేందుకు మహిళలకు అవసరమైన ఏర్పాట్లు సమయానుసారం పూర్తి చేయా లని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఎక్స్‌పర్ట్ మురళి, మెప్మా సిటీ మిషన్ మేనే జర్ విజయ భాస్కర్ రెడ్డి, టీఎంసీలు సుధాకర్, భారతి, సీఓలు మరియు ఆర్‌పీలు పాల్గొన్నారు.



## వైసీపీ చీప్ రాజకీయాలకు టీడీపీ చెక్

### - భారతరత్న అంబేద్కర్ ను అవమానించిన వైసీపీ పార్టీ నాయకుల వైఖరిని ఖండిస్తూ నంద్యాలలో భారీ నిరసన





### - ఎన్ఎమ్డి ఫిరోజ్

**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 09 . (నంది పత్రిక ):** నంద్యాల పట్టణం బొమ్మలసత్రంలోని అంబేద్కర్ విగ్రహం ముందు తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అధ్యక్షతన నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య మరియు జిల్లా ముఖ్య నాయకులందరూ కలిసి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి ఘనంగా నివాళులార్పించి వైసీపీ పార్టీ చేస్తున్న నీచ రాజకీయాలను ఖండిస్తూ భారీ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇటీవల చిత్తూరు జిల్లా దేవళంపేట గ్రామంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వైసీపీ నేతలు నిప్పు పెట్టిన ఘోర ఘటనను తెలుగుదేశం పార్టీ తరుపున తీవ్రంగా ఖండిస్తూన్నామన్నారు. ఈ ఘటన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనలపై, ఆయన సమానత్వ భావనపై వైసీపీ నేతలు చేస్తున్న చెత్త రాజకీయాలకు నిదర్శనం అని ఎన్ఎమ్డి ఫిరోజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే విధంగా సమాజంలో అణగారిన వర్గాలకు ఆశాకిరణంగా నిలిచిన అంబేద్కర్ ని అవమానించడం ప్రజాస్వామ్యాన్ని అవమానించడం వంటిదన్నారు.. వైసీపీ పార్టీ నాయకులు ప్రజలను మభ్యపెట్టడానికి, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి నుండి ప్రజల దృష్టి మరల్చడానికి ఇలాంటి చీప్ రాజకీయాలు చేస్తోందని ఎన్ఎమ్డి ఫిరోజ్ తీవ్రంగా ఖండించారు. అలాగే,కూటమి ప్రభుత్వం నిందితులపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా చూడాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ స్ఫూర్తిని అనుసరిస్తూ సామాజిక న్యాయం, సమానత్వం కోసం ప్రతి పౌరుడు కట్టుబడి ఉండాలని ఫిరోజ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ఎస్సి సెల్ నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# జీఎస్టీ సంస్కరణలతో ప్రజలకు భారీ ఊరట



## జీ ఎస్టీ తగ్గింపుతో ప్రతీ కుటుంబానికి సుమారు, రూ.10వేలు ఆదా. రాష్ట గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారధి

**ఆగిరపల్లి చీఫ్ బ్యూరో:అక్టోబర్ 09:నంది పత్రిక** సూపర్ జీ ఎస్టీ - సూపర్ సేవింగ్స్ జీ ఎస్టీ తగ్గింపు ద్వారా సామాన్యులకు మరింత డబ్బు ఆదా అవుతుందని మంత్రి వర్యులు అన్నారు.జీఎస్టీ తగ్గింపు తద్వారా ప్రజలకు ఏ విధంగా అదా చేకూరుతుందో తెలియజేయడానికి మొదటిగా ఆగిరపల్లి నగర వీధుల్లో ర్యాలీ నిర్వహించి వ్యాపారస్టులతో ముఖాముఖి మాట్లాడి ఆవహన కల్పించిన మంత్రి వర్యులు. జీఎస్టీ (వస్తు సేవల పన్ను) తగ్గింపు సంస్కరణల ద్వారా వినియోగదారులకు మరింత మేలు చేకూరుతుందని రాష్ట్ర మంత్రివర్యులు కొలుసు పార్థసారధి పేర్కొన్నారు.అనంతరం ఆగిరపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సూపర్ జీఎస్టీ -సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడారు. గతంలో నాలుగు స్లాబులుగా ఉన్న జీఎస్టీని కేవలం రెండు స్లాబులకే (5% మరియు 18%) పరిమితం చేయడం ద్వారా వినియోగదారులకు భారీ ఉపశమనం లభిస్తుందని మంత్రివర్యులు తెలిపారు. ఈ సంస్కరణల కారణంగా అనేక నిత్యావసర వస్తువులు, మందులు, ఇన్సూరెన్స్ వంటి వాటిపై పన్ను తగ్గడం లేదా జీరో పర్సెంట్ జీఎస్టీ పరిధిలోకి రావడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సంస్కరణలు దేశాభివృద్ధికి, సామాన్యుల ఆర్థిక అభివృద్ధికి దోహదపడతాయని, తద్వారా విజన్ 2047 సాకారం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందరరేగా ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కృతజ్ఞతలు తెలియజేశారు. సూపర్ జీఎస్టి - సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ రంగంలో చేకూరిన ప్రయోజనాలపై అవగాహన కలిగించేందుకు పెద్ద ఎత్తున గతంలో ట్రాక్టర్ల ర్యాలీని, ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశామన్నారు. గత నెల సెప్టెంబరు 22 నుండి కొత్త జీఎస్టీ స్లాబులు అమల్లోకి వచ్చాయని, జీఎస్టీ తగ్గింపు ద్వారా వినియోగదారులకు చేకూరుతున్న ప్రయోజనాలను తెలియచెప్పేందుకు దసరా నుండి దీపావళి వరకు జీఎస్టీ ప్రచారాన్ని దేశవ్యాప్తంగా నెల రోజులు చేపట్టడం జరుగుతుందన్నారు. దేశంలో ని రైతాంగానికి ప్రజలకు భారీ ప్రయోజనం చేకూర్చేందుకు ఆలోచన చేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ద్వారా అమలు చేసేందుకు వ్యవసాయ అనుబంధ రంగాలకు ఉపయోగించే వస్తువులు, పనిముట్లపై 18 శాతం, 12 శాతం స్లాబులను సవరిస్తూ ఒకే ఒక్క స్లాబ్ గా ఐదు శాతం జీఎస్టీ కి తగ్గించడం జరిగింది అన్నారు. కొన్నింటికి జీరో శాతం జీఎస్టీ కి పరిమితం చేయడం శుభపరిణామం అన్నారు. దేశం, రాష్ట్రం ప్రయోజనాలు కోసం నిరంతరం ఆలోచన చేస్తూ, మంచి పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వాలను ఆదరించి, ఆశీస్సులు అందించవలసిన అవసరం ఎంతైనా ఉందని మంత్రి పేర్కొన్నారు. సూపర్ జీఎస్టి - సూపర్ సేవింగ్స్ తో రైతులు, ప్రజలు కొనుగోలు చేసిన వస్తువుల్లో ధరలు తగ్గి కుటుంబానికి మరికొంత ఆదాయం పెరుగుతుందని అన్నారు. జీఎస్టి ద్వారా రేట్లు ఏ మేరకు తగ్గాయో పూర్తి వివరాలు ప్రజలకు తెలిసేలా వ్యాపారులు వ్యాపార సంస్థలు యందు ప్రదర్శన ఏర్పాటు చేయాలన్నారు.రైతులు ప్రజలు మరింత అవగాహన పెంపొందించుకుని జీఎస్టీ ఫలాలు అందుకోవాలని సూచించారు. ఇక నుండి కొనబోయే వస్తువులను, గతంలో కొన్న వస్తువులను బేరీజు వేసుకుంటే మనకు ఎంత ఆదా అయిందో అర్థం అవుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఎనిమిది వేల కోట్ల రూపాయలు ప్రతి ఏటా నష్టం వాటిల్లుతున్నప్పటికీ, ప్రజలకు మాత్రం ఎనిమిది వేల కోట్ల రూపాయలు ప్రయోజనం కలుగుతుందన్నారు. జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలు ప్రజలకు పూర్తిగా అందాలంటే, వ్యాపార వర్గాలు తప్పనిసరిగా సహకరించాలని మంత్రి కోరారు. వర్తకులందరూ తగ్గింపు జీఎస్టీ వివరాలను విధిగా తమ వాణిజ్య కేంద్రాల ముందు ఫ్లెక్స్ ప్రదర్శన చేసి వినియోగదారులకు తెలియజేయాలని సూచించారు. తగ్గింపు జీఎస్టీని అన్ని వర్గాల వ్యాపారస్తులు అమలు చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ అవగాహన ప్రజలందరకూ తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సూపర్ జీ ఎస్టీ-సూపర్ సేవింగ్స్ కార్యక్రమాల విజయవంతానికి తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఆయన వ్యాపారస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీఎస్టీ అధికారులు,మండల అభివృద్ధి అధికారి భార్గవి, తహశీల్దార్, పలు వ్యాపార వర్గాల ప్రతినిధులు,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేణు, ఇతర మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జి, రఘు, వాసు, శ్రీనివాస్,కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రెండవ శనివారం విద్యుత్ మరమ్మత్తులు

**బనగానపల్లె అక్టోబర్ 9 నందిపత్రిక** కోవెలకుంట్ల మండల విద్యుత్ వినియోగదారులకు రెండవ శనివారం అనగా 11.10.2025 వ తేదీన 132/33%ఖు% ముదిగేడు సబ్ స్టేషన్ నందు మరియు 33/11%ఖు% కోవెలకుంట్ల గుల్లదుర్తి మరియు కలుగొట్ల సబ్ స్టేషన్ పరిధిలో మరమత్తులు చేయడం జరగుచున్నందున ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు విద్యుత్ అంతరాయము ఉంటుంది కావున మండల ప్రజలు అందరూ గమనించి సహకరించవలయునని కోవెలకుంట్ల విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.

# ప్రతి ఒక్కరూ ప్రతి ఇంటికి హిందూ ధర్మ ప్రచారం చెయ్యాలి..

## శతాబ్ది ఉత్సవంలో పాల్గొన్న శిరివెళ్ల మండలహిందువులు...



**శిరివెళ్ల :(నంది పత్రిక)** దేశంలోని ప్రతి గ్రామంలోని ప్రతి ఇంటికి హిందూ ధర్మ ప్రచారాన్ని చేపట్టాలని దీనికి అనుగుణంగా హిందూ ధర్మం కోసం, దేశం కోసం పనిచేసే హిందువులను కలపడం కోసం శతాబ్ది కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మహానంది లో జరిగే ఉత్సవ కార్యక్రమంలో ఎర్రగుంట్ల గ్రామానికి చెందిన కమతం రాజశేఖర్ రెడ్డి తెలిపారు. సమాజంలో దేశభక్తి భావనలు నిర్మాణం చేస్తూ రాష్ట్ర స్వయం సేవక సంఘ ఈ విజయదశమి కి శతాబ్దలో అడుగుపెట్టిన నేపథ్యంలో హిందూ సమాజాన్ని సంఘటితం చేస్తూ శతాబ్ది కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. దేశ భవిష్యత్తు కోసం హిందువులంతా ఐక్యంగా ఉండి సమాజంలో దేశభక్తి భావనకు ప్రతి ఒక్కరు చేయి చేయి కలపాలని వారు కోరారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ పరమ పూజ నియ డాక్టర్ కేశవరావు బలి రామ్ హెడ్గే వారు రాష్ట్రీయ స్వయంసేవక సంఘాన్ని 1925లో విజయదశమి పర్వదినాన స్థాపించారు. సమరసతతో కూడిన సంఘటిత భారతదేశ నిర్మాణంలో నిమగ్నమై సంఘం ఈ విజయదశమికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. యువత ప్రతి ఒక్కరూ సూర్తిదాయకంగా పయనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైవి రామయ్య, కంబయ్య,రాజశేఖర్ రెడ్డి, నాగిరెడ్డి, నిరంజన్, ప్రసాద్ తదితర ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆలయానికి రూ. 25000 చందా



**బనగానపల్లె అక్టోబరు 9 నందిపత్రిక** నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం అభివృద్ధి కి గురువారం నందవరం గ్రామ వాస్తవ్యులు బి్రీదుల ఆదినారాయణ ధర్మపత్ని బి్రీదుల సుబ్బమ్మ వారి కుమారుడు బి్రీదుల బాలాజీ వారి కుటుంబ సభ్యులు రూ. 25,000 చందాను ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పి.వి.కుమార్ రెడ్డి సమక్షం లో ఆలయ అర్చక వేదపండితులకు అందచేశారు.

# లంచం అడిగిన డాక్టరుకు ఉద్వాసన

**అమరావతి చీఫ్ బ్యూరో అక్టోబర్ 9 నంది పత్రిక** 2022లో సదరం సర్టిఫికెట్ జారీకి లంచం అడిగిన వైద్యుడ్ని తొలగించాలని మంత్రి ఆదేశం మానసిక వైకల్యంతో బాధపడుతున్న తన కుమార్తెకు సదరం సర్టిఫికెట్ జారీకి తండ్రి నుంచి లంచం డిమాండ్ చేసిన ఒక ప్రభుత్వ వైద్యుడ్ని తక్షణమే విధుల నుండి తొలగించాలని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ గురువారం నాడు ఆదేశాలు జారీ చేశారు. ఏప్రిల్ 2022లో జరిగిన ఈ సంఘటనలో మానసిక సమస్యలతో బాధపడుతున్న ఒక బాలికకు సదరం సర్టిఫికెట్ జారీ చేయడానికి వైయస్సార్ కడప జిల్లా ప్రభుత్వ సర్వజనాసుపత్రి (జిజిహెచ్)లో పిల్లల మానసిక వైద్య నిపుణుడిగా పనిచేస్తున్న ఒక డాక్టరు ఆ బాలిక తండ్రి నుంచి రూ.10,000 లంచాన్ని అడిగారు. అంత ఇచ్చుకోలేనని...రూ.5,000 వరకు ఇవ్వగలనని తండ్రి ప్రాధేయపడ్డారు. వైద్యుడు అంగీకరించకపోవడంతో దిక్కుతోచని ఆ తండ్రి చివరిగా రూ.7,000 ఇచ్చేందుకు సిద్ధపడ్డాడు. ఆయినా రూ.10,000 ఇవ్వాల్సిందేనని, అది కూడా రెండ్రోజుల్లో ఏర్పాటు చేయాలని ఆ వైద్యుడు గడువు పెట్టాడు. గతిలేని పరిస్థితుల్లో ఆ తండ్రి జిల్లా కలెక్టర్ నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేశాడు. ఈ విషయాన్ని పరిశీలించాలని అధికారులు అవినీతి నిరోధక శాఖ (ఎసిబి)ను కోరగా, వారు విచారణ చేపట్టారు. సాక్షుల వాగ్మూలాలు, లభించిన పత్రాలాధారంగా లంచం ఆరోపణ వాస్తవమేనని ఏప్రిల్ 2025లో ఎసిబి తన నివేదికలో స్పష్టం చేసింది. సదరు వైద్యుడు కాంట్రాక్ట్ సేవలందిస్తున్నందున అతనిపై తక్షణమే చర్యలు చేపట్టాలని సిఫారసు చేసింది. మానసిక సమస్యలతో సతమతమవుతున్న బాలిక దుస్థితిని గమనించకుండా తన స్వార్జన కోసం అడ్డదారులు తొక్కాలనుకున్న ఆ వైద్యుడి వైఖరిని తీవ్రంగా పరిగణించిన మంత్రి సత్యకుమార్ యాదవ్ అతనికి తక్షణమే ఉద్వాసన పలకాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలో కాంట్రాక్టు ఉద్యోగుల నియామకాధికారి అయిన వైయస్సార్ కడప జిల్లా కలెక్టర్‌కు ఈ ఘటనకు సంబంధించి విచారణ నివేదికను పంపి, ఆ లంచగొండి వైద్యుడ్ని సర్వీసు నుండి తొలగించేందుకు తగు చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు.

# అసంపూర్తిగా ఉన్న అంగన్వాడీ భవనాలను పూర్తి చేయాలని ప్రజల విజ్ఞప్తి

**పోరుమామిళ్ల అక్టోబర్ 9 (నంది పత్రిక ):** కొన్ని గ్రామాలలో అంగన్వాడీ భవనాల నిర్మాణ పనులు మొదలుపెట్టిన ప్రభుత్వమే, వాటిని మధ్యలోనే వదిలేసింది. ఏళ్లుగా ఆ పనులు అలా అర్థాంతరంగా ఆగిపోయాయి. ఎవ్వరూ పట్టించుకోవడం లేదు.దీని ఫలితంగా చిన్నపిల్లలు రోజూ ఇక్కడి అద్దె ఇల్లు నుంచి అక్కడ అద్దె ఇల్లుకు తిప్పలు పడుతున్నారు. సరైన వసతి లేక, సౌకర్యాల్లేని గదుల్లో పిల్లలు కాలం గడపాల్సి వస్తోంది.ఇదే సమయంలో ఒక అంగన్వాడీకి టీచర్, హెల్పర్‌లతో కలిపి పూర్తిస్థాయి సిబ్బంది ప్రభుత్వం నుంచి జీతాలు పొందుతున్నారు. కానీ భవనం పరిస్థితి ఎవరికీ పట్టదు!జీతాలు మాత్రం రెగ్యులర్‌గా జమ అవుతుంటే, భవనం మాత్రం జంగు పట్టి కూలిపోవడానికి సిద్ధంగా ఉంది ప్రభుత్వం, అధికారులు అందరూ నిద్రలో ఉన్నారా? లేక పిల్లల భవిష్యత్తు ఎవరికీ ముఖ్యం కాదా? 2017 నుంచి 19 సం. కాలంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో వున్నపుడు అంగన్వాడీ భవన నిర్మాణాలు చేపట్టడం జరిగిందని కానీ కొన్ని గ్రామాల్లో భవన నిర్మాణాలు పూర్తి కాకుండానే ఆగిపోయాయని, తరువాత వైసీపి ప్రభుత్వం వచ్చాక వాటిగురించి పట్టించుకోలేదని ప్రజలు వాపోతున్నారు. మరలా ఇపుడు తెలుగు దేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నందున అసంపూర్తిగా మిగిలిపోయిన అంగన్వాడీ బిల్డింగులను పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఉదాహరణకు కడప జిల్లా పోరుమామిళ్ల మండలంలోని కవలకుంట్ల హరిజనవాడలో అంగన్వాడీ స్కూల్ పిల్లలకు స్వంత బిల్డింగ్ లేక పిల్లలను పదే పదే పలుచోట్లకు మారుస్తున్నారని, దీంతో చిన్న పిల్లలు అయినందున పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామ ప్రజలు వాపోతున్నారు. ఆగిపోయిన బిల్డింగులను వెంటనే పూర్తి చేయాలని కవలకుంట్ల, సూరిసిద్ధిపల్లి,తిమ్మారెడ్డి పల్లె, తోకలపల్లె గ్రామాల ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



# వయోవృద్ధుల జిల్లా అప్పిలేట్ ట్రిబ్యునల్ మెంబెర్ మేళం దుర్గాప్రసాద్ కు రాష్ట్రస్థాయి అవార్డు...





## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదుగా అందజేత..

**భీమవరం చీఫ్ బ్యూరో అక్టోబర్ 9 నంది పత్రిక** గురువారం భీమవరం శ్రీకృష?దేవరాయ సాంస్కృతిక సమితి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇటీవల రాష్ట్రస్థాయి అవార్డును పొందిన వయోవృద్ధుల జిల్లా అప్పిలేట్ ట్రిబ్యునల్ మెంబెర్ మేళం దుర్గాప్రసాద్ ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లా తరఫున శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. మేళం దుర్గాప్రసాద్ పశ్చిమగోదావరి జిల్లాలో వయోవృద్ధుల సమస్యలపై స్వయంగా పర్యవేక్షిస్తూ, పలువురు వృద్ధులకు సేవలు అందించినందుకు గాను రాష్ట్రస్థాయి అవార్డుకు వీరు ఎంపిక కావడం జరిగింది. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మేళం దుర్గాప్రసాద్ సేవలు ప్రశంసనీయమని, ఒక్క రూపాయి పారితోషికం తీసుకోకుండా ప్రతివారం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించే పీజిఆర్ఎస్ నందు వయోవృద్ధుల సమస్యలపై ఉచిత సర్వీస్ ను అందజేయడం చాలా అభినందించాల్సిన విషయం అన్నారు. వృద్ధుల సమస్యల పరిష్కారంపై వారికి పూర్తి అవగాహన ఉందని ఇప్పటివరకు చాలా కేసులను ట్రిబ్యునల్ ద్వారా పరిష్కరించడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సేవలను అందించడానికి వారికి దేవుడు పూర్తి ఆయురారోగ్యాలు కలగజేయాలని ఈ సందరరేగా ఆమె తెలిపారు. ఈ సందరరేలో జిల్లా సీనియర్ సిటిజన్స్ వెలోరే సొసైటీ అధ్యక్షులు అడ్డాల నాగ సూర్య సత్యనారాయణ, శ్రీకృష?దేవరాయ సాంస్కృతిత సమితి కార్యదర్శి మెంటే పార్థసారథి, సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ అధికారి దాయన సురేష్ చంద్రజీ, రాష్ట్ర సీనియర్ సిటిజన్స్ వెలోరే అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కుసునూరి రామచంద్రరావు, సంయుక్త కార్యదర్శి వీకే వీర రాఘవరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కోటికలపూడి చిట్టివెంకయ్య, భీమవరం సంఘం సహా అధ్యక్షులు ప్రొఫెసర్ మట్లపాడి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బోనం పాండు రంగారావు, శ్రీ విజ్ఞానం వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగ సాయి, జిల్లా వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి బి.రామ్ కుమార్, వయోవృద్ధులు, తదితరులు పాల్గొన్నారు..

# బాల్యంలో తల్లిదండ్రులు చేసిన సేవలను చిరస్థాయిగా గుర్తించుకోవాలి



## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం చీఫ్ బ్యూరో: అక్టోబర్ 9 నంది పత్రిక** విద్యార్థులకు చిన్ననాటి నుండే పెద్దలను గౌరవించడం తల్లిదండ్రులు నేర్పించిన నాడు వయోవృద్ధుల సమస్యలు ఉత్పన్నం కావని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. గురువారం భీమవరం బ్యాంక్ కాలనీలోని శ్రీకృష?దేవరాయ సాంస్కృతిక సమితి ఫంక్షన్ హాల్ నందు జిల్లా వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ వృద్ధులు అంటే జాతీయ సంపదగా నిర్వచించారు. ఇంట్లో వృద్ధులు ఉండడం గొప్పగా అనుభూతి చెందాలని, వారి అనుభవం, ఆసరా, పెద్దరికం ప్రతి ఒక్క కుటుంబానికి వెన్నుదన్నుగా ఉంటాయన్నారు. భారతీయ సంస్కృతిలో తల్లిదండ్రులకు, గురువులకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ప్రస్తుత సమాజంలో చిన్న కుటుంబాలుగా మారడం, కొంత విలువలకు ప్రాధాన్యత తగ్గడంతో వృద్ధులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఇది సరైనది కాదన్నారు. ప్రతి ఒక్కరూ వారి బాల్యంలో తల్లిదండ్రులు చేసిన సేవలను చిరస్థాయిగా గుర్తించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, వారు వృద్ధాప్యంలో ఉన్నప్పుడు వారిని జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరం కూడా అంతే ఉందన్నారు. తల్లిదండ్రుల, వృద్ధుల హక్కుల కోసం చట్టాన్ని అమలు చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. వయా వృద్ధులకు ఏ సమస్య ఉన్న జిల్లా యంత్రాంగం అండగా ఉంటుందని, ఎవరైనా వృద్ధులను నిరాధారణకు గురిచేసిన, హింసకు గురిచేసినా అటువంటి సమాచారం తెలిస్తే అధికారుల ద్వారా పర్యవేక్షించి సంబంధిత వ్యక్తులపై స్వఛరేదంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం సూచనలతో జిల్లాలో వృద్ధాశ్రమాల నిర్మాణానికి ప్రతిపాదనను కేంద్రానికి పంపడం జరిగిందని తెలిపారు. మరిన్ని ప్రాంతాలను గుర్తించి ప్రతిపాదనలను సిద్ధం చేయాలని జిల్లా వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలకు సంయుక్తంగా జిల్లా వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి కార్యాలయం ఏలూరులో ఉండటం కారణంగా పశ్చిమగోదావరి జిల్లాలో అధికారి అందుబాటులో లేని ఇబ్బందిని పరిష్కార మార్గంగా వారానికి రెండు రోజులు గురు, శుక్ర వారాల్లో కచ్చితంగా భీమవరం జిల్లా కలెక్టరేట్లో అందుబాటులో ఉండి వృద్ధులకు సర్వీస్ లను అందజేయాల్సిందిగా ఆ శాఖ సహాయ సంచాలకులను ఆదేశించారు. జిల్లాలోని పట్టణ పార్కులు యందు వృద్ధులకు ప్రాధాన్యతనిస్తూ వాకింగ్ ట్రాక్ లను, సిట్టింగ్ బెంచీలను ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. వయోవృద్ధుల పాదాలకు నమస్కారాలు తెలియజేస్తున్న అంటూ జిల్లా కలెక్టర్ ప్రసంగాన్ని ముగించారు. వయోవృద్ధుల సంక్షేమ సంఘం కార్యవర్గం సభ్యులు పలువురు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులు, వృద్ధులు పోషణ చట్టంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఏదైనా వృద్ధులకు సంబంధించి సంఘటన జరిగినప్పుడు జిల్లా యంత్రాంగం సుమోటోగా తీసుకోని తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కళాశాలలో, పాఠశాలలో విద్యార్థులకు తల్లిదండ్రులను గౌరవించడంపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. ఈ సందరరేగా కొన్ని సమస్యలను జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. చట్ట సవరణ జరిగిన.. తల్లిదండ్రుల, వృద్ధుల పోషణ మరియు సంక్షేమ చట్టం 2007 మరియు 2011 ఆంధ్రప్రదేశ్ తల్లిదండ్రుల, వృద్ధుల పోషణ మరియు సంక్షేమ నియమావళి పై అవగాహన కరదీపికను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతుల మీదుగా ఆవిష్కరించారు.

జిల్లా నలుమూలల నుండి వచ్చిన సంఘ నాయకులలో విశిష్ట సేవలు అందించిన వారిలో కొంతమందిని ఎంపికచేసిన వారికి చివరగా జిల్లా కలెక్టర్ చేతులమీదుగా శాలువా, పూలమాలతో సత్కరించి జిల్లా స్థాయిలో అవార్డులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విభిన్న ప్రతిభావంతులు, వయవ వృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు బి.రామ్ కుమార్, జిల్లా సీనియర్ సిటిజన్స్ వెలోరే సొసైటీ అధ్యక్షులు అడ్డాల నాగ సూర్య సత్యనారాయణ, శ్రీకృష?దేవరాయ సాంస్కృతిత సమితి కార్యదర్శి మెంటే పార్థసారథి, సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ అధికారి దాయన సురేష్ చంద్రజీ, వయోవృద్ధుల జిల్లా అప్పిలేట్ ట్రిబ్యునల్ మెంబెర్ మేళం దుర్గాప్రసాద్, రాష్ట్ర సీనియర్ సిటిజన్స్ వెలోరే అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కుసునూరి రామచంద్రరావు, సంయుక్త కార్యదర్శి వీకే వీర రాఘవరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కోటికలపూడి చిట్టివెంకయ్య, భీమవరం సంఘం సహా అధ్యక్షులు ప్రొఫెసర్ మట్లపాడి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బోనం పాండు రంగారావు, శ్రీ విజ్ఞానం వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగ సాయి, తదితరులు పాల్గొన్నారు.



# ఇంటింటికి అందని స్మార్ట్ రేషన్ కార్డులు



## సూపర్ సిక్స్ పథకాలకు తూట్లు పొడుస్తున్న అధికారులు, వృద్ధులు , వికలాంగులకు తీరని అవస్థలు,

పాములపాడు అక్టోబర్ 09 (నంది పత్రిక)–: కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు అందించడంలో ఒక్కొక్క అడుగు ముందుకు వేస్తుంది. అయితే సూపర్ సిక్స్ పథకాలను నిర్లక్ష్యంగా అధికారులు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నంద్యాల జిల్లా పాములపాడు మండలం రుద్రవరం గ్రామంలో ఇంటింటికి పంపిణీ చేయాల్సిన రేషన్ స్మార్ట్ కార్డులను బహిరంగ ప్రదేశంలో పంపిణి చేస్తున్నారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు అందజేయకుండా తమ వద్దకే వారందరిని పిలిపించుకుని స్మార్ట్ కార్డులు పంపిణీ చేస్తున్నారు. రేషన్ కార్డు కలిగిన ఖాతాదారులు స్మార్ట్ కార్డులు వెళ్లి తెచ్చుకోవడానికి వృద్ధులు, వికలాంగులు అవస్థలకు గురవుతున్నారు. ఇంటింటికి పంపిణీ చేయాల్సిన కార్డులను బహిరంగప్రదేశంలో పంపిణీ చేయడం పై విమర్శలు వస్తున్నాయి. ఏ ఒక్క సూపర్ సిక్స్ పథకాలు పూర్తిస్థాయిలో ప్రజలకు అందించాలంటే అధికారులు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అదేవిధంగా మద్దూరు గ్రామపంచాయతీలో వీఆర్వో విధులను వీఆర్ఏ కు అప్పగించారు. ఏ పని చేయాలన్నా వీఆర్వో లాగిన్ ద్వారా ప్రజలకు వీఆర్ఏ సేవలందిస్తున్నారు. వీటి ద్వారా రెవిన్యూ లో అవకతవకలు జరిగే అవకాశం ఉంది, అదేవిధంగా పింఛన్ పంపిణీ కూడా వీఆర్ఏల ద్వారా అందిస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. వీఆర్వోకు సంబంధించిన వివరాలు వీఆర్ఏ అందించడం ద్వారా విఆర్వోలు పని భారం తగ్గించుకుంటూ ,వీఆర్ఏలకు పని భారం పెంచారు. వీటి ద్వారా ప్రజలకు అందించాల్సిన సేవలు పూర్తిగా వీఆర్ఏలకు తెలియక, ప్రజలకు అందించవలసిన సేవలు పూర్తి స్థాయిలో అందడం లేదు. కొంతమంది వీఆర్వోలు విధులను పూర్తిస్థాయిలో వీఆర్వోలకు అప్పగిస్తున్నారు. రెవెన్యూ రికార్డులు ముఖ్య బాధ్యతలు ప్రభుత్వ జప్తు ఆస్తులకు భద్రత కల్పించడం వారసులు లేని ఆస్తుల పంచనామా నిర్వహించడం వంటి పూర్తి సమాచారం వారికి అందిస్తున్నారు. వీఆర్వోల పనితీరు పై ఉన్నతాధికారులు కూడా చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు



వెలువడుతున్నాయి. వీటి ద్వారా కూటమి ప్రభుత్వం ప్రజలకు అందించే సూపర్ సిక్స్ పథకాలను ప్రజలోకి తీసుకెళ్లడం అసాధ్యం. కూటమి ప్రభుత్వం ప్రజలకు అందించాల్సిన సూపర్ సిక్స్ పథకాలు అందించడంలో ప్రభుత్వం ముందడుగులో ఉంది. అలాగే యువగళం పాదయాత్రలో చెప్పినటువంటి సూపర్ సిక్స్ పథకాలు ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న వాటిని ,ప్రజల్లోకి తీసుకెళ్లడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వం అధికారులకు స్మార్ట్ కార్డు ప్రజలకు అందించాలని కోరారు. అయితే స్మార్ట్ కార్డు పంపిణీలో ఇంటింటికి పంపిణీ చేయాల్సిన స్మార్ట్ కార్డ్ ఒకే చోట ఉండి పంపిణీ చేస్తున్నారు. కూటమి ప్రభుత్వ ఆశయాలు సక్రమంగా నిర్వహించకపోవడంతో అధికారుల వల్ల ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం లేకుండా పోతుంది. ప్రజలకు అందించాల్సిన పూర్తి సేవలు అధికారులకు ఉంది.

## స్పందనలో వచ్చిన అర్జీ పై గ్రామాన్ని పరిశీలించిన ఎంపిడిఓ



పోరుమామిళ్ల, అక్టోబర్ 9 (నంది పత్రిక): పోరుమామిళ్ల మండలం అక్కలరెడ్డిపల్లె గ్రామంలో వర్షకాలం వస్తే పొలాల్లోని నీరు ఊర్లోనున్న వాగు వెంట వెళ్లేవని కానీ కాలక్రమేనా ఆ వాగును గ్రామంలో పూడ్చివేతకు గురైనందున లోతట్టుగా ఉన్న ఇళ్లల్లోకి నీరు చేరుతుందని అలా చేరడం వల్ల ఇళ్లలో నెమ్ము రావడంతో గోడలు బీటబడటం విషపురుగులు పుట్టలు పెట్టడం విష జ్వరాలు ఇంటివారికి రావడం జరుగుతున్నాయని అనేకమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా కూడా ఉపయోగం లేకుండా పోయింది. కాబట్టి ఇదే విషయాన్ని జిల్లా అధికారులకు తెలియజేయాలని స్పందనలో అర్జీ పెట్టడం జరిగిందని అర్జీదారులు తెలియజేశారు. ఇదే విషయంపై మండల డెవలప్మెంట్ అధికారులు ఉపేందర్ రెడ్డి, ప్రసాద్ రావు లు సమస్య ఉన్న గ్రామాన్ని పరిశీలించి త్వరలో పరిష్కరిస్తామని సమస్యగా పరిష్కారానికి ఎమ్మార్వో మరియు ఇరిగేషన్ అధికారులకు తెలియపరిచి పరిష్కరిస్తామడం జరిగింది. అదేవిధంగా కృపానగర్ నందు స్మశానానికి వెళ్లే దారిని పరిశీలించి సరైన రోడ్డు సౌకర్యం లేనందున ఎన్ఆర్జిఎస్ కింద రోడ్డు సౌకర్యం ఏర్పాటు విధంగా ప్రయత్నిస్తామని డ్రైనేజీ కాలువలకు సంబంధించన సమస్యను కూడా పూర్తి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్ రావు ఎంపీటీసీ రవికుమార్ , దాసరిపల్లి పిచ్చయ్య గ్రామ ప్రజలు ఇతరులు పాల్గొన్నారు.

# 2027 గోదావరి పుష్కరాలకు జిల్లాలో చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం



## జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి

బీమవరం చీఫ్ బ్యూరో అక్టోబర్ 9 నంది పత్రిక గురువారం కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి 2027 గోదావరి పుష్కరాలు సంబంధించి ఏర్పాట్లలో భాగంగా యాత్రికుల సౌకర్యార్థం శాఖల వారి చేయవలసిన ఏర్పాట్లకు సంబంధించిన బడ్జెట్ రూపకల్పనపై రెవిన్యూ , పోలీస్, పంచాయితీ, పి ఆర్, ఆర్ అండ్ బి, ఆర్డబ్ల్యూఎస్, మున్సిపాలిటీ, ఎలక్ట్రికల్, ఫైర్, కన్సర్వెన్సీ, మెడికల్, తదితర శాఖల జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే 2027 గోదావరి పుష్కరాలు సంబంధించి యాత్రికుల సౌకర్యార్థం చేయవలసిన అభివృద్ధి పనులు వాటికి అయ్యే ఖర్చుకు సంబంధించి శాఖల వారిగా తయారుచేసిన బడ్జెట్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. శాఖల వారీగా చేయవలసిన పనులపై దిశా నిర్దేశం చేశారు. పశ్చిమగోదావరి జిల్లా గోదావరి నది పరివాహక ప్రాంతానికి సంబంధించి పనుల నిర్వహణకు కన్జర్వెన్సీ శాఖలకు గుర్తించిన 42 పుష్కర ఘాటులకు సంబంధించిన రిపేర్లు, అప్రోచ్ రోడ్లు, లైటింగ్, త్రాగునీరు, శానిటేషన్, టాయిలెట్స్, ఆలయాల మరమ్మతులు, మున్సిపాలిటీల్లో బీటీ రోడ్లు, డ్రైన్స్, ఏటుగట్టు సుందరీకరణ పనులు, నరసాపురం, పాలకొల్లు పట్టణంలో వసతి గృహాలు రిపేర్లు పనులు, హైవేలలో రోడ్డు మధ్యలో, ఇరువైపులా స్వాగత ద్వారాలు, జనరేటర్స్, మెడికల్ క్యాంపులు, తదితర పనులకు సంబంధించిన వాటిపై సంబంధించిన శాఖల అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. మార్పులు, చేర్పులు ఏమైనా ఉంటే రేపటి లోగా నివేదికలను సిద్ధం చేసి అందించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో డి ఆర్ ఓ బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా అడిషనల్ ఎస్పీ వి.భీమారావు, డిపిఓ రామ్నాథ్ రెడ్డి, జిల్లా టూరిజం శాఖ అధికారి ఏ.వి అప్పారావు, జిల్లా విద్యుత్ శాఖ అధికారి ఉషారాణి, జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అధికారి కె .శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి ఎస్.ఇ ఏ.శ్రీనివాసరావు, నరసాపురం మున్సిపల్ కమిషనర్ ఎం.అంజయ్య, మత్స్య శాఖ ఏడి ఎల్.ఎన్ రాజు, కలెక్టరేట్ డిప్యూటీ తహసిల్దార్ మద్రాపు సన్యాసిరావు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు..



# భక్తుల మనోభావాలను అర్చకులే దెబ్బతిస్తున్నారు.

- -ఆలయ అర్చకుల పనితీరుపై దేవాదాయశాఖ ఇన్స్పెక్టర్ తీవ్ర అసంతృప్తి
- -రూ. 40 వేలకుపైగా తగ్గిన హుండీ ఆదాయం
- -భక్తులకు అనుగుణంగా నడుకోకపోతే సస్పెండ్ చేస్తా
- -నంద్యాలజిల్లా దేవాదాయశాఖ ఇన్స్పెక్టర్ హరిశ్చంద్రా రెడ్డి



కొత్తపల్లి – నంది పత్రిక : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏకైక సరస్వతి దేవి క్షేత్రం కొలనుభారతి అలాంటీ ఆలయ ప్రతిష్టను, అమ్మవారికి దర్శించుకునేందుకు వచ్చే భక్తుల మనోభావాలను ఆలయ అర్చకులే దెబ్బతిస్తున్నారని నంద్యాల జిల్లా దేవాదాయశాఖ ఇన్స్పెక్టర్ హరిశ్చంద్రారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం కొలనుభారతి క్షేత్రంలో ఆలయ ఈఓ రామలింగారెడ్డి, చైర్మన్ వెంకటనాయుడు సర్పంచు చంద్రశేఖర్లతో కలిసి హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. హుండీని ఈ ఏడాది మే 26 వతేదినుంచి ఈనెల 00 వతేదివరకు 5 నెలలు లెక్కించగా కేవలం రూ.1.44,115 మాత్రమే రావడంతో ఆశ్చర్య పోయారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ హరిశ్చంద్రా రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ సరస్వతి దేవి ఆలయ ప్రతిష్టను అర్చకుల మధ్య ఉన్న గొడవలు. ప్రవర్తన ద్వారా బ్రష్టు పడుతుందన్నారు. భక్తులనుంచి అక్షరాభ్యాసాలు, అర్చనలు, సంభావనల పేరుతో ఎక్కువ డబ్బులు డిమాండ్ చేస్తూ భక్తుల మనోభావాలతో అడుకుంటున్నారన్నారు. అమ్మవారని దర్శించుకొనేందుకు భక్తులు వస్తే వారిపట్ల దురుసు ప్రవర్తన, సమయపాలన లేకపోవడవల్ల, భక్తులకు అందుబాటులో లేకపోవడం వల్ల ఆలయ ప్రతిష్ట మరింత దిగజారేందుకు ఆర్చుకులు ప్రధాన కారణమన్నారు. 10 సంవత్సరాల నుంచి భక్తులు అమ్మవారికి సమర్పించిన చీరలు లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఆలయ హుండి లెక్కిస్తే రూ.2 లక్షలు పైగా వచ్చేదని ఇప్పుడు హుండీ ఆదాయం రూ. 40వేలు పైగా తగ్గిందంటే దానికి కారణం అర్చకుల అంతర్గత వ్యవ పాదాలే కారణమని అన్నారు. ఇప్పటికైన అర్చకులు ప్రవర్తనలో మార్పురాకపోతే విదుల నుంచి సస్పెండ్ చేస్తానని హెచ్చరించారు.



# సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్" అవగాహన ర్యాలీ





వైఎస్సార్ కడప జిల్లాచీఫ్ బ్యూరో, అక్టోబర్ 9 నంది పత్రిక:ప్రజల్లో అవగాహన కల్పించడానికి, "సూపర్ జీఎస్టి సూపర్ సేవింగ్స్" రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలలో భాగంగా జిల్లావైద్య మరియు ఆరోగ్యశాఖధికారి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. గురువారం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై స్థానిక ఐ ఎం ఏ హాల్ నుండి సెవెన్ రోడ్స్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఐ. ఎం. ఏ. హాల్ లోసమావేశం నిర్వహించి జీఎస్టీ 2.0 పై ప్రతిజ్ఞ చేశారు. ఈ సమావేశం లో జిల్లా వైద్య ఆరోగ్యాశాఖధికారి డాక్టర్ కె. నాగరాజు... మాట్లాడుతూ...జి స్ టి 2.0 సంస్కరణలు పేదల కు మరింత అందుబాటులోకి వైద్య సేవలు, వ్యక్తి గత ఆరోగ్య భవిత భీమా పాలసీ ప్రీమియం పై 18,% నుండి పన్ను పూర్తి గా తగ్గించారనీ తెలిపారు. దీరకాళిక వ్యాధుల మందులపై, డైగ్నోస్టిక్ టెస్ట్ కిట్స్ పై కూడా పన్ను పూర్తిగా తగ్గించారనీ తెలిపారు. ఈ సమాచారాన్ని ఆరోగ్యాసిబ్బంది ప్రజలకు తెలపాలని ప్రజలకు వ్యక్తి గత ఆరోగ్యభీమా గురించి అవగాహనా కల్పించాలన్నారు.అడిషనల్ కమిషనర్ అఫ్ మునిసిపల్ కమిషనర్ రాకేష్ మాట్లాడుతూ.. విలేజ్ లెవెల్ లో ఆరోగ్యాకార్యకర్తలు, అశా వర్కర్లు ప్రజలకు తెలపాలని కోరారు.ప్రజలు నూతన జి య స్ టీ విధానం ద్వారా వస్తువులు మరియు సేవలపై లభించే ఆర్థిక ప్రయోజనాలను తెలుసుకొని, "సూపర్ సేవింగ్స్" అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ అఫ్ సేల్ టాక్స్ ఆఫీసర్ పద్మావతి, జాయింట్ కమిషనర్ అఫ్ సేల్ టాక్స్ డాక్టర్ జమున,ఐ ఎం ఏ అధ్యక్షుడు అవ్వారు,డెమో. భారతి, మలేరియా అధికారి మనోరమ,వేదాంత హాస్పిటల్ డాక్టర్ క్రాంతికుమార్,ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యం అర్జున్,డాక్టర్ చంద్రశేఖరెడ్డి,డాక్టర్. శశిభూషనరెడ్డి, డాక్టర్ ఉమామహేశకుమార్, డాక్టర్. రవిబాబు, డాక్టర్. ప్రవీణ్, డాక్టర్. వెంకటాచంద్రారెడ్డి, ప్రోగ్రాఆఫీసర్స్, హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీలు ఆరోగ్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల జీవన సౌలభ్యం కొరకే జి.ఎస్.టి 2.0"...



కర్నూలు నంది పత్రిక..... దేశంలోని ప్రజల జీవన సౌలభ్యం ఆర్థిక పరిపుష్టి కొరకే కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ 2.0 ని అమలులోకి తెచ్చిందని అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ %ఢ% కర్నూల్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కె . చిట్టి నరసమ్మ అన్నారు. జిఎస్టి 2.0 అవగాహన కార్యక్రమంలో భాగంగా కర్నూల్ మెడికల్ కాలేజీ యందు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజల ఆర్థిక పరిపుష్టికి వ్యాపార సంస్థల వ్యాపార అభివృద్ధికి నూతన సంస్కరణని ఇవి దేశ ప్రజలకు,దేశాభివృద్ధి కి ఎంతో ఉపయోగపడతాయన్నారు. కమర్షియల్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ రామకృష? మాట్లాడుతూ దేశ ప్రజలందరి సౌలభ్యం కొరకు నాయపరమైన వృద్ధి ఆధారిత %+ూ% ఫ్రేమ్ వర్క్ ను కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టుందని ఆయన తెలిపారు. జిఎస్టి 2.0 విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సాయి సుధీర్ , డా మహేశ్వర్ రెడీ, డా .సోమ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని పర్యటన కు పకడ్బందీ భద్రత



కర్నూలు నంది పత్రిక...... కర్నూలు రేంజ్ డిఐజి శ్రీ కోయ ప్రవీణ్ ఐపియస్ , జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి , జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ . ఈ నెల 16 వ తేదీన కర్నూలులో ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ ఐపియస్ , జిల్లా కలెక్టర్ డా. ఎ. సిరి జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ లు పకడ్బందీ భద్రతా ఏర్పాట్ల గురించి ఆరా తీశారు. ఈ సంధర్భంగా గురువారం కర్నూలు , ఓర్వకల్లు మండలం , నన్నూరు దగ్గర ఉన్న రాగమయూరి లో బహిరంగ సభ ప్రాంతం దగ్గర ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూంలో ప్రధాని పర్యటన ఏర్పాట్ల పై సమీక్ష నిర్వహించారు. అనంతరం జిల్లా పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ మాట్లాడుతూ...ప్రధాని మోదీ పర్యటించే ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి సెక్టారు కు ఇంచార్జ్ లుగా , భద్రతా పర్యవేక్షణ అధికారులుగా పోలీసు ఉన్నతాధికారులు ఉంటారన్నారు. సిఐలు, ఎస్సైలు లైజనింగ్ ఆఫీసర్లుగా ఉంటారన్నారు. భద్రతా పరంగా ఎటువంటి లోటు పాట్లు లేకుండా చూడాలన్నారు. అధునాతన సాంకేతికత పరిజ్ఞానం వినియోగించాలన్నారు.అనంతరం హెలిప్యాడ్ ప్రాంతాలు , వివిఐపి కాన్వాయ్ పర్యటించే ప్రాంతాలు, వివిఐపి గ్యాలరీలు, పబ్లిక్ గ్యాలరీల ను జిల్లా ఎస్పీ పరిశీలించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష?మోహన్, డిఎస్పీలు , స్పెషల్ బ్రాంచ్ అధికారులు, సిఐలు, ఆర్ ఐలు ఎస్సైలు పాల్గొన్నారు.



# రాష్ట్ర అభివృద్ధికి జగన్ వ్యతిరేకి

**స్వార్థ రాజకీయం కోసం రాష్ట్ర ప్రజలను, రాష్ట్రాన్ని తాకట్టు పెట్టిన ఘనుడు జగన్**
**డాక్టర్ అవ్వాలనే పేద విద్యార్థుల కలలకు జగన్ అడ్డుగా నిలుస్తున్నాడు**
**ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో ప్రైవేట్ కోటాకు 50శాతం సీట్లు కేటాయిస్తూ నిర?యం తీసుకుంది జగన్ ప్రభుత్వం కాదా?**
**ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వ నిధులు రూపాయి కూడా జగన్ ప్రభుత్వం ఎందుకు ఖర్చుపెట్టలేదని ప్రశ్నించిన మంత్రి అచ్చెన్నాయుడు**

అమరావతి, చీఫ్ బ్యూరో అక్టోబర్ 09: నంది పత్రిక పులివెందుల ఎమ్మెల్యే జగన్‌మోహన్ రెడ్డి ప్రజాసంపదను దోచుకున్న దోపిడీ పాలనకు ప్రతిరూపమని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఓ ప్రకటనలో మండిపడ్డారు. ప్రజల సంక్షేమం కంటే వ్యక్తిగత లాభాలు, కుటుంబ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇచ్చిన జగన్ పాలనను ప్రజలు మరచిపోలేరన్నారు. జగన్ రెడ్డి రాష్ట్ర అభివ ృద్ధికి వ్యతిరేకి. తన స్వార్థ రాజకీయాల కోసం రాష్ట్ర ప్రజలను తాకట్టు పెట్టిన ఘనుడు. పేద విద్యార్థుల కలలు నిజం కాకుండా అడ్డుకట్ట వేస్తున్నాడు. కానీ, ఈసారి ప్రజలు మోసపోరు నిజం వెలుగులోకి వచ్చింది అని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్య సేవలను మరింత మెరుగుపర్చేందుకు, వైద్య విద్యా అవకాశాలను విస్తరించేందుకు పీపీపీ (పబ్లిక్ %--%ప్రైవేట్ పార్టనర్షిప్) విధానంలో మెడికల్ కాలేజీలను స్థాపించేందుకు ముందుకు వస్తోందని తెలిపారు. ఈ పీపీపీ విధానం ప్రజలకు మేలు చేసే, వైద్య రంగం అభివ ృద్ధికి దోహదం చేసే మంచి ఆలోచన అని అన్నారు. అయితే, ప్రజల ఆరోగ్యానికి మేలు చేసే ఈ విధానాన్ని కూడా జగన్ వ్యతిరేకించడం విచారకరమని మంత్రి విమర్శించారు. ప్రజలకు మేలు చేసే ఏ కార్యక్రమానికైనా జగన్ వ్యతిరేకిస్తారు. పీపీపీ మోడల్ అనేది ప్రపంచవ్యాప్తంగా విజయవంతమైన నమూనా. ప్రభుత్వ నిధులతో పాటు ప్రైవేట్ పెట్టుబడులు కూడా వస్తే ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు లభిస్తాయి అని చెప్పారు. జగన్ మోహన్ రెడ్డి నర్సీపట్నం పర్యటన పూర్తిగా ఒక రాజకీయ నాటకం అని, ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నమని మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రంగా మండిపడ్డారు. జగన్ రెడ్డి పర్యటనల్లో ప్రజల సమస్యలకు పరిష్కారం ఉండదు, డ్రామా మాత్రమే ఉంటుంది. ఒకపక్క జగన్ నర్సీపట్నం వస్తుంటే .. మరోపక్క వైసీపీ పార్టీ నేతలు ఆ పార్టీని వీడుతున్నారని అన్నారు. వైసిపి మాజీ చైర్పర్సన్ ,వైస్ చైర్మన్ తో సహా మరో 1000 మంది వైసీపీ పార్టీ వారు తెదేపాలో చేరారని తెలిపారు.

జగన్ పాలనలో మెడికల్ కాలేజీల పేరుతో కోట్ల రూపాయలు వ ృథా అయ్యాయి. కాని, ఫలితం మాత్రం శూన్యం. ఇకనైనా జగన్ మేల్కొని, ప్రజల ప్రయోజనాలను అర్థం చేసుకోవాలి అని అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం, విద్య, సంక్షేమం కోసం ప్రతి అడుగూ ఆలోచనాత్మకంగా వేస్తోందని మంత్రి తెలిపారు. పీపీపీ విధానం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోనూ అధునాతన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. మెడికల్ కాలేజీల నిర్మాణాల విషయంలో జగన్ రెడ్డి చేస్తున్న అబద్ధాలు, ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలను ఒక్కొక్కటిగా బట్టబయలు చేశారు. గంగవరం పోర్టును ప్రైవేటుకు అమ్మేసింది జగన్ ప్రభుత్వం కాదా? విశాఖ స్టీలు భూముల్ని ప్రైవేటుకు అమ్మేయమని చెప్పింది జగన్ కాదా? జగన్ విధ్వంస పాలన వల్ల కూటమి ప్రభుత్వం నిధుల కొరత ఎదుర్కుంటుంది వాస్తవం కాదా? ఉన్న కొద్దిపాటి నిధులు మెడికల్ కాలేజీలకు ఖర్చు చేస్తే సంక్షేమ పథకాలకు కోతలు పడవా? ఉద్యోగులకు జీతాలు చెల్లించని స్థితి రాదా? రోడ్లు వేయలేని స్థితి రాదా? ఇలా దెబ్బతీయాలనే కదా జగన్ కుట్ర చేస్తున్నాడని మంత్రి మండిపడ్డారు. 50 శాతం మెడికల్ సీట్లు ప్రైవేటు వారికి కేటాయించింది జగన్ ప్రభుత్వం కాదా అని మంత్రి ప్రశ్నించారు. ప్రజల కోసం మేలు చేసే పీపీపీ విధానాన్ని విమర్శించేది జగన్‌కు తగదు. పీపీపీ విధానంలో ప్రభుత్వ కోటాలో 110 సీట్లు అదనంగా వస్తాయి, అదే కాకుండా మరో 110 సీట్లు ప్రైవేట్ కోటాలో కూడా పెరిగి మొత్తం 220 సీట్లు



విద్యార్థులకు లభిస్తాయి ఇది వాస్తవం అని స్పష్టం చేశారు. జగన్ ప్రభుత్వం విడుదల చేసిన జీ.ఓ. నెం. 107, 108, 133 ప్రకారం ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 50 శాతం సీట్లు ప్రైవేటు కోటాకు కేటాయించారని గుర్తుచేశారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణాలకు జగన్ ప్రభుత్వం ప్రభుత్వ ధనాన్ని ఒక్క రూపాయి కూడా ఖర్చుపెట్టలేదు. రూ.1550 కోట్లు ఖర్చయినవన్నీ కేంద్ర ప్రభుత్వ నిధులే. నాలుగేళ్లలో నిర్మాణాలు పూర్తి చేసింది కేవలం 18 శాతం మాత్రమే ఇదే జగన్ పాలనా సామర్థ్యం అని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. మెడికల్ కాలేజీల నిర్మాణాలు ఇలా ఏళ్లు గడిస్తే 1750 మెడికల్ సీట్లు మురిగిపోయే ప్రమాదం లేదా? అలాగే పీజీ సీట్లు కూడా కోల్పోయే ప్రమాదం ఉన్న విషయం వాస్తవం కాదా? అని జగన్ ను ప్రశ్నించారు. జగన్ పాలనలో ఆక్సిజన్ లేక చనిపోయిన రోగులు, ఎలుకలు కొరిన శిశువులు, మందులు లేని ఆసుపత్రులు ఇవన్నీ జగన్ నిర్లక్ష్య పాలనకు ప్రతిబింబం. ఇంత దారుణం వైద్య చరిత్రలో ఎప్పుడూ జరగ లేదు. ప్రజల ప్రాణాలతో రాజకీయాలు చేసే జగన్ కు ఈ రాష్ట్రంలో స్థానం లేదు అని మండిపడ్డారు. జగన్ రాజకీయం అంటే ప్రాజెక్టులు ఆపడం, లూటీ చేయడం, అబద్ధాలు చెప్పడం. చంద్రబాబు విజన్ వల్ల వైద్యుల కొరత లేదు జగన్ మిషన్ వల్లే భవిష్యత్తు ప్రమాదంలో ఉంది. పీపీపీ మోడల్ అంటే ప్రగతి వైసీపీ అబద్ధాల మోడల్ అంటే ప్రళయం అని అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు. పీపీపీ విధానం పేద విద్యార్థులకు మేలు చేసే విధానం అని, కర్నాటకలో 12 మెడికల్ కాలేజీలు పీపీపీ విధానంలోనే నిర్మిస్తున్నారని తెలి పారు. గతంలో సీఎంగా చంద్రబాబు ఉన్నప్పుడు జేగురుపాడు విద్యుత్ ప్లాంట్‌ను పీపీపీ విధానంలో నిర్మించారు అది నేడు ప్రభుత్వ పరమైందని గుర్తుచేశారు. అదే విజన్, అదే ఆలోచన తో ఇప్పుడు కూటమిప్రభుత్వంముందుకు వెళ్తోందని వివరిం చారు.

## రేపు శుక్రవారం 10వ తేదీన భీమవరం పట్టణంలోని ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో పెన్షన్ అదాలత్ :జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి




భీమవరంచీఫ్ బ్యూరో: అక్టోబర్ 9నంది పత్రిక ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు జిపిఎఫ్, పెన్షన్ కేసుల పరిష్కారానికి అంది వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు గురువారం భీమవరం కలెక్టరేట్ పీజిఆర్ఎస్ సమావేశ మందిరం నందు జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో వివిధ శాఖల డిడిఓలకు రాష్ట్రస్థాయి అధికారులతో ఏర్పాటుచేసిన పెన్షన్, జిపిఎఫ్ కేసుల సమీక్ష సమావేశానికి రాష్ట్రస్థాయి అధికారులు.. ఎ.పి ప్రిన్సిపల్ అకౌంట్ జనరల్ ఎస్.శాంతి ప్రియ, సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ ఎస్.కౌశల్ కార్తీక్, డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ మిస్.ఎన్.ఆశ్రిత పట్నాయక్, రాష్ట్ర ఖజానా మరియు లెక్కల అధికారి డా.ఎన్.మోహన రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఎ.పి ప్రిన్సిపల్ అకౌంట్ జనరల్ ఎస్.శాంతి ప్రియ మాట్లాడుతూ అకౌంటింగ్, బిల్స్ కు సంబంధించిన అన్ని విషయాలలో డిడివోలు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. బిల్స్ సమర్పించేటప్పుడు ప్రొసీజర్ ప్రకారం విధిగా సమర్పించాలన్నారు వార్షిక బడ్జెట్ ఎస్టిమేషన్ సమర్పించేటప్పుడు జాగ్రత్త వహించాలని సూచించారు. ప్రభుత్వ వ్యయం నిర్వహణలో డిడివోలు మొదటి వరుస జవాబుదారీతనం కలిగి ఉంటారన్నారు. అలాగే కార్యాలయాలు, ట్రెజరీలు, అకౌంటెంట్ జనరల్ కార్యాలయాల మధ్య డిడివోలు కీలకంగా ఉంటారు అన్నారు. రాష్ట్ర ఎజి కార్యాలయం గ్రాస్‌రూట్స్‌లో అకౌంటింగ్‌ను బలోపేతం చేయడం అనే బ్రోచర్‌ను డ్రాయింగ్ మరియు డిస్బర్సింగ్ ఆఫీసర్లు ఆర్థిక నిర్వహణలో వారి కీలక పాత్ర" గురించి వారికి అవగాహన కల్పించడం లక్ష్యంగా బుక్ లెట్ ను రూపొందించడం జరిగిందన్నారు. ఈ బుక్లెట్ ద్వారా బడ్జెట్ తయారీ, బిల్లుల ప్రాసెసింగ్, అకౌంటింగ్ సమస్యలు, పిడి ఖాతాల నిర్వహణ, రుణాలు, రికవరీల చికిత్స, అలాగే జీఎస్టీ–టీడీఎస్, ఐటీ – టిడిఎస్ వంటి చట్టబద్ధమైన తగ్గింపులపై తగ్గింపులపై ముఖ్యమైన మార్గదర్శకాలను ఉదహరించడం జరిగిందన్నారు. దీని ద్వారా రోజు రోజువారి ఆర్థిక లావాదేవీలు నిర్వహణ, ఆడిట్ లోపాలను సరిదిద్దుకోవడానికి ఉపయోగంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో ఈ కార్యక్రమం నిర్వహించడం ద్వారా సర్వీసులో ఉన్న ఉద్యోగులకు, విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. ఇటువంటి కార్యక్రమాన్ని పశ్చిమగోదావరి జిల్లాను ఎంపిక చేసిన నిర్వహించడం చాలా ఆనందించదగిన విషయం అన్నారు. జిల్లాలోని డీడీవోలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు. అక్టోబర్ 9, 10 తేదీలలో జిల్లాలో నిర్వహిస్తున్న కార్యక్రమాలకు జిల్లా యంత్రాంగం తరపున తరపున ఎపి అకౌంటెంట్ జనరల్ కార్యాలయం రాష్ట్రస్థాయి అధికారులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. రేపు అక్టోబర్ 10వ తేది ఉదయం 10 గంటలకు భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియం నందు నిర్వహించే "పెన్షన్ అదాలత్" ను డిడివోలు, ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు సద్వినియోగం చేసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. "గ్రాస్‌రూట్స్‌లో అకౌంటింగ్‌ను బలోపేతం చేయడం అనే బ్రోచర్‌ను డ్రాయింగ్ మరియు డిస్బర్సింగ్ ఆఫీసర్లు ఆర్థిక నిర్వహణలో వారి కీలక పాత్ర" పై రూపొందించిన బుక్లెట్ ను ఎ.పి ప్రిన్సిపల్ అకౌంట్ జనరల్ ఎస్.శాంతి ప్రియ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, తదితరులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ ఎస్.కౌశల్ కార్తీక్, డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ మిస్.ఎన్. ఆశ్రిత పట్నాయక్, రాష్ట్ర ఖజానా మరియు లెక్కల అధికారి డా.ఎన్.మోహన రావు, ఎ.జి కార్యాలయం సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్లు టి.విజయ కుమార్, ఎస్. బాలాజీ, కే.లక్ష్మి విజయ దుర్గ, ఎస్.నాగ మురళి, జిల్లా రెవిన్యూ అధికారి బి. శివన్నారాయణ రెడ్డి, జిల్లా ఖజానా అధికారి మహ్మద్ మల్లర్ బేగ్, జిల్లా ఆడిట్ అధికారి ఎస్.మధు బాబు, అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్లు కే.ఆశిష్, అరుణ్ వ్యాసరాజు, ఎస్.కే.జకీర్, ఎం.నరేంద్ర, అషేర్, సుమని, కే సందీప్, తదితరులు పాల్గొన్నారు.




# అధికారులందరూ సమన్వయంతో పని చేసి జిల్లాలో ప్రధానమంత్రి పర్యటన ను విజయవంతం చేద్దాం



## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

కర్నూలు, నంది పత్రిక......అధికారులందరూ సమన్వయంతో పని చేసి జిల్లాలో ప్రధానమంత్రి పర్యటన ను విజయవంతం చేద్దాం అని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి జిల్లా అధికారులను ఆదేశించారు...జిల్లాలో ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా నన్నూరు టోల్గేట్ సమీపంలోని రాగమయూరి వద్ద ఏర్పాటు చేస్తున్న బహిరంగ సభ సమీపంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూంలో పర్యటన ఏర్పాట్లకు సంబంధించిన పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హెలిప్యాడ్ కి సంబంధించిన ఏర్పాట్ల పురోగతి గురించి ఆర్ అండ్ బి ఎస్ఈ తో ఆరా తీశారు... ఆర్ అండ్ బి ఎస్ఈ స్పందిస్తూ ప్రధాన మంత్రి కొరకు 3 హెలిప్యాడ్ లను ఏర్పాటు చేయడం జరుగుతోందని, గ్రావెల్ వేశామని, మెటల్ లేయర్, బిటి లేయర్ వేయాల్సి ఉందని, దీనిని వేగవంతంగా పూర్తి చేస్తామని ఆర్ అండ్ బి ఎస్ఈ కలెక్టర్ కి వివరించారు.... రాష్ట్ర ముఖ్యమంత్రి కొరకు ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్ నిర్మాణాన్ని కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని ఎస్ఈ పేర్కొన్నారు. 11 పార్కింగ్ ప్రదేశాల్లో మొక్కలు తొలిగించే పనులు, లెవెలింగ్ పనులు పూర్తి చేశారని, ఇంటర్నల్ రోడ్స్ 11 వ తేదీ నాటికి పూర్తి చేయాలని వేయాలని కలెక్టర్ పార్కింగ్ ఇంచార్జి లు గా ఉన్న ఇరిగేషన్ ఎస్ఈ , పంచాయతి రాజ్ ఎస్ఈ, హౌసింగ్ పిడి, హెచ్ ఎన్ ఎస్ ఎస్ ఎస్ఈ లను ఆదేశించారు..పార్కింగ్ ప్రదేశంలో మెడికల్ క్యాంప్, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, ఫైర్ ఇంజన్, టాయిలెట్, అంబులెన్స్ లు, తాగు నీరు ఏర్పాటుచేయాలని, వాటికి ప్లేస్ రిజర్వ్ చేసి పెట్టుకోవాలన్నారు.. పార్కింగ్ ప్రదేశంలో షామియానా ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మాన్ సంస్థ ప్రతినిధులను ఆదేశించారు... పార్కింగ్ ఏరియా, వెన్యూ, రోడ్ రూట్, ఫుడ్ లొకేషన్ ప్రదేశాల్లో బాగా కనిపించే విధంగా పెద్ద పెద్ద సైన్ బోర్డు లను పెట్టించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.. అదే విధంగా పార్కింగ్ ప్రదేశంలో, నన్నూరు టోల్ గేట్ వద్ద కూడా హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలన్నారు.. డివైడర్ ల దగ్గర ప్లాంటేషన్ బాగా చేయించాలన్నారు. టాయిలెట్ ల ఏర్పాటు గురించి కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆరా తీశారు.. మున్సిపల్ కమిషనర్ స్పందిస్తూ ఇప్పటికి 94 టాయిలెట్ లను పెట్టడం జరిగిందని, 15 వ తేది నాటికి అన్ని టాయిలెట్లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ కి వివరించారు... 12 వ తేది లోపు అవసరమైన ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఏమైనా ఉంటే తెప్పించుకోవాలని, 14 వ తేదీన రిహార్సల్ చేస్తామని కలెక్టర్ తెలిపారు..... పారిశుధ్యం పనులు బాగా జరగాలని, 11 వ తేది నుండి రాత్రి కూడా షిఫ్ట్ లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిపిఓ ను ఆదేశించారు.. 16 వ తేదీన ప్రతి పార్కింగ్ ప్రదేశంలో 3 ట్రాక్టర్ లను పెట్టి నార్మ్స్ ప్రకారం శానిటేషన్ సిబ్బందిని నియమించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డీపీఓ ను ఆదేశించారు... శానిటేషన్ సిబ్బంది యూనిఫాం లు వేసుకునే విధంగా చూసుకోవాలన్నారు.. రోడ్డు పై ఉన్న డివైడర్ ల దగ్గర ప్లాంటేషన్ పనులు చేయించాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు.. బస్సుల్లో ప్రజలకు భోజనాలు అందించడంతో పాటు త్రాగు నీరు బాటిల్ లను కూడా ప్రజలకు అందచేయాలని కలెక్టర్ డిఎస్ఓ ను ఆదేశించారు... సభకు హాజరయ్యే ప్రజలకు ఒకొకరికి 3 లీటర్ లు నీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ని ఆదేశించారు.... నన్నూరు టోల్ ప్లాజా దగర నుండి 8 అప్రోచ్ రోడ్ల దగర పాయింట్ లు ఏర్పాటు చేసుకొని ప్రజలకు మజ్జిగ, త్రాగు నీరు అందచేయాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ని ఆదేశించారు.. ప్రతి పార్కింగ్ ప్రదేశంలో 2 అంబులెన్స్ లు, మెడికల్ క్యాంప్ లు ఏర్పాటు చేయాలన్నారు.. గ్యాలరీ లలో ఎంబిబిఎస్ డాక్టర్ తో పాటు పారా మెడికల్ స్టాఫ్ ను కూడా ఏర్పాటు చేయాలన్నారు...జీజీహెచ్ సూపరింటెండెంట్ గుర్తించిన 4 ఆసుపత్రులలో కావలసిన పరికరాలు,,అవసరమైన ఎమర్జెన్సీ మందులు ఉన్నాయా? లేదా? వెరిఫై చేసుకోవాలని అదే విధంగా దగ్గర్లో మందులు ఏవైనా ఎక్స్పైర్డ్ ఉంటే వాటిని రీప్లేస్మెంట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జీజీహెచ్ సూపరింటెండెంట్ ను ఆదేశించారు.. 12 వ తేది నాటికి 20 బెడెడ్, 10 బెడెడ్ ఆసుపత్రులను సిద్ధం చేయాలని కలెక్టర్ మాన్ సంస్థ ప్రతినిధులను ఆదేశించారు... హాస్పిటల్ లో ఆర్థోపెడిక్ డాక్టర్లు, స్పెషలిస్ట్ డాక్టర్ లను, మెడికల్ సిబ్బంది ఆసుపత్రిలో ఉండాలన్నారు.. కల్చరల్ ప్రోగ్రామ్స్ స్టేజ్ కి కుడి వైపున ఏర్పాటు చేయాలని కలెక్టర్ విద్యాశాఖ అధికారిని ఆదేశించారు... 16 వ తేదీన అవసరమైన ఫైర్ ఇంజన్ వాహనాలను కూడా ఏర్పాటు చేయాలని కలెక్టర్ అగ్నిమాపక శాఖ అధికారిని ఆదేశించారు..ప్రస్తుతానికి ఒక మినీ ఫైర్ ఇంజన్ వాహనాన్ని నన్నూరు టోల్ గేట్ వద్ద ఏర్పాటు చేయాలని కలెక్టర్ అగ్నిమాపక శాఖ అధికారిని ఆదేశించారు..హెలిప్యాడ్, సభ ప్రాంగణం, గ్రీన్ రూమ్, లైవ్ కవరేజ్ కి అవసరమైన నెట్ కనెక్షన్ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ బి ఎస్ ఎన్ ఎల్ అధికారులను ఆదేశించారు... మెడికల్ క్యాంప్, తాత్కాలిక ఆసుపత్రి లలో విద్యుత్ సౌకర్యం, అన్ని పార్కింగ్ ప్రదేశాల్లో లైటింగ్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఏపీఎస్పీడీసీఎల్ అధికారులను ఆదేశించారు..రవాణా కి సంబంధించిన ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని, అదే విధంగా కాన్వాయ్ వాహనాలను కూడా సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ డిటీసిని ఆదేశించారు... యూనియన్ మినిస్టర్ లు కూడా 6 మంది వచ్చే అవకాశం ఉందని, అందుకే స్పేర్ గా కాన్వాయ్ వాహనాలను సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ డిటీసిని ఆదేశించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ ఛైర్మన్ (ఏపీఐఐసీ) మంతెన రామరాజు, ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, ఇరిగేషన్ ఎస్ఈ బాలచంద్ర రెడ్డి, హెచ్ ఎన్ ఎస్ ఎస్ ఎస్ఈ పాండు రంగయ్య పాల్గొన్నారు..



## భారతదేశ మొట్ట మొదటి ముస్లీం మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ 125వ వర్ధంతి

### మాన్యశ్రీ కాన్షీరామ్ 19 వ వర్ధంతి



కర్నూలు నంది పత్రిక.... భారతదేశ మొట్ట మొదటి ముస్లీం మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ 125 వ వర్ధంతి మరియు బహుజనుల ఆశాజ్యోతి మహిళల పక్షపాతి, అలుపెరుగని పోరాట యోధుడు మాన్యశ్రీ కాన్షీరామ్ 19 వ వర్ధంతి సందర్భంగా యస్సీ యస్టీ బీసీ మైనార్టీ మహిళా ఐక్య వేదిక ప్రధాన కార్యాలయంలో వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావుపూలే భార్య సావిత్రిబాయి పూలే తో పాటు దళిత బాలికలకు,మహిళలకు విద్యను అందించడంలో ప్రధాన పాత్ర పోషించిన భారతదేశ మొట్ట మొదటి ముస్లీం మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ సేవలు చిరస్మరణీయం అని ఆమె అన్నారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మీ మాట్లాడుతూ కులాన్ని నిర్మూలిద్దాం బహుజన సమాజాన్ని నిర్మిద్దాం నినాదంతో దేశవ్యాప్త ఉద్యమాన్ని చేపట్టి బహుజనుల గొంతుకైన పోరాట యోధులు మాన్యశ్రీ కాన్షీరామ్ అని ఆమె అన్నారు. రాజ్యాధికారం కోసం కృషి చేసి దళిత మహిళను ముఖ్యమంత్రి ని చేసిన మహనీయులు బహుజనుల ఆశాజ్యోతి కాన్షీరామ్ అని ఆమె అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ వదిలి వెళ్ళిన బాధ్యతలను కాన్షీరామ్ తన భుజాన వేసుకొని బహుజన రాజ్యాధికారం కోసం అంబేద్కర్ చెప్పిన మాస్టర్ కీరుచిని బహుజనులకు చూపించినది మాత్రం కాన్షీరామ్ అని ఆమె అన్నారు. బహుజనులపై దాడులు,అత్యాచారాలు, వివక్షత పోవాలంటే మనం రాజ్యాధికారం చేపట్టాలని చెప్పిన బహుజన మేధావి మాన్యశ్రీ కాన్షీరామ్ అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పాలెం రాధ, కటికె భాను, ఈరమ్మ , ఆకుతోట పద్మావతి ,ఖాసీంబి, రేవతి , షేకున్ బీ, కొమ్ము పెద్దక్క, ఖాజాబీ రంగమ్మ , లక్ష్మీ, కళావతి, అమీనా తదితరులు పాల్గొన్నారు.

# మందులపై భారీ ఊరట - జీఎస్టీ తగ్గించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు





## సూపర్ జీఎస్టీ కార్యక్రమంపై వైద్యాధికారుల అవగాహన ర్యాలీలు

**బద్వేల్, అక్టోబర్ 9 ( నంది పత్రిక ):** వైఎస్సార్ కడప జిల్లా కలెక్టర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారుల ఆదేశాల మేరకు ఈరోజు (09-10-2025) బద్వేల్ మున్సిపాలిటీ, బద్వేల్ మండలం పరిధిలోని అన్ని విలేజ్ హెల్త్ క్లినిక్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు మరియు ప్రైవేట్ హాస్పిటల్స్‌లో భారత ప్రభుత్వము మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రవేశపెట్టిన "సూపర్ జీఎస్టీ %--% సూపర్ సేవింగ్" అనే కార్యక్రమం పై సమావేశాలు, ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ ఆస్పత్రుల వైద్యులు డాక్టర్ విష?వర్ధన్ రెడ్డి, డాక్టర్ దివ్య తేజ, డాక్టర్ పద్మావతి, డాక్టర్ వెంకట సుమన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ శరత్ చంద్ర, డాక్టర్ సౌమ్య, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి.వెంగయ్య, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె.చంద్రావతి, హెల్త్ సూపర్వైజర్ వెంకటమ్మ, ఆరోగ్య సిబ్బంది, విలేజ్ హెల్త్ క్లినిక్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, హెల్త్ ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, హెల్త్ అసిస్టెంట్ వి.జనార్ధన్ రావు, ఎస్.శ్రీరాములయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రవేశపెట్టిన "సూపర్ జీఎస్టీ %--% సూపర్ సేవింగ్" పథకం ద్వారా ప్రజలకు ఆరోగ్యరంగంలో పెద్ద ఊరట లభించనుందని తెలిపారు. హెూమియో మరియు ఆయుష్ మందులు, ఆరోగ్య ఇన్సూరెన్స్, జీవిత భీమా, ఆస్పత్రుల ఆపరేషన్ పరికరాలు, షుగర్, బీపీ పరికరాలు మరియు ఔషధాలపై ఉన్న జీఎస్టీని 15% నుండి 5%కు తగ్గించారని, అలాగే క్యాన్సర్‌కు సంబంధించిన మందులపై జీరో జీఎస్టీ అమలు చేయడం ప్రజలకు పెద్ద ఉపశమనం కలిగిస్తుందని తెలిపారు. ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, మందులపై డబ్బులు సేవ్ చేసుకోవాలని, ఆరోగ్య భద్రతపై మరింత అవగాహన పెంపొందించుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు.

## మహర్షి ఉన్నత పాఠశాలలో క్రీడాపోటీల సెలెక్షన్లు.



**పోరుమామిళ్ల, అక్టోబర్ 9( నంది పత్రిక):** క్రీడా నైపుణ్యాలను వెలికితీసేందుకే సెలెక్షన్లు. గ్రామీణ ప్రాంతాల్లోని పిల్లల్లో క్రీడా నైపు ణ్యాలను వెలికితీసేందుకే సెలెక్షన్లు నిర్వహిస్తున్నారని శ్రీమహర్షి ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ లు గురుమోహన్, భాస్కర్, ప్రధానోపాధ్యాయులు బాల ఓబయ్య,పిడీలు. సుబ్బారావు,ఖదీర్బాషా,భాస్కర్రెడ్డి,రామసుబ్బయ్య లు పేర్కొన్నారు. వైయస్సార్ కడపజిల్లా పోరుమామిళ్ల పట్టణంలో శ్రీ మహర్షి ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ పెడరేషన్69 క్రీడాపోటీలలో భాగంగా ప్రభుత్వం తరుపున మండలలెవెల్క్రీడాపోటీలునిర్వహించారు. ఈ పోటీలలో పోరుమామిళ్ల మండల పరిధి లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, ప్రవేటు దాదాపు30 పాఠశాలలకు చెంది న 200 మంది విద్యార్థులు క్రీడాపోటీలలో పాల్గొన్నారు. బాలబాలికలకు వాలీబాల్, కబ్బడి, కోకో క్రీడాపోటీలు నిర్వహించారు. వాలీబాల్ పోటీలలో అండర్-14 కు 12 మంది,అండర్-17 కు 12 మంది, కబడ్డీ లో అండర్-14కు 12 మంది,అండర్-17 కు 12 మంది,కోకో కు అండర్-14కు 20 మంది,అండర్-17 కు 29 మంది వంతున బాలబాలికలుఎంపికఅయినట్లుప్రభుత్వం తరపున వచ్చిన సెలెక్షన్ కమిటీ పిడీలు సి.ఖదీర్ బాషా,సుబ్బా రావు, భాస్కర్ రెడ్డి లు తెలిపారు. ఇక్కడ సెలెక్ట్ అయిన క్రీడాకా రులు ఈనెల 18,19,20 తేదీల్లో మైదు కూరులో జరిగే జోనల్ గేమ్స్ లోపాల్గొనాల్సివస్తుందన్నారు. అక్క డ సెలెక్ట్ అయిన వారు జిల్లా,ఆతర్వాత రాష్ట్ర అక్కడ సెలెక్ట్ అయిన వారు జాతీ యస్థా యిలో ఆడాల్సివస్తుందన్నారు. ఈకార్యక్రమంలో పీఇటీలు శైలజ,షరీఫ్, ఖాదర్ బాషా,కిరణ్,కళ్యాణ్,చిన్నారా మయ్య,ప్రశాంతి,సుధా,సాయి,చాంద్,బాధరయ్య పాల్గొన్నారు

## ప్యారా లీగల్ వాలెంటీర్లకు శిక్షణ తరగతులు




**కర్నూలు నంది పత్రిక.....** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ అమరావతి వారి ఆదేశానుసారంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయ మూర్తి జి.కబర్ధి మరియు కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి, శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్ ఆధ్వర్యంలో ప్యారా లీగల్ వాలెంటీర్లకు గురువారం నాడు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగినది. ఈ శిక్షణ కార్యక్రమం నందు ప్యారా లీగల్ వాలెంటీర్లకు బాల్య వివాహాల నిరోధక చట్టం, వరకట్నం నిరోధక చట్టం, కార్మిక సంక్షేమ చట్టం, వినియోగదారుల రక్షణ చట్టం, రెవెన్యూ చట్టం, పిల్లల సంరక్షణ చట్టం, మున్నగు చట్టాల గురించి ప్యారా లీగల్ వాలెంటీర్లలకు అవగాహన కల్పించడం జరిగింది. లోక్ అదాలత్ లో తగాధా లకు తక్షణ పరిష్కారం లభిస్తుందని ఈ తీర్పుల పై అప్పీల్కు వీలులేదని చెల్లించిన కోర్టు ఫీజును తిరిగి ఇప్పించడం జరుగుతుందని మరియు లీగల్ సర్వీసెస్ సేవలను గురించి పౌరులందరికీ ప్యారా లీగల్ వాలంటీర్లు అవగాహన కల్పించాలని కోరారు.

## పేద,మధ్య తరగతి విద్యార్థులకు ప్రభుత్వ వైద్య విద్యను దూరం చేసే కుట్రనే ప్రైవేటీకరణ.

### ప్రభుత్వం మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేస్తే సహించేదే లేదు

### డాక్టర్ సుధీర్ ధారా వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త.

**నందికొట్కూరు అక్టోబర్ 9( నంది పత్రిక )** పేద మధ్య తరగతి కుటుంబానికి చెందిన విద్యార్థులకు ప్రభుత్వ వైద్య విద్యను దూరం చేసే కుట్రలో భాగంగానే ప్రభుత్వం మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణ చేయాలని దుర్మార్గపు చర్యకు కూటమి ప్రభుత్వం సిద్ధపడిందని, ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటీకరణను సహించేదే లేదని వైసీపీ నియోజవర్గ సమన్వయకర్త డాక్టర్ సుధీర్ దారా హెచ్చరించారు. గురువారం నందికొట్కూరు పట్టణంలోని వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సుధీర్ దార తన స్వగ ృహంలో మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణ పై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ సుధీర్ దారా మాట్లాడుతూ పేదవారికి ఉచిత వైద్య సేవలు అందాల అంటే మెడికల్ కళాశాలలో ప్రైవేట్ భాగస్వామ్యం తగదని అన్నారు. మెడికల్ కళాశాలను ప్రైవేటీకరణ చేయాలని కుట్ర కూటమి ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. మెడికల్ కళాశాలలో ప్రైవేట్ భాగస్వామ్యం టిడిపి నాయకుల మేలుకోసమేనని ఇది చాలా దుర్మార్గపు చర్యాన్ని , దీన్ని పూర్తిగా వైసిపి పార్టీ వ్యతిరేకిస్తుందని అన్నారు. ప్రైవేట్ పరం చేస్తే సీట్లను అమ్ముకోవడానికి పాల్పడుతుందని, ఇది పేద విద్యార్థులకు ప్రభుత్వ వైద్యం విద్యను దూరం చేయడమేనని కూటమి ప్రభుత్వ నిర?యాన్ని తప్పు పట్టారు. ప్రభుత్వం మెడికల్ కళాశాలలో ప్రైవేట్ భాగస్వామ్య నిర?యాన్ని మార్చుకోకపోతే పెద్ద ఎత్తున వైసిపి పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి జడ్పిటిసిలు సర్పంచులు వైసీపీ నేతలు పాల్గొన్నారు.



## రంగాపురంలో ఘనంగా పోషణ మాసోత్సవాలు.

### పౌష్టికాహారం, పరిశుభ్రతపై అవగాహన.



**కేసముద్రం, అక్టోబర్ 08(నంది పత్రిక):** ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16వ తేదీ వరకు నిర్వహిస్తున్న పోషణ్ అభియాన్ (పోషణ మాసం)కార్యక్రమంలో భాగంగా బుధవారం కేసముద్రం మండలం, పెనుగొండ సెక్టార్ లోని రంగాపురం అంగన్ వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగాపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన పోషణ్ అభియాన్ కార్యక్రమానికి అంగన్ వాడీ సూపర్ వైజర్ ఆర్.విజయ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పిల్లలు, బాలికలు, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులలో పోషకాహార లోపాన్ని తగ్గించేందుకు అంగన్ వాడీ టీచర్లు వారికి సలహాలు, సూచనలు అందజేయాలని తెలిపారు. నేటి సుపోషిత కిశోర బాలికలే రేపటి శక్తివంతమైన మహిళలని, తల్లులు, బాలింతలు, గర్భిణీ స్త్రీలు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూపర్ వైజర్ ఆర్.విజయ సూచించారు. ఈ సందర్భంగా వివిధ రకాల పండ్లు, కూరగాయలు, పాలు, గుడ్లు, ఆకు కూరలు, పప్పు దినుసుల ప్రదర్శన ఏర్పాటుచేసి పౌష్టికాహారంపై తల్లులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్లు కన్న జయమ్మ, ఎల్.ధనలక్ష్మి, ఎం.క్రాంతి, పి.పద్మజ తో పాటు పలువురు ఆయాలు, చిన్నారుల తల్లులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.



## సాంస్కృతిక కళా బృందంచే సామాజిక రుగ్మతలపై ప్రజలకు అవగాహన.



**కేసముద్రం, అక్టోబర్ 08(నంది పత్రిక):** గ్రామాలలో నెలకొన్న పరిసరాల పరిశుభ్రత, మూఢ నమ్మకాలు, ఆరోగ్య పరిరక్షణ, సామాజిక రుగ్మతల వంటి అంశాలపై బుధవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు డిపిఆర్ఓ రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి విభాగం దర్శనం యుగేందర్ కళాబృందంతో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు దర్శనం యుగేందర్, గిద్దె రాంనర్సయ్య, మెరుగు రవీందర్ గౌడ్, బొడ్డు కుమారస్వామి, మునికుంట్ల ఐలేష్ కుమార్, భక్కీ యాదయ్య, ఆరేపల్లి నరేష్, పందుల బిక్షపతి, కొదమూరు కీర్తి, డాంకీ రోజా, వజ్జా రాజ్యలక్ష్మి తదితర కళాకారులు పాల్గొన్నారు.

## లక్కవరం లో రాజ్యాంగ నిర్మాత విగ్రహం దగ్గర కొవ్వొత్తుల ర్యాలీతో నిరసన తెలిపిన మండల టిడిపి కూటమి నాయకులు.

### రాజ్యాంగ నిర్మాతను అవమానపరిస్తే.

### రక్త చరిత్ర నిన్ను క్షమించదు అంటున్న మండల నాయకులు

### చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ ఆదేశాలతో జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం లో కొవ్వొత్తులతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన.



**ఏలూరు చీఫ్ బ్యూరో అక్టోబర్ 9నంది పత్రిక** చిత్తూరు జిల్లా వెదురుకుప్పంలో అంబేద్కర్ విగ్రహంపై దాడి చేయడం దళితుల మనోభావాలపై దాడి చేయడంతో జంగారెడ్డిగూడెం మండలంలోని లక్కవరం గ్రామ పార్టీ అధ్యక్షులు గద్దె బాబి వెంకటసుబ్బారావు ఆధ్వర్యంలో లక్కవరం గ్రామంలో చింతలపూడి శాసనసభ్యులు ఆదేశాలతో కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దళితుల పట్ల వైసిపి ప్రభుత్వం తీరు చూస్తుంటే దళితులు అంటే ఆ ప్రభుత్వానికి లెక్కలేని తనమని కూటమి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## జిల్లా మాస్ మీడియా అధికారిగా ప్రకాష్ రాజు ను మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా ఏపీ ఎన్జీవో ఇంచార్జ్ ప్రెసిడెంట్ ప్రభాకర రెడ్డి



**కర్నూలు నంది పత్రిక......** జిల్లా మాస్ మీడియా అధికారిగా ప్రకాష్ రాజు పదోన్నతి పొందిన సందర్భంగా జిల్లాలో పనిచేస్తున్న డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ లు మరియు జిల్లా ఏపీ ఎన్జీవో ఇంచార్జ్ ప్రెసిడెంట్ ప్రభాకర రెడ్డి అద్వర్యం లో మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ప్రకాష్ రాజు కర్నూలు జిల్లా కే రావడాన్ని అందరూ హర్షం వ్యక్తం చేసినారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రజారోగ్య కార్యక్రమాలపై ప్రజలలో అవగాహన కల్పించుటకు ఆదరం సమన్వయం తో కలిసి పనిచేయాలని ప్రకాష్ రాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ డెమో చంద్రసేకర రెడ్డి , డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ లు శ్రీనివాస్ యాదవ్, షణ్ముఖుడు , శుభాషిని ,పద్మావతి , స్వర?గౌరి, క్రిషా? రెడ్డి , ఈశ్వరయ్య , అకరే భాష , జయలక్ష్మి పుష్పావతమ్మ, మానిటరింగ్ కన్సల్టెంట్ సుమలత పాల్గొన్నారు.

## కలెక్టర్ కార్యాలయం వద్ద ఉన్న అన్న క్యాంటీన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి



**కర్నూలు, నంది పత్రిక...** ..గురువారం రాత్రి కలెక్టర్ కార్యాలయం వద్ద ఉన్న అన్న క్యాంటీన్ ను జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్న క్యాంటీన్లో భోజనం చేస్తున్న వారితో కలెక్టర్ భోజనం బాగుందా, రుచిగా వండుతున్నారా, పరిసరాలు శుభ్రంగా ఉన్నాయా అని ఆరా తీశారు.. బాగుందని భోజనం చేస్తున్న వారు సమాధానం ఇచ్చారు..ఆ సందర్భంగా వండిన పదార్థాలను పరిశీలించారు.. భోజనం నాణ్యతగా ఉండాలని, రుచితో పాటు శుచిగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సరైన సమయానికి అన్న క్యాంటీన్ తెరవాలని కలెక్టర్ సిబ్బందిని ఆదేశించారు.



## శాశ్వత లోక్ అదాలత్ పై అవగాహన.

**కర్నూలు నంది పత్రిక ....** ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి బి.లీల వెంకట శేషాద్రి మరియు శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్ గురువారం నాడు కర్నూలు న్యాయ సేవా సదన్ నందు యన్ జి ఓ లకు స్టేక్ హెూల్డర్స్ కు శాశ్వత లోక్ అదాలత్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ వెంకట హరినాథ్ మాట్లాడుతూ శాశ్వత లోక్ అదాలత్ ప్రజలకు ప్రజలకు అందించే 10 సేవలపై వారికి అవగాహన కలిగించారు. శాశ్వత లోక్ అదాలత్ తో ప్రజలకు జరిగే ఉపయోగాల గురించి వివరించారు. ఈ సంవత్సరం శాశ్వత లోక్ అదాలత్ లో 121 కేసులు ఫైల్ అయితే అందులో 56 కేసులు విజయవంతంగా పరిష్కరించామని తెలిపారు.



# ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలి.





### స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ బాకీ కార్డ్ తో నాయకులను నిలదీయాలి.

### మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్.

**కేసముద్రం, అక్టోబర్ 09(నంది పత్రిక):** 2023 శాసనసభ ఎన్నికల మ్యానిఫెస్టోలో కాంగ్రెస్ ఇచ్చిన ఎన్నికల హామీల ప్రకారం ప్రజా సంక్షేమం జరగడంలేదని మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ అన్నారు. గురువారం ఎన్నికల గ్యారంటీ కార్డు ప్రకారం ఇవ్వవలసిన కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రజలకు పంచడానికి కేసముద్రం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా మండల బిఆర్ఎస్ కార్యాలయం ముందు పార్టీ శ్రేణులతో కలిసి ప్రజలతో మమేకమై కాంగ్రెస్ బాకీ కార్డు గురించి వివరించారు. కాంగ్రెస్ ఏ విధంగా మోసం చేసి అధికారంలోకి వచ్చిందో ప్రజలందరికీ తెలుసన్నారు. స్థానిక సంస్థల్లో పోటీ చేయడానికి వచ్చే కాంగ్రెస్ నాయకులను ప్రతి ఓటరు కాంగ్రెస్ బాకీ కార్డు చూపెట్టి నిలదీయాలని కోరారు. అలాగే పార్టీ శ్రేణులకు స్థానిక సంస్థల్లో ఎంపీటీసీలు, జెడ్పిటిసిలుగా పోటీ చేసే అభ్యర్థులను జాబితా తయారుచేసి గురువారం సాయంత్రం వరకు మండల కమిటీకి సమర్పించాలన్నారు. ప్రతి ఎంపీటీసీ పరిధిలో గ్రామ పార్టీ ఆధ్వర్యంలో కూర్చుని రిజర్వేషన్లకు అనుకూలంగా ఇద్దరి పేర్లను ప్రతిపాదించి మండల కమిటీకి అందజేయాలని కోరారు. అదేవిధంగా జరగబోయే సర్పంచ్ ఎన్నికల గురించి కూడా సమావేశంలో చర్చించి ఇద్దరి పేర్లను ప్రతిపాదించి రిజర్వేషన్లకు అనుకూలంగా పంపాలని సూచించారు. అధిష్టానం నిర?యం మేరకు అందరు క్రమశిక్షణతో నడుచుకొని పార్టీని విజయపథంలో నడిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహమ్మద్ నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, జిల్లా నాయకులు నీలం దుర్గేష్, మాజీ జెడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, మండల అధికార ప్రతినిధి మోడెం రవీందర్ గౌడ్, మాజీ ఎంపిటిసి దుబాకుల వెంకన్న, ముత్యాల శివకుమార్, రడం శ్రీను, కుమార్, లింగాల పిచ్చయ్య, కుమార స్వామి, తార్ సింగ్, భీమా నాయక్, వంగాల అశోక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బోడగుట్ట తండాలో పోషణ మాసోత్సవం



**కేసముద్రం, అక్టోబర్ 09(నంది పత్రిక):** అంగన్వాడి కల్వల క్లస్టర్ లోని పిక్లా తండా శివారు బోడగుట్ట తండా అంగన్వాడి సెంటర్లో గురువారం పోషణ మాసోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో పోషకాలను అందించే 20 రకాల పిండి వంటలు, కొత్త రకమైన వంటకాలు, అలంకరణ బాగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్ వైజర్ ఎస్ ప్రేమ జ్యోతి మాట్లాడుతూ చిన్నపిల్లలకు ఎలాంటి జంక్ ఫుడ్ ఇవ్వవద్దని, నూనె పదార్థాలు, చక్కెర, చిప్స్ వంటి వాటికి దూరంగా ఉంచాలన్నారు. గర్భిణీ స్త్రీలు ప్రతినెల పరీక్ష చేయించుకుని తగిన పోషకాహారం తీసుకోవాలన్నారు. గర్భిణీగా ఉన్నప్పుడు మంచి ఆహారం తీసుకుంటే ఆరోగ్యవంతమైన బేబీ జన్మిస్తుందని చెప్పారు. పిల్లల పెరుగుదల విషయంలో ఎప్పటికప్పుడు పోషకాహారం అందిస్తూ ఆరోగ్యంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వివిధ రకాల ఆహార పదార్థాలను చిరుధాన్యాలతో తయారుచేసి పిల్లలకు అందించారు. హాజరైన వారందరితో పోషకాహారంపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం గనె యాదగిరి, కార్యదర్శి ఇ.నివాస్ రెడ్డి, టీచర్ గనె పావన, క్లస్టర్ లోని అంగన్వాడి టీచర్లు జీ.నీల, టి.వాణి, ఈ.జ్యోతి, బి.సునీత, బి.స్వప్న, జి.పద్మ, ఆశ కార్యకర్తలు ఎం.నాగలక్ష్మి, ఎస్.ఉపేంద్ర, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, గ్రామస్తులు, పిల్లలు పాల్గొన్నారు.



## డిజిటల్ క్యూ ఆర్ కోడ్ గురించి వివరించిన మాజీ పంచాయతీ రాజ్, రూరల్ డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాదారు- పోతిరెడ్డి నాగార్జున రెడ్డి

**పోరుమామిళ్ల , అక్టోబర్ 9 ( నంది పత్రిక):** బెంగళూరులోని మార్తహళ్లి, హిందుస్తాన్ కాలేజీ సమీపంలో వైఎస్ఆర్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించిన డిజిటల్ క్యూ.ఆర్ కోడ్ కార్యక్రమంపై ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మాజీ పంచాయతీ రాజ్ %a% రూరల్ డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమాన్ని బెంగళూరులోని వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పీజీ విద్యార్థులు సంయుక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి గారు మాట్లాడుతూ ం రాష్ట్రంలో వైఎస్ఆర్సీపీ నాయకులపై, కార్యకర్తలపై జరుగుతున్న అరాచకాలు, అక్రమ కేసులు, హత్యాచారాలు ప్రజాస్వామ్యానికి మచ్చగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉన్న వైఎస్ఆర్సీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తున్నారని, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మాజీ మంత్రులపై కూడా కక్ష సాధింపుతో కేసులు బనాయిస్తున్నారని అన్నారు. ఈ పరిస్థితుల ద ృష్ట్యా పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి "డిజిటల్ బుక్" ఏర్పాటు చేసి ప్రతి కార్యకర్తకు భరోసా ఇస్తున్నారని తెలిపారు. ఈ డిజిటల్ బుక్‌లో తమపై జరిగిన అన్యాయాలను క్యూ.ఆర్ కోడ్ ద్వారా నమోదు చేయగలరని, వైఎస్ఆర్సీపీ మళ్లీ అధికారంలోకి వచ్చినప్పుడు ఆ అక్రమ కేసులు పెట్టిన పోలీస్ అధికారులు చట్టం ముందు నిలబెట్టబడతారని జగన్మోహన్ రెడ్డి గారు స్పష్టం చేశారని తెలిపారు.

నాగార్జున రెడ్డి గారు మాట్లాడుతూ, "ప్రతి కార్యకర్త ధైర్యంగా ఉండాలి. ప్రజా సమస్యలపై పోరాటం చేయాలి. మనం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి అన్యాయానికి న్యాయం జరుగుతుంది" అని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో రైతులకు గిట్టుబాటు ధరలు లేకపోవడం, యూరియా బ్లాక్ మార్కెట్‌లో అమ్ముడవడం, కల్తీ మద్యం ఎక్కడ చూసినా వ్యాపించడయివన్నీ టిడిపి పాలనలో ప్రజలపై జరుగుతున్న అన్యాయాలని అన్నారు. ఎల్లో మీడియా ఈ అంశాలపై మౌనంగా ఉంటుందని విమర్శించారు. ఎంపీ మిధున్ రెడ్డి పై కక్షతో అక్రమ కేసులు పెట్టి 72 రోజుల పాటు జైలులో ఉంచారని దుయ్యబట్టారు. ప్రజలు సోషల్ మీడియా,



యూట్యూబ్ ద్వారా నిజాలు తెలుసుకుంటున్నారని, ఇక ప్రజలకు ఎవరైనా చెప్పవలసిన అవసరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రవాస ఆంధ్రులు, వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలకు నాగార్జున రెడ్డి హ ృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గాజులపల్లి పెద్దిరెడ్డి, కాటసాని వెంకట్ రెడ్డి, కడప రమణారెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## సుప్రీం కోర్టు సిజె దాడిని ఖండించిన ఎంఆర్పిఎస్



**కేసముద్రం, అక్టోబర్ 09(నంది పత్రిక):** భారత సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడిని కేసముద్రం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్ము నాగరాజు ఖండించారు. గురువారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో కొమ్ము నాగరాజు మాట్లాడుతు దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయి పైన జరిగిన దాడి రాజ్యాంగం పై, ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా భావించాలన్నారు. దళిత బహుజనులపై దాడి రాజ్యాంగాన్ని అవమానించడమేనని, మతోన్మాద విష సంస్క ృతితోనే ఇలాంటి భౌతిక దాడులు జరుగుతున్నాయని, దేశాన్ని మనువాద కోణంలో పరిపాలించాలనే దురుద్దేశంతో కొంతమంది మనువాదులు దళితుల పట్ల చూపే కుట్రలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఈ సంఘటనను దళిత గిరిజన బహుజనులు వెనుకబడిన వర్గం మేధావులు ప్రజలు వ్యతిరేకించాలని కోరారు.

## పేద ప్రజలకు వైద్య సేవలో మిన్నగా ఉన్న ఎన్టీఆర్ వైద్య సేవను నిర్వీర్యం చేయకండి.




**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 09 . (నంది పత్రిక ):** రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఎన్టీఆర్ వైద్య సేవలను నిర్వీర్యం చేయాలని చూడడం విచారకరమని ప్రైవేట్ ఆసుపత్రులకు ఉన్న బకాయిలను చెల్లించి పునః ప్రారంభించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు ఒక ప్రకటన తెలిపారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. సోమన్న. అఖిలభారత యువజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి జి నాగరాముడు ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు మాట్లాడుతూ. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రైవేట్ ఆసుపత్రులకు ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు నుండి 2,700 కోట్లు బకాయిలు ఉన్నాయని వాటిని ఆంధ్రప్రదేశ్ స్పెషాలిటీ హాస్పిటల్ అసోసియేషన్ అక్టోబర్ 10వ తేదీ నుండి అమలు చేయమని రాష్ట్ర ప్రభుత్వానికి అలిమిట్టం చేయడం పేద ప్రజలకు ఎంతో అండగా ఉన్న ఎన్టీఆర్ వైద్య సేవలను అమలు కాకుండా జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు అనేక ఉచిత పథకాలకు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరుగుతుందని వైద్య సేవ బకాయిలు చెల్లించడంలో ఎందుకు నిర్లక్ష్యం చేసి ప్రజల ఆరోగ్యాలతో ఆడుకోవడం తగదని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ స్పెషాలిటీ ఆసుపత్రులకు ఉన్న బకాయిలను చెల్లించి ఎన్టీఆర్ వైద్య సేవలను పున ప్రారంభించాలని లేనిపక్షంలో సిపిఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేయవలసి వస్తుందని పై నాయకులు హెచ్చరించారు.

## ప్రజాభిప్రాయ సేకరణలో మెరుగైన శాతాన్ని సాధిస్తాం

### రెవెన్యూ అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతం చేస్తాం

### జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా



**నంద్యాల, నంది పత్రిక జిల్లా బ్యూరో సెప్టెంబర్ 9:-** ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలకు సంబంధించి ప్రజాభిప్రాయ సేకరణలో నంద్యాల జిల్లా రాష్ట్రంలోనే మెరుగైన ఫలితాలు సాధించేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. సంబంధిత శాఖాధికారులు పరస్పర సమన్వయంతో సమగ్ర ప్రణాళిక ప్రకారం పని చేయాలని ఆమె ఆదేశించారు. గురువారం సాయంత్రం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ ఆధ్వర్యంలో ఏపీ సచివాలయంలోని సిఎస్ కానారేన్స్ హాల్ నుండి వీడియో కానారేన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్లతో సానుకూల ప్రజా ద ృక్పథం, ఏజెంట్ స్పేస్‌లో డాక్యుమెంట్ అప్‌లోడ్, జి.ఎస్.డబ్ల్యు.ఎస్ విభాగం యొక్క మూడు అంచెల నిర్మాణం, సీజనల్ వ్యాధుల నివారణ, మందుల పంపిణీ, ఆసుపత్రుల్లో పారిశుధ్యం, రోగ నిర్ధారణ సేవలు, కొత్త స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ, రైతు సేవా కేంద్రాల తనిఖీలు, రైస్ మిల్లుల ట్యాగింగ్, ప్రధాన మంత్రి ఆదర్శ్ గ్రామ యోజన (పీఎంఏజివై) పురోగతి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ రిలీఫ్ మొత్తాల చెల్లింపులు, ఎస్సీ కార్పొరేషన్ కొనుగోలు చేసిన వాహనాల పారవేత, పెన్షన్ పునఃమూల్యాంకనం వంటి పలు అంశాలపై సమీక్ష చేపట్టారు. నంద్యాల కలెక్టరేట్‌లోని వీడియో కానారేన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి. విష? చరణ్, డిఆర్ఓ రామునాయక్, సంబంధిత శాఖాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో ప్రజాభిప్రాయ సేకరణ అంశాన్ని అత్యంత ప్రాముఖ్యంగా పరిగణిస్తున్నామని, ప్రజల అభిప్రాయాలను సమగ్రంగా సేకరించి మెరుగైన శాతం సాధించడమే లక్ష్యమని తెలిపారు. ఇటీవల తాను బేతంచర్ల మండలంలోని ఆర్.ఎస్. రంగాపురం గ్రామంలో ఉన్న మద్దిలేటి స్వామి ఆలయాన్ని సందర్శించారని, ఆలయంలో ప్రాకారం, గోపురం, మరుగుదొడ్లు నిర్మాణాలు వేగంగా కొనసాగుతున్నాయని వివరించారు. ఆలయంలో ప్రసాద నాణ్యతను పరిశీలించి ప్రతిరోజూ తాజాగా ప్రసాదం తయారు చేసేలా ఆలయ నిర్వాహకులకు సూచనలు ఇచ్చినట్లు ప్రధాన కార్యదర్శికి వివరించారు. రెవెన్యూ అంశాలపైనా జిల్లా పరిపాలన ప్రత్యేక ద ృష్టి సారిస్తోందని కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు 25 వేల జాయింట్ ఎల్పిఎంలు పరిష్కరించబడ్డాయని, పెండింగులో ఉన్నవాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. భూ సర్వే ప్రక్రియను మరింత వేగవంతం చేసి, భూసంబంధిత వివాదాల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని చెప్పారు. అంతకుముందు సి.ఎస్. మాట్లాడుతూ ప్రజా సేవలు గ్రామ, వార్డు స్థాయిల్లో సమర్థవంతంగా అమలవ్వాలనే దిశగా అధికారులు క ృషి చేయాలని, ప్రజల విశ్వాసం పొందడం ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని సూచించారు.




## రాష్ట్ర బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా శ్రీశైలం ఎన్నిక.



**కేసముద్రం, అక్టోబర్ 09(నంది పత్రిక):** హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సిఐటియు అనుబంధ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాలుగవ రాష్ట్ర మహాసభలలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కేసముద్రం మండలం కల్వల గ్రామానికి చెందిన తాడబోయిన శ్రీశైలం ఎన్నికయ్యారు. అలాగే రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా మహబూబాబాద్ జిల్లా నుండి మహిపాల్, కోటేశ్వర రావు, కొండ ఉప్పలయ్య, భాను జ్యోతిలను ఎన్నుకున్నారు.

## ప్రపంచ విప్లకారునికి "చే"కు ఘన నివాళి.

### ఏఐఏ డబ్ల్యూ యు నాయకులు జి. డేవిడ్ రాజ్

**ప్రొద్దుటూరు అక్టోబర్ 9 నంది పత్రిక** స్థానిక గీత ఆశ్రమంలోని శారదా జూనియర్ కళాశాల లో చేగువేరా వర్ధంతి సందర్భంగా నాయకులు గుర్రం డేవిడ్ రాజ్ విద్యార్థులతో కలిసి చేగువేరకు నివాళి అర్పించి అనంతరం మాట్లాడుతూ....... ఎర్నెస్టో " చే " గువేరా (14 మే 1928 – 9 అక్టోబర్ 1967) ఒక అర్జెంటీనా మార్క్సిస్ట్ విప్లవకారుడు , వైద్యుడు, రచయిత, గెరిల్లా నాయకుడు, దౌత్యవేత్త, రాజకీయవేత్త మరియు సైనికు అధికారి. అనేక దేశాల విముక్తి కోసం పోరాటం చేసిన యోధుడు. చిన్న వయసులోనే విప్లవ బాట పట్టిన నాయకుడు. భయపడటం ఎప్పుడు మానేస్తామో అప్పుడు మన జీవితం మొదలవుతుంది.

**అని సూక్తి చెప్పిన చేగువేరా.** ఎవరైతే అవినీతిని అన్యాయాన్ని ప్రశ్నిస్తుంటారు వారే నా వారసులు అని చెప్పారు. చేగువేరా అనీ అన్నారు. 09:10:1967 నా అమెరికా గూఢచార సంస్థ చేగువేరాను నిద్రపోతుండగా చుట్టుముట్టి కాల్పులు జరిపి చంపేశారు. ఈ వర్ధంతి నివాళి కార్యక్రమంలో ఆర్యన్, ఓబులేసు, విద్యార్థులు పాల్గొన్నారు.



## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అవమానించిన వారిని కఠినంగా శిక్షించాలి

### అంబేద్కర్ స్టూడెంట్ యూత్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. ఓబయ్య




**కడప జిల్లా బ్యూరో అక్టోబర్ 09: నంది పత్రిక** ఈ సందర్భంగా ఓబయ్య మాట్లాడుతూ.... భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న ప్రపంచ దేశాలు చేతులెత్తి నమస్కరించే మానవతా మూర్తి విద్యావేత్త ఐన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహమునకు చిత్తూరు జిల్లా అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసి నిప్పు అంటించారు ఇది రాష్ట్రవ్యాప్తంగా దళిత వర్గాలలో ఉద్రిక్తకు దారి తీసి వారి ఆగ్రహానికి గురిచేసింది ఇది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని ప్రత్యక్షంగా అవమానించడమే కాకుండా షెడ్యూల్ కులాల వారి ఆత్మ గౌరవం పై దాడి చేయడమేనని, దళతులను అవమానిచడం జాతికే అవమానం అని అంబేద్కర్ స్టూడెంట్ యూత్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ ఓబయ్య ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో బాబాసాహెబ్ అంబేద్కర్ నీ దేవుడిలా స్మరిస్తూ ఉంటారు ఎందుకంటే దేశ ప్రజలకు రాజ్యాంగాన్ని రాసి ఎంతోమందికి సూర్తీనిచ్చిన దేవుడు అలాంటి అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్ట దానికి చేతులు ఎలా వచ్చాయని వ్యక్తి నీచమైన, హేయమైన సంఘటనలని, ఇలాంటి సంఘటన లు జరగకుండా చూడాలని ఎవరైతే కారకులున్నారు వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని అన్నారు. లేని పక్ష ంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు..

# అంగన్వాడి సేవలు భేష్..

## మోడల్ ఫౌండేషన్ స్కూల్ రాష్ట్ర అధికారి కుసుమ



**చాగలమర్రి అక్టోబర్ 9 నంది పత్రిక** ఆళ్లగడ్డ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ , చాగలమర్రి మండలంలోని కదిరిపురం తాండ అంగన్వాడి కేంద్రంలో నిర్వహిస్తున్న సేవలు భేష్ అని రాష్ట్ర మోడల్ ఫౌండేషన్ స్కూల్ అధికారిని కుసుమ అన్నారు. గురువారం కదిరిపురం తండా లో నిర్వహించబడుతున్న పూర్వ ప్రాథమిక విద్యా విధానంపై పరిశీలించారు. ఈ సందరరేగా కేంద్రంలో టీచరు నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. పూర్వ ప్రాథమిక విద్యకు సంబంధించిన పి పి 1, పి పి 2 పుస్తకాలను పిల్లలకు టీచర్లు ఏ విధంగా వ్రాయిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. తెలుగు, ఇంగ్లీష్ అక్షరాలను గుర్తించేందుకు ఇటువంటి విధానాలు ఉపయోగిస్తున్నారో పిల్లలను ప్రశ్నలు అడిగి తెలుసుకోవడం జరిగింది. గత రెండు సంవత్సరాల క్రితం కదిరిపురం తండా అంగన్వాడి కేంద్రం ప్రత్యేక కేంద్రంగా అధికారులు ఎంపిక చేశారు. ఈ సందరరేగా రాష్ట్ర కార్యాలయం నుండి పాఠశాలలను పర్యవేక్షించి సమాచారం సేకరించారు. మట్టి బొమ్మలను, వివిధ రకాల చిత్ర పటాలను అంగన్వాడి కేంద్రంలో అలంకరించడంతో అంగన్వాడి టీచర్ బాలకులాయమ్మను, అంగన్వాడి సహాయకురాలు చంద్రమ్మను, అభినందించారు. పరిశీలనలో రాష్ట్ర మోడల్ ఫౌండేషన్ స్కూల్ సూపర్వైజర్ భాస్కర్ రెడ్డి, ఎంఈఓ అనురాధ, సిఆర్పి అమీర్ ఖాన్ , తదితరులు ఉన్నారు.

## ప్రధాని పర్యటన నేపథ్యంలో ఎంపీ నాగరాజు తో భేటీ అయిన ఎమ్మెల్సీ బీద రవిచంద్ర



**కర్నూలు నంది పత్రిక...** కర్నూలులో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పర్యటన నేపథ్యంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు తో టీడీపీ రాయలసీమ జోన్ 5 ఇంచార్జి, ఎం.ఎల్.సీ బీద రవిచంద్ర యాదవ్ భేటీ అయ్యారు.. నగరంలోని ఎంపీ కార్యాలయంలో ఎంపీ నాగరాజు తో సమావేశామైన ఆయన ఈ నెల 16 న ఓర్వకల్ మండలం నన్నూరు టోల్ ప్లాజా వద్ద జరిగే మోదీ బహిరంగ సభకు సంబంధించి జన సమీకరణ తో పాటు ఏర్పాట్ల పై చర్చించారు.. సమావేశం అనంతరం మొదటి సారి తన కార్యాలయానికి వచ్చిన ఎం.ఎల్.సీ బీద రవిచంద్ర కు ఎంపీ శాలువాతో సత్కరించి, వెంకటేశ్వర స్వామి ప్రతిమను అందజేశారు...ఈ కార్యక్రమంలో డి.సి.ఎం.ఎస్ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్, రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్లు రామక ృష?, వెంకటరాముడు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకటరాముడు తో పాటు పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు...



## కలెక్టర్లతో సిఎస్ వీడియో సమావేశం..

### ఏలూరు కలెక్టరేట్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి



**ఏలూరు,చీఫ్ బ్యూరో అక్టోబర్, 9 :నంది పత్రిక** జిల్లాలో ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామ యోజన పథకంలో ఎంపిక చేసిన గ్రామాలలో అభివ ృద్ధి కార్యక్రమాలు నిర్దేశించిన సమయంలోగా పూర్తిచేస్తామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ కు తెలియజేసారు. ఏపీ సచివాలయంలోని సిఎస్ కానారేన్స్ హాల్ నుంచి గురువారం ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామ యోజన,సీజనల్ వ్యాధుల నియంత్రణ, ప్రభుత్వ పథకాల పట్ల ప్రజల సంత ృప్తి స్థాయి, పారిశుద్ధ్యం, ,ఎస్.సి., ఎస్టీ లపై దాడుల కేసులలో బాధితులకు పరిహారం. విభిన్న ప్రతిభావంతుల పెన్షన్ల పునః పరిశీలన, కొత్త రేషన్ కార్డుల పంపిణీ, ఆసుపత్రులలో వైద్య సేవలు, తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్లతో సీఎస్ వీడియో కానారేన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందరరేగా జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాలను కలెక్టర్ వెట్రిసెల్వి సీఎస్ కి వివరించారు. ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామ యోజన పథకంలో జిల్లాలో 81 గ్రామాలను ఎంపిక చేయడం జరిగిందని, ఆయా గ్రామాలలో నిర్దేశించిన అభివ ృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణకు పారిశుద్ధ్య కార్యక్రమాలను చేస్తున్నామన్నారు. సీఎస్ విజయానంద్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలులో ప్రజల సంత ృప్తి స్థాయిని మరింత పెంచేలా అధికారులు పనిచేయాలన్నారు. ప్రధానమంత్రి ఆదర్శ్ గ్రామ యోజన పథకంలో ఎంపిక చేసిన గ్రామాలలో నిర్దేశించిన అభివ ృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు పూర్తిస్థాయిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు మెరుగైన వైద్య సేవలందేలా కలెక్టర్లు పర్యవేక్షించాలన్నారు. ఎస్.సి., ఎస్టీ లపై దాడుల కేసులలో బాధితులకు నిబంధనల మేరకు పరిహారం అందేలా చూడాలన్నారు. డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, జిల్లాపరిషత్ సీఈఓ శ్రీహరి, డిఆర్డిఏ పీడీ ఆర్. విజయరాజు, డిఎంహెచ్ఓ పి .జె. అమ ృతం, ట్రాన్స్కో ఎస్ఈ సాల్మన్ రాజు, సిపిఒ వాసుదేవరావు, ప్రభ ృతులు పాల్గొన్నారు.

## 'సదరం' పరీక్షల్లో ప్రభుత్వ నిబంధనలు పాటించండి.

### కమిషనర్ ఎన్. మౌర్య.



**తిరుపతి చీఫ్ బ్యూరో అక్టోబర్ 9నంది పత్రిక** సదరం ధ్రువ పత్రాల కొరకు నిర్వహించే పరీక్షలను పారదర్శకంగా ప్రభుత్వ నిబంధలను పాటిస్తూ నిర్వహించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య వైద్యులకు సూచించారు. వికలత్వం యొక్క శాతాన్ని నిర్ధారిస్తూ రుయాసుపత్రి లో నిర్వహిస్తున్న పరీక్షా కేంద్రాలను గురువారం ఉదయం కమిషనర్ తనిఖీ చేశారు. ఏ విధంగా పరీక్షలు చేస్తారు, రోజూ ఎంతమందికి పరీక్షలు నిర్వహిస్తున్నారనే విషయాలను రుయా వైద్యులు కమీషనరకు వివరించారు. చెవి, ముక్కు, ఎముకలు, మానసిక రోగులకు ఈ పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వైద్యులు అందించే సదరం ధ్రువ పత్రాల మేరకు వికలాంగులకు పింఛన్లు పంపిణీ చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఇందులో ఎటువంటి అవకతవకలు లేకుండా ప్రభుత్వ నిబంధనల మేరకు పారదర్శకంగా పరీక్షలు చేయాలాని వైద్యులకు సూచించారు. పరీక్షల కొరకు వఛ్ఛే వారికి తాగునీరు, నీడ తదితర మౌళిక వసతులు కల్పించాలని తెలిపారు. రోజుకి వందమందికి పరీక్షలు చేసేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. డిప్యూటీ కమిషనర్ డిప్యూటీ కమిషనర్ అమరయ్య, రుయా సూపరింటెండెంట్ డాక్టర్ రాధ, ఆర్ ఎం ఓ డాక్టర్ హరిక ృష?, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, పలువురు వైద్యులు ఉన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన.. నందికొట్కూరు ఇంచార్జ్ ధార సుధీర్



**జూపాడుబంగ్లా అక్టోబర్ 9 (నంది పత్రిక)** మండల పరిధిలోని తాటిపాడు గ్రామ సీనియర్ నాయకులు మాజీ మండల వైసిపి ప్రెసిడెంట్ వంగల శంకర్ రెడ్డి అనారోగ్యంతో మ ృతి చెందాడు. విషయం తెలుసుకున్న నందికొట్కూర్ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ ధార సుధీర్ గురువారం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పోచ జగదీశ్వర్ రెడ్డి, పి.లింగాపురం గ్రామ సర్పంచ్ కేశవరెడ్డి నాగార్జున్ రెడ్డి, వైస్ ఎంపీపీ క ృషా?రెడ్డి, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి. కమిషనర్ ఎన్. మౌర్య



**తిరుపతి చీఫ్ బ్యూరో అక్టోబర్ 9నంది పత్రిక** సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని, లేకుంటే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ ఎన్. మౌర్య సచివాలయ సిబ్బందిని హెచ్చరించారు. గురువారం సాయంత్రం జ్యోతి థియేటర్ సమీపంలోని 30వ వార్డు సచివాలయాన్ని కమిషనర్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండడం లేదనే పిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని తెలిపారు. పనివేలల్లో ఎవరైనా ప్రజలకు అందుబాటులో లేకుంటే వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ప్రజల నుండి వఛ్ఛే పిర్యాదులను పరిశీలించి వీ లైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు. ఆయా విభాగాల కార్యదర్సులు అని వేరు కాకుండా అందరూ కలసి కట్టుగా అబ్జివ ృద్ధి, పారిశుధ్య పనులను మెరుగ్గా చెపట్టాలని ఆదేశించారు. కమిషనర్ వెంట సచివాలయ సిబ్బంది ఉన్నారు.



## సాహిత్యంలో హంగేరియన్ రచయితకు నోబెల్ ప్రైజ్

సాహిత్య రంగంలో ఈ ఏడాది నోబెల్ బహుమతి హంగేరియన్ రచయిత లాస్లో క్రాస్నహోర్కైని వరించింది. ఆయన విలక్షణమైన, దార్శనిక రచనలకు ఈ అత్యున్నత పురస్కారం దక్కినట్లు స్వీడిష్ అకాడమీ గురువారం అధికారికంగా ప్రకటించింది. ప్రపంచ వినాశనం వంటి తీవ్ర భయానక పరిస్థితుల మధ్య కూడా కళకు ఉన్న అపారమైన శక్తిని తన రచనల ద్వారా బలంగా చాటి చెప్పినందుకు గాను లాస్లోకు ఈ గౌరవం అందిస్తున్నట్లు నోబెల్ కమిటీ తన ప్రకటనలో పేర్కొంది. ఆయన సాహిత్యం సమకాలీన ప్రపంచంలోని సంక్లిష్టతలను, మానవ అస్తిత్వ వేదనను వినూత్న శైలిలో ఆవిష్కరిస్తుందని ప్రశంసించింది. లాస్లో క్రాస్నహోర్కై తన రచనలతో ఆధునిక సాహిత్యంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. ఇప్పుడు నోబెల్ బహుమతితో ఆయన కీర్తి విశ్వవ్యాప్తమైంది.




## భారతదేశ మొట్ట మొదటి ముస్లీం మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ 125వ వర్ధంతి మరియు మాన్యశ్రీ కాన్షీరామ్ 19 వ వర్ధంతి



**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 09 . (నంది పత్రిక ):** భారతదేశ మొట్ట మొదటి ముస్లీం మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ 125 వ వర్ధంతి మరియు బహుజనుల ఆశాజ్యోతి మహిళల పక్షపాతి, అలుపెరుగని పోరాట యోధుడు మాన్యశ్రీ కాన్షీరామ్ 19 వ వర్ధంతి సందరరేగా యస్సీ యస్టీ బీసీ మైనార్టీ మహిళా ఐక్య వేదిక ప్రధాన కార్యాలయంలో వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందరరేగా మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావుపూలే భార్య సావిత్రిబాయి పూలే తో పాటు దళిత బాలికలకు,మహిళలకు విద్యను అందించడంలో ప్రధాన పాత్ర పోషించిన భారతదేశ మొట్ట మొదటి ముస్లీం మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ సేవలు చిరస్మరణీయం అని ఆమె అన్నారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మీ మాట్లాడుతూ కులాన్ని నిర్మూలిద్దాం బహుజన సమాజాన్ని నిర్మిద్దాం నినాదంతో దేశవ్యాప్త ఉద్యమాన్ని చేపట్టి బహుజనుల గొంతుకైన పోరాట యోధులు మాన్యశ్రీ కాన్షీరామ్ అని ఆమె అన్నారు. రాజ్యాధికారం కోసం క ృషి చేసి దళిత మహిళను ముఖ్యమంత్రి ని చేసిన మహనీయులు బహుజనుల ఆశాజ్యోతి కాన్షీరామ్ అని ఆమె అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ వదిలి వెళ్ళిన బాధ్యతలను కాన్షీరామ్ తన భుజాన వేసుకొని బహుజన రాజ్యాధికారం కోసం అంబేద్కర్ చెప్పిన మాస్టర్ కీ రుచిని బహుజనులకు చూపించినది మాత్రం కాన్షీరామ్ అని ఆమె అన్నారు. బహుజనులపై దాడులు,అత్యాచారాలు, వివక్షత పోవాలంటే మనం రాజ్యాధికారం చేపట్టాలని చెప్పిన బహుజన మేధావి మాన్యశ్రీ కాన్షీరామ్ అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పాలెం రాధ, కటికె భాను, ఈరమ్మ , ఆకుతోట పద్మావతి ,ఖాసీంబి, రేవతి , షేకున్ బీ, కొమ్ము పెద్దక్క, ఖాజాబీ రంగమ్మ , లక్ష్మీ, కళావతి, అమీనా తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్ బదిలీ..

### జిల్లా జాయింట్ కలెక్టర్ గా కొల్లబత్తుల కార్తీక్..



**నంద్యాల నంది పత్రిక జిల్లా బ్యూరో సెప్టెంబర్ 9 :-** జిల్లా జాయింట్ కలెక్టర్ సి. విషు? చరణ్ బదిలీ అయ్యారు. నూతన జాయింట్ కలెక్టర్ గా కొల్లబత్తుల కార్తీక్ నంద్యాల కు రానున్నారు. గత కొన్ని రోజులుగా జాయింట్ కలెక్టర్ ల బదిలీలు వాయిదా పడుతూ వచ్చాయి. బదిలీలు ఉంటాయా లేదా అన్న మీమాంసాలో రాష్ట్ర ప్రభుత్వం 31 మంది ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అందులో భాగంగా నంద్యాల జిల్లాలో జాయింట్ కలెక్టర్ విషు? చరణ్ ను డిప్యుటీ సెక్రటరీ సోషల్ వెలోఠరే డిపార్ట్ మెంట్ కు బదిలీ చేయగా ఆయన స్థానంలో 2020 బ్యాచ్ కు చెందిన కొల్లబత్తుల కార్తీక్ ను నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ గా నియమించారు.

## తిప్పనపల్లెలో ప్రభుత్వ భూములపై అక్రమ ఆక్రమణలు తొలగింపు

### ఆక్రమణదారులపై క్రిమినల్ కేసులు కఠిన చర్యలు తీసుకోబడతాయని అధికారుల హెచ్చరిక



**బద్వేల్, అక్టోబర్ 9 ( నంది పత్రిక):** తిప్పనపల్లి రెవిన్యూ గ్రామ పరిధిలో కొందరు వ్యక్తులు ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించి పోల్స్ నాటినట్లు గుర్తించిన రెవిన్యూ శాఖ అధికారులు, ఈ రోజు (09.10.2025) సాయంత్రం ఆ ఆక్రమణలను తొలగించారు. తెలగాపురం గ్రామానికి చెందిన శ్రీ మనికాల వెంకటసుబ్బయ్య (తండ్రి: సుబ్బయ్య) అనువారు తిప్పనపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 407-1లో ఎకరాలు 3.23 సెంట్లు, సర్వే నంబర్ 410లో ఎకరాలు 0.60 సెంట్లు, సర్వే నంబర్ 416-1లో ఎకరాలు 0.90 సెంట్ల ప్రభుత్వ భూమిని అనధికారికంగా ఆక్రమించినట్లు తేలింది. సదరు పోల్స్ తొలగించి ఆక్రమణను అరికట్టడమైనది.అలాగే, తిప్పనపల్లెలోని బొంత గోపాల్ రెడ్డి (తండ్రి: గోపిరెడ్డి) అనువారు సర్వే నంబర్ 413లో ఎకరాలు 1.70 సెంట్లు, సర్వే నంబర్ 414లో ఎకరాలు 4.15 సెంట్ల ప్రభుత్వ భూమిని ఆక్రమించగా, ఆ పోల్స్ కూడా తొలగించి భూమిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకున్నారు. తదుపరి, కత్తెరపల్లి సురేష్ కుమార్ రెడ్డి (తండ్రి: నారాయణ రెడ్డి) అనువారు సర్వే నంబర్ 412-1లో ఎకరాలు 1.63 సెంట్లు, సర్వే నంబర్ 412లో ఎకరాలు 1.25 సెంట్ల ప్రభుత్వ భూమిని ఆక్రమించినట్లు తేలడంతో, సంబంధిత పోల్స్ తొలగించి ఆక్రమణను అరికట్టడమైనది.ఈ ఆక్రమణదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వ భూములను ఎవరు ఆక్రమించినా వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ సందరరేగా ం బద్వేల్ మండలం పరిధిలోని గ్రామీణ మరియు మున్సిపాలిటీ ప్రాంతాలలో ఎవరైనా ప్రభుత్వ భూములు లేదా ఇంటి స్థలాలను ఆక్రమించినట్లయితే, వారిపై కఠినచర్యలు తీసుకోబడతాయని అధికారులు స్పష్టంగా హెచ్చరించడమైనది.

## కార్తీకమాసం ఆహ్వాన పత్రికను విడుదల చేసిన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థాన ట్రస్ట్

**పోరుమామిళ్ల, అక్టోబర్ 9 (నంది పత్రి):** కడప జిల్లా, పోరుమామిళ్ల పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో వెలసిన శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం అండ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రానున్న కార్తీకమాసం పురస్కరించుకొని ఈరోజు ఆహ్వాన పత్రికను విడుదల చేయడం జరిగింది.కార్తీకమాసంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ తగిన ఏర్పాట్లు చేస్తోందని ప్రధాన కార్యదర్శి మధు శర్మ తెలిపారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ స్వామివారికి విశేషంగా సుప్రభాత సేవ, అభిషేకాలు, అర్చనలు, ఏకాంత సేవలు, గుడి ఉత్సవం, హెూమాధి కార్యక్రమాలు, తీర్థ ప్రసాద వితరణ, అన్నదానాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.అలాగే ప్రతి శుక్రవారం కోలాటం న ృత్య ప్రదర్శన ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. భక్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని దేవదేవుని ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త కె. సత్యనారాయణ రెడ్డి, కమిటీ సభ్యులు డి. విజయభాస్కర్ రెడ్డి, సి. నాగేశ్వర్ రెడ్డి, జి. రామిరెడ్డి, ఎ. మురళి, ఎం. శ్రీకాంత్, టి. సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్యం మేరకు అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయాలి...!!



### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**వైఎస్సార్ కడప జిల్లా, అక్టోబర్ 9** : ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను నిర్దేశిత లక్ష్యం మేరకు.. పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి జీఎస్ డబ్ల్యుఎస్ సేవలు, వైద్య ఆరోగ్య సదుపాయాలు, పౌరసరఫరాల, రైతు సేవా కేంద్రాల్లో సేవలు,%ళాహీూ౯%, ఎస్సి ఎస్టీ అట్రాసిటీ పరిహారం, %ూజ% కార్పొరేషన్ కొనుగోలు చేసిన వాహనాల పంపిణీ, పెన్షన్ల పునః మూల్యాంకనం తదితర అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కానారేన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్. డా.శ్రీధర్ చెరుకూరి తోపాటు జేసీ అదితి సింగ్ హాజరయ్యారు. సిఎస్ వీసీ ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... సానుకూల ప్రజా దృక్పథం, ఏజెంట్ స్పేస్ కోసం డాక్యుమెంట్ అప్‌లోడ్, %+ూబొ% విభాగం యొక్క 3 అంచెల నిర్మాణం పూర్తి చేయాలన్నారు.సీజనల్ వ్యాధులు, డ్రగ్స్ పంపిణీ, ఆసుపత్రులలో పారిశుధ్యం, ఆసుపత్రులలో రోగ నిర్ధారణ సేవలపై దృష్టి సారించాలన్నారు. కొత్త స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ, రైతు సేవా కేంద్రాల తనిఖీ (%=ాఖ%), రైస్ మిల్లులకు ట్యాగింగ్ మరియు తనిఖీ లు నిర్వహించాలన్నారు ప్రధాన మంత్రి ఆదర్శ గ్రామ యోజన



(%ళాహీూ౯%) పురోగతి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ రిలీఫ్ మొత్తం చెల్లింపులు చేపట్టాలన్నారు.%ూజ% కార్పొరేషన్ కొనుగోలు చేసిన వాహనాల పంపిణీ,పెన్షన్ల పునః మూల్యాంకనం వంటి మొదలైన అంశాలపై జిల కలెక్టర్ జిల్లా అధికారులకు సూచనలు ఇచ్చారు.ఈ సమావేశంలో సీపీఓ హాజరతయ్యా,జెడ్పీ సీఈవో ఓబులమ్మ,మెప్మా పిడి కిరణ్ కుమార్,సోషల్ వెలారే డిడి సరస్వతి,ఇతర జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు. స.పౌ.సం. శాఖ, వైఎస్ఆర్ కడప జిల్లా.

## సుప్రీంకోర్టు జడ్జి బి ఆర్ గవాయ్ పై దాడి హేయమైన చర్య



**ఆళ్లగడ్డ ప్రతినిధి అక్టోబర్ 9 నంది పత్రిక** దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు జడ్జి బి ఆర్ గవాయ్ పై న్యాయవాది రాకేష్ కిషోర్ చెప్పు విసరడం హేయమైన చర్య అని మాల మహానాడు రామోజీ ఇమ్మానుయేల్ వర్గం నంద్యాల జిల్లా ఇంచార్జి బి. చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రమళ్ళ చక్రవర్తి లు ఖండించారు. గురువారం ఆళ్లగడ్డ పట్టణం నాలుగు రోడ్ల సర్కిల్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమానికి జే ఎ సి కన్వీనర్ బీరువాల బాష మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు జడ్జి బిఆర్ గవాయ్ పై న్యాయవాది రాకేష్ కిషోర్ చెప్పు విసరడం దుర్మార్గం అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం గా ఉన్న మన భారత దేశంలో ఇటువంటి మతపరమైన అంశాలు లేవనేత్తడం సరికాదన్నారు. దాడి చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రామోజీ ఇమ్మానుయేల్ వర్గం ఆళ్లగడ్డ అధ్యక్షులు బద్రి వెంకట నారాయణ, రుద్రవరం మండలం అధ్యక్షులు కేత బ్రహ్మం,ఆళ్లగడ్డ జకార్య, షేక్ నూర్ బాష, షెక్షావాలి, పాల్గొన్నారు.

# ప్రపంచ విప్లవకారుడు చేగువేరా 57వ వర్ధంతి వేడుకలు




**కడప జిల్లా బ్యూరో అక్టోబర్ 9 నంది పత్రిక** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడియస్‌యు ఆధ్వర్యంలో చేగువేరా 57వ వర్ధంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. గురువారం నాడు కడప నగరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కామ్రేడ్ చేగువేరా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా విప్లవ జోహార్లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న మాట్లాడుతూ.. చేగువేరా విద్యార్థి దశ నుంచి విప్లవభావాలకు ఆకర్షితుడి ప్రపంచ విప్లవకారులలో ప్రముకడుగా నిలిచాడని తెలిపారు.లాటిన్ అమెరికా దేశాలలోని బొగ్గుగని కార్మికుల దీనవస్తుడు అక్కడి పేద ప్రజలకు అభ్యున్నతాకి ఉద్యమించాడని అమెరికావంటి సామ్రాజ్యవాద దేశాలకు వ్యతిరేకంగా వీరోచిత పోరాటాలు నిర్వహించి అమెరికా ఎదురెళ్లి ప్రాణాలర్పించిన వీరయోధుడు చేగువేరా అని ఆయన ధైర్య సహసలను ప్రసంచిచాడు.చేగువేరా నేటి ప్రపంచంలోని యువతకు ఆదర్శంగా సూర్తిగా నిలిచాడని,ఆయన ఆశయ సాధనకు మనమంతా కృషిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిడియస్ యు నాయకులు వసుంధర, భార్గవి,హర్షిని,అర్చన,రాణి, సాయి శ్రీనివాస్, ఖాదర్ వలి, తరుణ్, శ్రీనివాస్ రెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఆలూరులో తెలుగుదేశం జెండా ఎగురవేయడమే ధ్యేయం.. వైకుంఠం జ్యోతి.



**ఆలూరు..** కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేయడమే ధ్యేయమని ఆలూరు టీడీపి ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి,శివ ప్రసాద్ లు అన్నారు. గురువారం మొలగవల్లి గ్రామానికి చెందిన ఎంపిటిసి బంగారు పటేల్ యాదవ్ ఆధ్వర్యంలో భారీగా టీడీపి నాయకులు, కార్యకర్తలు వచ్చి వైకుంఠం దంపతులు కు శాలువా కప్పి పూలమాలతో సన్మానం చేశారు.భారీ గజమాలతో సత్కరించారు. గ్రామంలో ఏ సమస్య వచ్చినా టీడీపి నాయకులు,పెద్దలు అందరూ కలిసి పరిస్కారం చేసుకోవాలని అన్నారు.అనంతరం బంగారు పటేల్ యాదవ్ మాట్లాడుతూ వైకుంఠం జ్యోతి వెంట ఉండి గ్రామంలో, మండలంలో పార్టీ అభివృద్ధి కి తోడ్పాటు అందిస్తామని అన్నారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోడిగుడ్ల రామక ృష?,మాణిక్య,డాక్టర్ బజారి,మాణిక్య రెడ్డి,గోపాల్,నరసింహులు,వార్డు మెంబర్లు ఐకాంత్, జలందర్,మాజీ మెంబర్ లు మురళి,చంద్ర,శేకు, ఉసేన్,హాజీ,నరసప్ప,లింగన్న లు పాల్గొన్నారు.



## జిలాల్లో రెండు రోజులలో ఉద్యమ స్థాయిలో పారిశుద్ధ్య కార్యక్రమాలు

### అన్ని పాఠశాలలు, వసతిగృహాలలో పారిశుద్ధ్యం, ఫీవర్ సర్వే, వైద్య శిబిరాలు

### జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశాలతో కదిలిన జిల్లా యంత్రాంగం



**ఏలూరు,చీఫ్ బ్యూరో అక్టోబర్, 9 :నంది పత్రిక** జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ వసతి గృహాలలో జిల్లా యంత్రాంగం ఉద్యమ స్థాయిలో పెద్దఎత్తున పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించింది. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ వసతి గృహాలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలు, షెడ్యూల్డ్ కులాలు, తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీస్ శాఖలకు చెందిన పాఠశాలలు, వసతి గృహాలలో బ్లీచింగ్ చల్లడం, పారిశుధ్య కార్యక్రమాలు, దోమలు వ్యాపించకుండా ఫాగింగ్, త్రాగునీటి నీటి ట్యాంకులు శుభ్రపరిచే పనులు, ఫీవర్ సర్వే, వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి విద్యార్థులకు వైద్య పరీక్షలను రెండు రోజులలో ఉద్యమ స్థాయిలో చేపట్టారు. కలుషిత త్రాగునీరు ద్వారా అతిసారం, కామెర్లు వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉండడంతో త్రాగునీటి ట్యాంకులను శుభ్రంచేసి, క్లోరినేషన్ చేశారు. త్రాగునీటి పైప్ లైన్లకు ఎక్కడైనా డ్రైనేజి పైప్ లైన్లు కలిసి త్రాగునీరు కలుషితం అవుతున్నాయేమోనని పరిశీలించి, వెంటనే వాటికి మరమ్మత్తులు చేశారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఏదైనా వ్యాధులు గుర్తిస్తే వెంటనే వైద్య సిబ్బంది చికిత్స అందిస్తున్నారు. జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలతో ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాలు,పాఠశాలలు, వసతి గృహాలలో సీజనల్ జ్వరాలు, వ్యాధులు నియంత్రించేందుకు అవకాశం ఉంది.

## అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన వైసీపీ సర్పంచ్ ను శిక్షించాలి

### టిడిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బిర్రు గుర్రప్ప



**జమ్మలమడుగు అక్టోబర్ 9 నంది పత్రిక** చిత్తూరు జిల్లాలో అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టినా వైసీపీ సర్పంచ్ గోవిందయ్య ను తక్షణమే అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని టీడీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బిర్రు గుర్రప్ప అలియాస్ సంతోష్ డిమాండ్ చేశారు. దళితులను అవమానించే రీతిగా వైసీపీ నాయకులు అంబేద్కర్ విగ్రహాన్ని కి నిప్పు పెట్టారు, గత ప్రభుత్వం లో కూడా వాళ్ళ నాయకుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి దళితుల పట్ల చిన్న చూపు చూసి ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను పక్కదారి పట్టించి ఎస్సీలకు రావలసిన లోన్స్ మరియు రాయితీలు ఆపేసి ఎస్సీ కుటుంబాలను చిన్నాభిన్నం చేశాడు. అందుకనే ప్రజలు తగిన బుద్ధి చెప్పి వాళ్ళని 11 సీట్లకు పరిమితం చేశారు. ఇకనైనా వైసీపీ నాయకులు బుద్ధి తెచ్చుకోని ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు చేయవద్దు అని బిర్రు గుర్రప్ప హెచ్చరించారు.

## మంత్రి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు ఆర్.జె ప్రకాష్ మాదిగ



**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 09 . (నంది పత్రిక ):** నంద్యాల.... ఎస్సీ వర్గీకరణ చేసిన టీడీపీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) జాతీయ కమిటీ ఆధ్వర్యంలో నంద్యాల టిడిపి పార్టీ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు ఆర్.జె ప్రకాష్ మాదిగ.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు ఆర్.జె ప్రకాష్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేయాలని గత 30 ఏళ్లుగా తాము అలుపెరుగని ఎన్నో పోరాటాలను చేస్తూ వచ్చామని అన్నారు. ఎస్సీ వర్గీకరణను రాజ్యాంగ బద్ధంగా చేసిన తెలుగుదేశం పార్టీకి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏసీవీ సుబ్బయ్య మాదిగ, రాష్ట్ర నాయకులు గద్దల చిన్న వెంకటేశ్వర్లు, కిట్టన్న మాదిగ,గంధం శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు ఎన్ లక్ష్మణ్ మాదిగ, జిల్లా నాయకులు మధు, ఎల్లయ్య, సర్వయ్య, రాజశేఖర్ మరియు బీసీ నాయకులు నాగ శేషు యాదవ్ తదితరులు పాల్గొన్నారు




# సాంస్కృతిక కార్యక్రమాలు



**దేవస్థానం, శ్రీశైలం సెప్టెంబర్ 09 (నంది పత్రిక)** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈరోజు (09.10.2025) శ్రీ అమ్మిరెడ్డి రఘునాథరెడ్డి మరియు వారి బృందం, నెల్లూరు వారిచే మహాభారతఘట్టాలు / ఏకపాత్రాభినయం ప్రదర్శించబడుతోంది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ మహాభారతఘట్టాలు / ఏకపాత్రాభినయం కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర?ంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# నరాల జయ చంద్రా రెడ్డి మృతికి కళారాధన నివాళి

### -నంద్యాల సిటీ కేబుల్ మేనేజింగ్ డైరెక్టర్ గా నంద్యాల పట్టణానికి విశిష్ట సేవలు

### -సాంస్కృతిక, కళా రంగాలను విశేషంగా ప్రోత్సహించిన జయ చంద్రారెడ్డి



**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 09 . (నంది పత్రిక ):** నంద్యాల సిటీ కేబుల్ మేనేజింగ్ డైరెక్టర్ గా సేవలు అందించిన నరాల జయ చంద్రారెడ్డి బుధవారం హైదరాబాదులో మృతికి కళారాధన నంద్యాల సాంస్కృతిక సంస్థ తీవ్ర విచారాన్ని వ్యక్తం చేస్తోంది. ఈ సందర్భంగా కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదన రావు,డాక్టర్ రవి కృష? మాట్లాడుతూ నంద్యాల సిటీ కేబుల్ కు అనేక సంవత్సరాలు మేనేజింగ్ డైరెక్టర్ గా జయ చంద్రా రెడ్డి నంద్యాల పట్టణంలో కేబుల్ టీవీ ప్రసారాలు విస్తృత కావడంలో విశేషంగా సేవలు అందించారని గుర్తు చేశారు. దసరా ,సంక్రాంతి పండుగల సందర్భంలో కేబుల్ టీవీ ఆధ్వర్యంలో, కేబుల్ టీవీ ఆపరేటర్ల సంఘం సహకారంతో కళారాధన నిర్వహణలో అనేక సంవత్సరాలు ముగ్గులు, దసరా శక్తి వేషాలు, మహిళలకు ప్రత్యేకమైన శిరోజాలంకరణ, మెహందీ, పుష్పాలంకరణ, వంటల పోటీలు, యువతకు శాస్త్రీయ ఆధునిక నృత్య పోటీలు నిర్వహించి సాంస్కృతిక కళారంగానికి విశేష సేవలు అందించారని కొనియాడారు . దసరా శక్తి వేషాలను నంద్యాలలో పునరుద్ధరించి అనేక సంవత్సరాలు నిర్వహించారని, ఇటీవల దసరాకు ముందు కూడా హైదరాబాదులో అనారోగ్యంతో ఉన్న సమయంలో కూడా దసరా శక్తి వేషాల పోటీల గురించి ఆసక్తి కనపరిచారని తెలిపారు.వ్యక్తిగతంగా కూడా మంచి అనుబంధం ఉన్న వ్యక్తి మృతి తీవ్ర విచారాన్ని కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. వారి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కళారాధన తరపున ప్రార్థిస్తున్నామని అన్నారు.

## పాత కేసులో నేరస్థుడిని కోర్టులో హాజరు పరిచిన పోలీసులు.



**కేసముద్రం, అక్టోబర్ 09(నంది పత్రిక):** గత ఆరు సంవత్సరాలుగా తప్పించుకు తిరుతుగుతున్న నేరస్థుడిని గురువారం కేసముద్రం పోలీసులు పట్టుకొని కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్ఐ క్రాంతి కిరణ్ తెలిపారు. 2013 లో నమోదైన కేసు న%శీ%.17/2013 అండర్ సెక్షన్ ఐపిసి 354 లో నేరస్థుడైన కేసముద్రం మండలం లోని కాట్రపల్లికి చెందిన బానోతు మంగు(33) 2019 నుండి కోర్టుకు హాజరు కాకుండా తప్పించుకుని తిరుగుతున్నాడని, అతనిపై నాన్ బెయిల్ వారెంట్ జారీ చేయగా గురువారం కేసముద్రం పోలీసులు పట్టుకొని మహబూబాబాద్ కోర్టులో హాజరు పరిచి, జైలు కు పంపినట్లు ఎస్ఐ క్రాంతి కిరణ్ తెలిపారు. ఎస్ఐ క్రాంతి కిరణ్ తో పాటు మరో ఎస్ఐ నరేష్, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

## వ్యవసాయ, అనుబంధ రంగాలపై సీఎం చంద్రబాబు సమీక్ష..!



**అమరావతి చీఫ్ బ్యూరో అక్టోబర్ 9 నంది పత్రిక** రైతు సేవ కేంద్రాలను రీ-ఓరియంటేషన్) చర్యలు తీసుకోవాలి... రైతులకు సేవాలందించేలా రైతు సేవా కేంద్రాలను తీర్చిదిద్దాలి... రైతులకు ప్రభుత్వ సేవల విషయంలో రైతు సేవా కేంద్రాలు కీలక పాత్ర పోషించాలి...మంచి పోషక విలువల ద్వారా భూసారం పెంచాలి.. ఉత్పాదకత పెంచాలి...2026 ఖరీఫ్ సీజన్ లో సేంద్రియ సాగు చేసేలా అవగాహన పెంచాలి... రసాయన ఎరువుల వినియోగం తగ్గించేలా రైతుల్లో అవగాహన పెంచాలి... ప్రకృతి సేద్యం ద్వారా ప్రయోజనాలు రైతులకు వివరించాలి... క్షేత్రస్థాయిలో ఉండేవారికి పూర్తిస్థాయి అవగాహన ఉండేలా చూడాల ని : సీఎం చంద్రబాబు నాయుడుతెలిపారు.

# డైవర్షన్ రాజకీయం చేసిన జగన్ కు ప్రజలే వైసీపీ ని డైవర్షన్ చేసారు .

### డిజిటల్ బుక్ లో వైసీపీ నాయకుల మీదే ఫిర్యాదులు వస్తున్నాయి

### సోమందేపల్లి లో 50 లక్షల రూపాయలతో నిర్మించిన పి హెచ్ సి అదన భవనం ప్రారంభించిన మంత్రి సవిత



**అనంతపురం(సోమందేపల్లి)చీఫ్ బ్యూరో అక్టోబర్ 9నంది పత్రిక** ప్రజా వేదిక కూల్చడం తెలిసిన జగన్, తనకోసం ప్యాలెస్ పై ప్యాలెస్ కట్టుకొనే జగన్ మెడికల్ కాలేజీలు ఎందుకు పూర్తి చేయలేదంటూ సూటిగా ప్రశ్నించారు మంత్రి సవిత, శ్రీ సత్య సాయి జిల్లా సోమందేపల్లి మండల కేంద్రంలో 50 లక్షల రూపాయలతో నిర్మించిన ప్రాథమిక వైద్య భవనాన్ని గురువారం మంత్రి సవిత ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే ప్రజా సంక్షేమం గాలికి వదిలేసి డైవర్షన్ రాజకీయాలు మొదలు పెట్టారని జగన్మోహన్ రెడ్డి డ్రైవర్స్ రాజకీయాలను గమనించిన ప్రజలు వైసిపి పార్టీనే డైవర్షన్ చేశారన్నారు .జగన్ మెడికల్ కాలేజీలు పై చేస్తున్న విష ప్రచారం పై మండిపడ్డారు. ప్రజా వేదిక కూల్చడం తెలిసిన జగన్ కు , సర్వే రాళ్లపై తన బొమ్మలు వేసుకోవడం తెలిసిన జగన్ కు తనకోసం ప్యాలెస్ పై ప్యాలెస్ కట్టుకొని జగన్ కు మెడికల్ కాలేజీలు నిర్మించడం తెలియదా అంటూ ప్రశ్నించారు.2014 సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బీసీ హాస్టల్ నిర్మాణాలను జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే గాలికి వదిలేసారు, మేము కూడా జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించిన మెడికల్ కాలేజీలను వదిలివేయవచ్చు కానీ పేద ప్రజలకు నాణ్యమైన విద్య నాణ్యమైన వైద్యం అందాలని తిరిగి పీపీపీ పద్ధతిలో ప్రారంభించదలచామని , ఎన్ని బెదిరింపులకు పాల్పడిన మెడికల్ కాలేజీలో పూర్తి చేస్తామని మంత్రి సవిత అన్నారు.. వైసిపి పార్టీ డైవర్షన్ పాలిటిక్స్ కు పాల్పడుతోందని, వారు ప్రారంభించిన డిజిటల్ బుక్ లో ఎవరి పేర్లు ఉన్నాయో అందరికీ తెలిసిందేనని మంత్రి ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..



# ధాన్యం సేకరణకు ఏర్పాట్లు చేయండి

**తొలుత తొమ్మిది ఆర్ ఎస్ కెలలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించండి**

**ఈనెల 15 నుండి ప్రభుత్వ మద్దతు ధరతో వరి ధాన్యం కొనుగోళ్లు**

**జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి**

**వైయస్సార్ కడప జిల్లా,చీఫ్ బ్యూరో అక్టోబర్ 9:నంది పత్రిక** జిల్లాలో తొలి ఖరీఫ్ సీజన్ కు సంబంధించి వరి ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని కలెక్టర్ ఛాంబర్ నందు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ అదితి సింగ్,వ్యవసాయ శాఖ అధికారులు, సివిల్ సప్లై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భరేగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ... జిల్లాలో మే ,జూన్ మాసాలలో నాట్లు వేసిన వరి పంటలు కోతదశకు చేరిన నేపథ్యంలో రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. జిల్లాలో ఏర్పాటు చేయనున్న దాదాపు 9 ఆర్ ఎస్ కె కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గన్ని బ్యాగ్స్ కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఎలాంటి ఇబ్బందులు ఉన్న నా ద ృష్టికి తీసుకురావాలని అధికారులకు తెలిపారు. తొలి ఖరీఫ్ సీజన్ కు సంబంధించి కనీస మద్దతు ధర క్వింటాలుకు గ్రేడ్ “ఏ” రకానికి రూ.2389 లుగా, సాధారణ రకానికి రూ.2369 లుగా మద్దతు ధరను ప్రభుత్వం నిర?యించడం జరిగిందని అన్నారు. రైతులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ధాన్యాన్ని తీసుకవచ్చి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి కనీస మద్దతు ధరను పొందాలన్నారు.అలాగే రైతులు వరి ధాన్యంలో తగినంత తేమ శాతం ఉండేవిధంగా చూసుకోవాలని సూచించారు.ప్రస్తుతం వేంపల్లి-1, కమలాపురం-2, సిద్ధవటం-1,చెన్నూరు-2, ఖాజీపేట-



1,నంది మండలం- 1,పెన్నా పేరూరు- 1లలో తొమ్మిది ఆర్ఎస్కె లలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. రైతుల అవసరాన్ని బట్టి మరిన్ని ఆర్ఎస్కె లలో కొనుగోలు కేంద్రాలను పెంచుతామని తెలిపారు. ఈనెల అక్టోబర్ 15 నుండి ప్రభుత్వం మద్దతు ధర ప్రకారం కొనుగోలు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర నాయక్,సివిల్ సప్లై డిఎం నాగసుధ, మండల వ్యవసాయ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# దసరా మహోత్సవాలలో రెడ్ క్రాస్ సేవలు ప్రశంసనీయం







**ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ రెడ్ క్రాస్ వాలంటీర్లకు ప్రశంసా పత్రాలు అందజేసిన కలెక్టర్**

**విజయవాడ చీఫ్ బ్యూరో అక్టోబర్ 9 నంది పత్రిక** దసరా మహోత్సవాలలో రెడ్ క్రాస్ సంస్థ అందించిన సేవలు ప్రశంసనీయమైనవని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ %ు% ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్టీఆర్ జిల్లా ప్రెసిడెంట్ డాక్టర్ జి. లక్ష్మీశ అన్నారు. స్థానిక కలెక్టరేట్లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జరిగిన రెడ్ క్రాస్ వాలంటీర్ల అభినందన సభకు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భరేగా డాక్టర్ జి. లక్ష్మీశ మాట్లాడుతూ.... దసరా మహోత్సవాలలో వ ృద్ధులకు, దివ్యాంగులకు రెడ్ క్రాస్ వాలంటీర్లు మంచి సేవలు అందించారని చెప్పారు. ఉత్సవాలు 11 రోజులపాటు జరిగినా, లక్షలాది భక్తులు హాజరైనా రెడ్ క్రాస్ వాలంటీర్లు అలుపెరగకుండా రాత్రింబవళ్లు పనిచేశారని చెప్పారు. ఉత్సవాలు విజయవంతంగా ముగియడంలో రెడ్ క్రాస్ పాత్ర కూడా ఉందన్నారు. ఇదే సేవాభావంతో భవిష్యత్తులో మరిన్ని ప్రజోపయోగ కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని సూచించారు. ఉత్తమ సేవలు అందించిన రెడ్ క్రాస్ వాలంటీర్లకు జిల్లా కలెక్టర్ అభినందన పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ వైద్యులు, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఎన్టీఆర్ జిల్లా చైర్మన్ డాక్టర్ జి. సమరం మాట్లాడుతూ... జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మార్గదర్శకత్వంలో అదుతేంగా సేవలందించగలిగామని చెప్పారు. ఒక షిఫ్ట్ కు 20 మంది చొప్పున మూడు షిఫ్టుల్లో రోజుకు 60 మంది విద్యార్థులు అమ్మవారి భక్తులకు సేవలందించారని చెప్పారు. కేబీఎన్, పొట్టి శ్రీరాములు ఇంజనీరింగ్ కళాశాల, సిద్ధార్థ ఫార్మసీ కళాశాలల యూత్ రెడ్ క్రాస్ విభాగాల విద్యార్థులు ఈ ఉత్సవాలలో పాల్గొన్నట్టు తెలిపారు. దసరా ఉత్సవాలే కాక రక్తదానం, పర్యావరణ పరిరక్షణ, మొక్కలు నాటడం వంటి కార్యక్రమాల్లో కూడా రెడ్ క్రాస్ బ ృందాలు పాల్గొంటున్నాయని తెలిపారు.రెడ్ క్రాస్ ఎన్టీఆర్ జిల్లా వైస్ చైర్మన్ డాక్టర్ వెలగా జోషి మాట్లాడుతూ... నదిలో, కాలువలలో ఉన్న వ్యర్థాల తొలగింపు కోసం”వందే క ృష?ం” అనే కార్యక్రమాన్ని త్వరలో చేపట్టనున్నట్టు చెప్పారు. వరద సమయంలో సేవలందించామని, పి4 కార్యక్రమంలో కూడా భాగస్వాములు అవుతున్నామని చెప్పారు. దాదాపు 270 మందికి కుట్టు మిషన్లు, తోపుడు బండ్లు, ఎలక్ట్రిక్ ఆటోలను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఇ.చిట్టిబాబు, సిద్ధార్థ ఫార్మసీ కళాశాల, కేబీఎన్ కళాశాల, పొట్టి శ్రీరాములు ఇంజనీరింగ్ కళాశాలల రెడ్ క్రాస్ యూత్ వింగ్ వాలంటీర్లు, సమన్వయకర్తలు పాల్గొన్నారు

# జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌తో సూపర్ లైఫ్



**- కొత్త సంస్కరణలతో సామాన్యులకు ఎంతో మేలు**

**- ప్రజల ఆరోగ్య భద్రతకు సరికొత్త భరోసా**

**- జీవిత, ఆరోగ్య కుటుంబ బీమా, ప్రాణ రక్షక మందులపై సున్నా జీఎస్టీ**

**- విప్లవాత్మక సంస్కరణలపై గ్రామస్థాయి నుంచి విస్తృత అవగాహన కార్యక్రమాలు**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో అక్టోబర్ 9 నంది పత్రిక** ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి చొరవతో అందుబాటులోకి వచ్చిన జీఎస్టీ సంస్కరణల ఫలాలతో సామాన్యులకు ఎంతో మేలు జరుగుతుందని.. సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్‌తో సామాన్యుల జీవితాల్లో కొత్త వెలుగులు వస్తున్నాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.నగరంలోని ఓల్డ్ జీజీహెచ్ వద్ద గురువారం ఉదయం సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ అవగాహన ర్యాలీని కలెక్టర్ లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, జీఎస్టీ విజయవాడ జాయింట్ కమిషనర్ ఎస్.ప్రశాంత్ కుమార్.. అధికారులతో పాటు ఎన్‌టీఆర్ జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భరేగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సూపర్ జీఎస్టీ 2.0తో వివిధ రంగాల్లో భారం తగ్గిందని.. జీవిత బీమాపై పాత రేటు 18 శాతం ఉంటే ఇప్పుడది సున్నా శాతం అయిందని, ఆరోగ్య-కుటుంబ బీమాలోనూ ఇదే రకమైన మినహాయింపు అందుబాటులోకి వచ్చిందన్నారు. గతంలో ప్రాణ రక్షక మందులపై జీఎస్టీ 12 శాతం ఉంటే ఇప్పుడది సున్నా శాతం అయిందన్నారు. వైద్య పరికరాలు, డయాగ్నస్టిక్ కిట్లుపై 12 శాతం ఉన్న పన్ను 5 శాతానికి తగ్గిందన్నారు. ఈ సంస్కరణలతో జరుగుతున్న మేలుపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గ్రామస్థాయి నుంచి విస్త ృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రులు, రైతు సేవా కేంద్రాలు, అంగన్వాడీలు, విద్యా సంస్థలు.. ఇలా ప్రతిచోటా అవగాహన కల్పిస్తున్నామన్నారు. జీఎస్టీ రేట్ల తగ్గింపుతో ఆదా అయిన సొమ్ము ప్రజల జీవితాలకు కొత్త దిశను చూపిస్తాయని, ఈ డబ్బు పెట్టుబడి కోసం, చదువుకోసం, డిపాజిట్ల కోసం.. ఇలా వివిధ రకాలుగా సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. కొత్త జీఎస్టీ సంస్కరణలతో రాష్ట్ర ప్రజలకు రూ. 8 వేల కోట్లు, జిల్లా ప్రజలకు దాదాపు రూ. 300 కోట్లు మేర ప్రయోజనం కలుగుతుందన్నారు. ఇంత మంచి అవగాహన కార్యక్రమంలో భాగస్వాములైన జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు.జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, ఆసుపత్రులు, డయాగ్నిస్టిక్ట్ కేంద్రాలు.. ఇలా ప్రతిచోటా కొత్త జీఎస్టీ సంస్కరణలతో కలుగుతున్న ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. జీవిత, ఆరోగ్య బీమాలకు సంబంధించి అధిక ప్రయోజనాలు సామాన్యులకు చేరువవుతున్నాయన్నారు. జీవిత బీమాలో తక్కువ ప్రీమియంతో ఎక్కువ కవరేజ్ లభిస్తుందని, ఆరోగ్య కుటుంబ బీమాలో ప్రతి రెన్యువల్‌లోనూ 18 శాతం ఆదా అవుతుందని వివరించారు. చికిత్సా ఖర్చులు, పరీక్షల ఖర్చులూ తగ్గుతాయని జేసీ ఇలక్కియ వెల్లడించారు. జీఎస్టీ విజయవాడ జాయింట్ కమిషనర్ ఎస్.ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ.. సాధారణ మందులపై పాత జీఎస్టీ 12 శాతం ఉంటే ఇప్పుడది 5 శాతానికి తగ్గిందని, టెస్టింగ్ కిట్లుపై పాత జీఎస్టీ 12 శాతం ఉంటే ఇప్పుడది 5 శాతానికి తగ్గిందన్నారు. వైద్య ఆరోగ్య రంగంతో పాటు వివిధ రంగాల్లో జీఎస్టీ సంస్కరణలతో కలుగుతున్న ప్రయోజనాలపై ప్రత్యేక ప్రచార కార్యక్రమం ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. వైద్య సేవల రంగంలో జీఎస్టీ సంస్కరణల ప్రయోజనాలను డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని వివరించారు. కార్యక్రమంలో ఎన్‌టీఆర్ జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సాధు ప్రసాద్, సెక్రటరీ డీవీఆర్ సాయికుమార్, ట్రెజరర్ జి.శ్రీహరిరావు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, ఔషధ నియంత్రణ పరిపాలన అసిస్టెంట్ డైరెక్టర్ కె. అనిల్ కుమార్, జీఎస్టీ గొల్లపూడి సర్కిల్ అసిస్టెంట్ కమిషనర్ ఎస్.ప్రజ్ఞా రాధిక, ఆసుపత్రి వైద్యాధికారులు, జీఎస్టీ అధికారులు తదితరులు పాల్గొన్నరు






## చిట్టిబొట్ల భరద్వాజ శర్మని ఘనంగా సన్మానించిన నంద్యాల నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు..!



**నంద్యాల ప్రతినిధి. అక్టోబర్ 09.** శ్రీశైలం ట్రస్ట్ బోర్డు సభ్యునిగా నియమితులైన సందరాన్నీ పురస్కరించుకుని చిట్టిబొట్ల భరద్వాజ శర్మకి నంద్యాల నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భరేగా ఏపీ నాయి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, త్యాగరాజు స్వామి దేవస్థానం చైర్మన్ ఊడుమాల్పూరం మల్లుగాళ్ళ సుబ్బరాయుడు మాట్లాడుతూ చిట్టిబొట్ల భరద్వాజ శర్మ ఎంతో సౌమ్యుడని కొనియాడారు. ఆ పరమేశ్వరుడికి సేవ చేసుకునే అవకాశం రావడం ఎంతో గొప్ప విషయం అన్నారు. చిట్టిబొట్ల భరద్వాజ శర్మ శ్రీశైలం దేవస్థానం ఆలయ అభివ ృద్ధికి తోడ్పడాలని, మంచి పేరు ప్రఖ్యాతలు గడించాలని ఆకాంక్షించారు. అనంతరం నాయి బ్రాహ్మణ మిత్రులు తిరుపతయ్య, పెద్ద రాంపుల్లయ్య, రామ మద్దయ్య విశ్వనగర్ టీడీపీ ఇంచార్జ్, జిల్లెల్ల చిన్న రాంపుల్లయ్య ప్రెసిడెంట్, దుర్వేసి వెంకటేశ్వర్లు (ప్రెసిడెంట్) లు దుశాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఈనెల 18న శ్రీ ధన్వంతరి మహర్షి జయంతిని పురస్కరించుకొని నంద్యాల శ్రీ త్యాగరాజ స్వామి దేవాలయం నందు ప్రతి సంవత్సరం నిర్వహించే నాదస్వరం విద్వాంసులకు, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, ధన్వంతరి వైద్యులకు, వచ్చిన అతిథులకు గౌరవ సన్మానం మరియు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన వలసిందిగా ప్రత్యేకంగా ఆహ్వానించారు

## క్షీణ దశకి చేరుతున్న ఒంగోలు జాతి పశువుల ఫారాలు.



**ఒంగోలు చీఫ్ బ్యూరో అక్టోబర్ 9 నంది పత్రిక** ఒంగోలు జాతి పశువులు అధికారుల నిర్లక్ష్యంతో అంతరించి పోయే దశకి చేరుకున్నాయి అని పశు పోషకులు రాష్ట్ర గవర్నర్ కి ఫిర్యాదు ఇవ్వడం జరిగినది ముఖ్యంగా 14వ తేదీ గుంటూరు లామ్ ఫామ్ లో సుమారు 100 పశువులు వేలాము నిర్వహిస్తున్నారు పశువులను చూడడానికి 13వ తేదీ రెండు గంటలు నుంచి అనుమతి అని ప్రకటన జారీ చేసినారు సమయంలో పశువుల వంశపారంపర్యము జాతి లక్షణాలు సుదులు చూడడానికి టైం లేకపోవడం వల్ల చాలామంది పశుపోషకులు వేలానికి రాకపోవడం వద శాలల వారికి సువర? అవకాశంగా మారుతున్నది ముఖ్యంగా ఒంగోలు జాతి పశువుల ఫారాలు లో మంచి పశువులను అభివ ృద్ధి పరచి పశుపోషకులకు అందచేయడమే ప్రధాన ఉద్దేశం కానీ మన రాష్ట్రంలో ఏ ఒక్క పశు కేంద్రాలు ఆ ఉద్దేశాన్ని సక్రమంగా నిర్వర్తించడం లేదు పశువుల అభివ ృద్ధి కోసం కొన్ని కోట్ల రూపాయల డబ్బుని ఖర్చుపెట్టి కేవలం వద శాలలకి అందజేయడమే ప్రధాన ఉద్దేశం గా ఈ పశు కేంద్రాలు పనిచేస్తున్నాయి అంతేకాకుండా వెంకటేశ్వర పసి పరిశోధన కేంద్రం ఇంతవరకు ఒంగోలు జాతి మీద ఒక పరిశోధన చేయడం లేదు ఇది ఎవరికి అంతు పట్టని విషయం మన రాష్ట్రంలో పశు పరిశోధన కేంద్రాలు ఏ ఒక్క అధికారి బాధ్యత రహితంగా పనిచేయడం లేదు ముఖ్యంగా చింతల దీవిలో పట్టించుకునే నాధుడే లేడు ప్రతి సంవత్సరం ఈనవలసిన పశువులు ఐదు సంవత్సరాలకు ఒక ఈత కూడా ఈనని పశువులు చాలా ఉన్నాయి అంతేకాకుండా నేషనల్ కామధేను బ్రీడింగ్ సెంటర్ లో ఒక జాతీ ఎద్దు ఇంకొక జాతి పశువుతో సంపర్కం చెందడం వల్ల అక్కడ రకరకాల దూడలు పుడుతున్నాయి అక్కడ సుమారు 100 పశు వులకు బ్రుస్లోసిస్ అనే ప్రమాదకరమైన జబ్బు ఉంది ఎంతో ఉన్నత ఆశయంతో కేంద్ర ప్రభుత్వం చింతల దీవి లో పెట్టినప్పటికీ దాని వలన పశుపోషకులకు వన కూడిన ప్రయోజనం ఏమీ లేదు ప్రజాధనం వ ృద్ధా తప్ప ఏ ఉపయోగం లేదు ముఖ్యంగా పొరుగు రాష్ట్రాలలో వారి జాతి అభివ ృద్ధికి పాటుపడుతున్న అధికారులకి ఉన్నంత శ్రద్ధ మన రాష్ట్రంలో దీపం పెట్టి వెతికినా కూడా ఒక్క అధికారి లేడు ఈ విషయాన్ని పశుపోషకులు సహించలేకపోతున్నారు ఈ విషయాల మీద పశు పోషకుల సంఘం రాష్ట్ర గవర్నర్ కి ముఖ్యమంత్రి కి చీఫ్ సెక్రటరీ సెంట్రల్ పశు సంవర్ధక శాఖ మంత్రి కి సెంట్రల్ పశు సంవర్ధక శాఖ సెక్రెటరీ సెంట్రల్ జాయింట్ సెక్రెటరీ వైస్ ఛాన్సర్ పశు వర్ధక శాఖ చీఫ్ సెక్రటరీ పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ మొదలగు వారికి ఒంగోలు జాతి పశువులని కాపాడాలని పశుపోషకుల సంఘం ఫిర్యాదు చేయడం జరిగినది

## లొల్ల గ్రామాన్ని గ్రామపంచాయతీలన్నీ ఆదర్శంగా తీసుకోవాలి.....

**పారిశుద్ధ్య కార్మికుల వల్లే ఈ అవార్డు సాధ్యమైంది....**

**నియోజకవర్గంలోని ప్రతి గ్రామం స్వచ్ఛతతో పరిఢవిల్లాలి....**

**కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు....**

**రావులపాలెం చీఫ్ బ్యూరో అక్టోబర్ 9 నంది పత్రిక** స్వచ్ఛ ఆంధ్ర పురస్కారాన్ని అందుకున్న లొల్ల గ్రామాన్ని గ్రామపంచాయతీలన్నీ ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. లొల్ల గ్రామ సర్పంచ్ కాయల జగన్నాధాన్ని, పంచాయతీ కార్యదర్శి, సిబ్బందిని గురువారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఘనంగా సత్కరించారు. గ్రామ అభివ ృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని ఈ సందర్భరేగా ఆయన అన్నారు. పరిశుభ్రత మీద శానిటేషన్ మీద ద ృష్టి పెట్టాలని తాను పదేపదే ఎంపీడీవో కి సూచించానన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక లొల్ల అభివ ృద్ధికి అనేక చర్యలు తీసుకున్నామని తెలిపారు.పింఛన్లు, సంక్షేమ పథకాలన్నీ అర్హులందరికీ అమలుచేస్తున్నామన్నారు. గ్రామంలో 562 మందికి తల్లికి వందనం జమ చేసామన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద నగదు జమ చేయడం జరిగిందన్నారు. ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామన్నారు. 35 మంది ఆటో డ్రైవర్లకు ఆటో డ్రైవర్ల సేవలో పథకంలో రూ.15వేల రూపాయలు జమ చేశామని తెలిపారు. ప్లాస్టిక్ రహిత గ్రామంగా లొల్లను తీర్చిదిద్దడానికి అందరూ సహకరించాలని కోరారు. మోడల్ విలేజ్ లా అభివ ృద్ధి చేసి రాష్ట్రస్థాయి నుంచి దేశస్థాయి వరకు వెళ్లి ప్రధానమంత్రి మోడీ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.రూ.10 లక్షలను గ్రామ అభివ ృద్ధికి గ్రాంట్ గా మంజూరు చేస్తామన్నారు. గ్రామస్తుల చేత స్వఛ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. పారిశుద్ధ్య కార్మికుల వల్లే లొల్లకు స్వఛ్ఛ ఆంధ్ర పురస్కారం సాధ్యమైందని ఆయన వ్యాఖ్యానించారు. స్వీపర్లను ఘనంగా సత్కరించారు. పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు కొనుగోలు నిమిత్తం రూ.10వేలను అందజేశారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం స్వఛతేతో అలరారి స్వఛ్ఛ నియోజకవర్గంగా పరిఢవిల్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్), ముళ్ళపూడి భాస్కరరావు,కుసంపూడి రామక ృష?ంరాజు, లొల్ల రాజు,పుత్ర సాయిరాం,మెడిద సత్తిబాబు మరియు గ్రామ నాయకులు,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GSTIN 37AMRPM5719R1ZX EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id:nandipatrika@gmail.com